Classified Ads English / Telugu
- బహిరంగ ప్రకటనలు
- లీగల్ నోటీసులు
- ఉద్యోగ
- వ్యాపార

Change of Name | Lost of Documents | Legal Notices
Wanted Employees | Real Estate | Public Notices

సెల్: 9247698676

Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676



A



DOMESTIC & INTERNATIONAL
FLIGHT TICKET
Easy Booking
Best Discounts
Get Your Tickets Now
USA
CAN
UK
AUS
Germany
France
UAE
Trusted Airline Partnerships
Competitive Pricing & Flexible Booking
CELL: +91 6301726400
GradsUniverse
INTERNATIONAL EDUCATION CONSULTANCY
RTC X Roads, Hyderabad

RNI.No.TELTEL/2000/00272

Classified Ads English / Telugu
• బహిరంగ ప్రకటనలు
• లీగల్ నోటీసులు
• ఉద్యోగ
• వ్యాపార
Change of Name | Lost of Documents | Legal Notices
Wanted Employees | Real Estate | Public Notices
సెల్: 9247698676

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :170 ‖ హైదరాబాద్ ‖ బుధవారం, జూలై 30, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12





# నయా ప్లాన్

- బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరుబాట
- బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ కార్యాచరణ.. రంగంలోకి కేసీఆర్
- ఆగస్టు 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ప్లాన్
- ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం

హైదరాబాద్

బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరుబాట పట్టనుంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ బీసీ నేతలతో కలిసి ఢిల్లీలో రాష్ట్రపతిని కలవడానికి నయా ప్లాన్ చేశారు. ఆగస్టు 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ప్లాన్ చేసింది. కరీంనగర్ సభ వేదికగా బీసీ రిజర్వేషన్లకు తాము అనుకూలంగా ఉన్నామనే స్పష్టమైన ప్రకటన ఇవ్వాడానికి బీఆర్ఎస్ హై కమాండ్ ఓ కార్యాచరణ రూపొందించింది. ఈ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు - మిగతా3లో



## ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేయడానికి ముహూర్తం కావాలా ఏంటి?

- ఈ వర్షాకాల సమావేశాలు భారత్ విజయోత్సవానికి నిదర్శనం
- ఆపరేషన్ సిందూర్ విజయానికి ప్రతీకగా విజయ్ ఉత్సవ్
- మన సైనికులు ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపారు
- ఆపరేషన్ సిందూర్‌ను దేశం మొత్తం విజయోత్సవాలు చేసుకుంటోంది.
- ఆపరేషన్ సిందూర్: ట్రంప్ ప్రమేయం లేదు
- కాంగ్రెస్‌కు హెడ్‌లైనే గతి.. మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది
- పాక్ బిత్తర పోయింది.. మన దేశ సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు నమ్మకం లేదు
- ముహూర్తం కావాలా ఏంటి?

## కాలుష్యరహితంగా హైదరాబాద్

- హైదరాబాద్ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం
- వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు
- మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి



హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులని ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు.



## బీహార్ ఓటర్ల జాబితా సవరణలో తప్పులు జరిగితే జోక్యం చేసుకుంటాం

- ఓటర్ల జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారం ఉన్నది
- ఈసీ చట్ట ప్రకారం పని చేస్తుంది
- ఈ సవరణ లక్ష్యం భారీగా కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడమే ఉండాలిగానీ, భారీగా ఓటర్లను జాబితా నుంచి తొలగించడం ఉండకూడదు



## తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే

- భారత సైన్యం ఎటువంటి తప్పు చేయలేదు.
- మన సైనికుల్ని యుద్ధానికి పంపి.. వారి చేతులు కట్టేశారు: రాహుల్
- భారత్-పాక్‌ల యుద్ధాన్ని ఆపానని ట్రంప్ ఇప్పటికి 29 సార్లు చెప్పారు
- ట్రంప్ అబద్ధాలు చెబుతున్నప్పుడు మోదీ తిరిగి ఎందుకు ప్రశ్నించడం లేదు
- ఇందిరాగాంధీ ప్రదర్శించిన ధైర్య సాహసాల్లో 50 శాతం కూడా మోదీ చూపించలేదు.

## 'రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరబోతోంది'

- బీజేపీలో చేరేందుకు కమ్యూనిస్టులు సిద్ధంగా ఉన్నారు
- నాతో కొంతమంది కమ్యూనిస్టు నాయకులు మాట్లాడుతున్నారు
- పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ ఉనికిని కోల్పోతుంది
- తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తూనే ముస్లింలకు 10 శాతం ఇవ్వడం న్యాయం కాదు



ఖమ్మం

దేశం కోసం, రైతుల కోసం పని చేసే పార్టీ బీజేపీ అని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా బీజేపీ అడ్డా కాబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మం పర్యటనలో ఉన్న ఆయన మాట్లాడుతూ.. ' బీజేపీలో చేరేందుకు కమ్యూనిస్టులు సిద్ధంగా ఉన్నారు. నాతో కొంతమంది కమ్యూనిస్టు నాయకులు మాట్లాడుతున్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ ఉనికిని కోల్పోతుంది. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తూనే ముస్లింలకు 10 శాతం ఇవ్వడం న్యాయం కాదు. - మిగతా3లో



## 18 ఏండ్ల తర్వాత.. జులై నెలలోనే సాగర్ 26 క్రస్ట్ గేట్లు ఎత్తివేత

- జులై నెలలోనే 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడం 18 ఏండ్ల తర్వాత ఇదే తొలిసారి
- ఇక సాగర్ గేట్లు ఎత్తడంతో.. ఆ దృశ్యాన్ని చూసేందుకు స్థానికులు, పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు
- ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 590.00 అడుగులు కాగా, ప్రస్తుతం 586.60 అడుగులు

# సంపాదకీయం

## శృతిమించుతున్న అప్పుల బాగోతాలు..

అప్పులు చేయడంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతూ ప్రజలపై పెనుభారం మోపుతూ, దేశాన్ని దివాలా తీయిస్తున్నాయి. భారత కమ్యూనిస్టు విప్లవకారుల నాయకుడు తరిమెల నాగిరెడ్డి 1970లోనే 'తాకట్టులో భారతదేశం' అనే మహత్తర గ్రంథంలో చెప్పిన విషయాలు, విశ్లేషణలు ఎంత వాస్తవంగా ఉంది నేడు పాలక ప్రభుత్వాలు అమలు జరుపుతున్న ఆర్థిక, రాజకీయ విధానాలే నిదర్శనం. 1947 ఆగస్టు 15 న అధికార మార్పిడి జరిగినప్పుడు 1000 కోట్ల స్టెర్లింగ్ నిల్వలను బ్రిటిష్ పాలకులు అప్పగించారు. ఆ నిల్వలు కరిగిపోయి పాలక ప్రభుత్వాలు అప్పులు చేయడం ప్రారంభమై నేడు తీవ్ర స్థాయికి చేరుకుంది. అప్పుల మొత్తం క్రమంగా పెరుగుతూ 2014 మార్చి 31నాటికి, అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిన నాటికి దేశం అప్పు రూ. 58.6 లక్షల కోట్లు. మోడీ నాయకత్వాన ఏర్పడిన ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వ పాలనలో 2023 మార్చి 31 నాటికి రూ. 155.6 లక్షల కోట్లకు పెరిగినట్లు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక (%బీఅఙఇఎవ ఠీఙ జవఠ్ఠఋఠ్ర -ఠీఠ%)సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఈ అప్పు 2024 మార్చి నాటికి రూ. 1,63,35,070 కోట్లకు చేరి, 2025 మే 31 నాటికి దేశం అప్పులు రూ. 181 కోట్లకు పెరిగింది. ఇందులో విదేశీ అప్పు 2024లో 5,37,484 కోట్లు కాగా, 2025 మార్చి 31 నాటికి రూ. 5,74,927.51 కోట్లకు పెరిగాయి. దేశీయ అప్పులకు 2024లో రూ. 8,57,482.79 కోట్లు వడ్డీ చెల్లించగా, విదేశీ అప్పులకు రూ. 32,597.70 కోట్లు మోడీ ప్రభుత్వం చెల్లించింది. గత ప్రభుత్వాలన్నీ 67 సంవత్సరాల్లో 58.6 లక్షల కోట్లు అప్పులు చేయగా, మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల్లో రూ. 126 లక్షల కోట్ల అప్పు చేసింది.అప్పులు చేయటంలో మోడీ ప్రభుత్వ ఘనతకు ఇది నిదర్శనం. ఈ అప్పుల ఫలితంగా దేశంలోని ప్రతి వ్యక్తి పైన రూ. 80 వేలకు పైగా అప్పుల భారం మోపింది. మోడీ ప్రభుత్వం భారీ మొత్తంలో చేసే అప్పులు ప్రజల వల్ల ఏ ఒక్క మౌలిక సమస్య పరిష్కారం కాలేదు. పారిశ్రామిక అభివృద్ధికి గాని, గ్రామీణ, పట్టణ పేదలకు ఉపాధి పెంచేందుకు గాని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి గాని, పేదలకు విద్య, వైద్యం అందించటానికి గాని ఉపయోగించలేదు. రైతాంగానికి న్యాయమైన ధరలు కల్పించటానికి వినియోగించలేదు. బడా పారిశ్రామికవేత్తలకు, విదేశీ కార్పొరేట్ సంస్థలకు రాయితీల రూపంలో అత్యధిక భాగం కట్టబెట్టటం జరిగింది. పాత బకాయిల పేరుతో బడా పెట్టుబడిదారుల లక్షల కోట్ల బ్యాంకుల అప్పులు రద్దు చేయటం జరిగింది. ఎంగిలి మెతుకులు చేసినట్లు కొన్ని పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను భిక్షగాళ్ళుగా చూస్తున్నది.మోడీ ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకుని అప్పులు చేయటంలో రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు, మోడీ ప్రభుత్వంతో పోటీ పడుతున్నాయి. లక్షల కోట్ల అప్పులతో రెండు రాష్ట్రాలు మనుగడ సాగిస్తున్నాయి. అప్పు చేయకుండా ప్రభుత్వాలు నడవని పరిస్థితి ఏర్పడింది.రాష్ట్ర విభజన సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులు విభజిత ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన అప్పు రూ. 75,577 కోట్లు. 2014 టిడిపి ప్రభుత్వ పాలనలో 2014- 15 నాటికి రూ. 1. 48 లక్షల కోట్లకు, 2015- 16 లో రూ. 1.69 లక్షల కోట్లకు, 2016- 17లో రూ. 1.94 లక్షల కోట్లకు, 2017- 18లో రూ. 2.23 లక్షల కోట్లకు, 2018 -19 నాటికి రూ. 2.57 లక్షల కోట్లకు అప్పులు పెరిగాయి. ఈ అప్పు వైసిపి ప్రభుత్వ పాలనలో 2019- 20 నాటికి రూ. 3.01 లక్షల కోట్లకు, 2020- 21 నాటికి రూ. 3.5 లక్షల కోట్లకు, 2021 -22 ఆర్థిక సంవత్సరానికి రూ. 3.78 లక్షల కోట్లకు, 2023 -24 ఆర్థిక సంవత్సరంలో రూ. 4.49 లక్షల కోట్లకు పెరిగాయి. ఈ అప్పులు 2024 -25 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 5.62 లక్షల కోట్లకు చేరుకుంటుందని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా పార్లమెంట్‌లో చెప్పారు. 2014లో చంద్రబాబు నాయకత్వాన కూటమి ప్రభుత్వం ఏర్పడేనాటికి ఎపి అప్పు రూ. 5.62 లక్షల కోట్లు. 2024 జూన్ నుంచి 2025 జులై వరకు చంద్రబాబు చేసిన రూ. 1.75 లక్షల కోట్లు. నేడు రాష్ట్రం మొత్తం అప్పు రూ. 7,37,357 కోట్లు. టిడిపి, వైసిపి ప్రభుత్వాలు చేసిన అప్పుల గురించి పరస్పర విమర్శలు చేసుకుంటున్నాయి. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రానికి రూ. 9 లక్షల కోట్లకు పైగా అప్పు ఉందని చంద్రబాబు అంటుంటే, 2014 నుండి 2019 వరకు చంద్రబాబు చేసిన అప్పుల కన్నా వైసిపి ప్రభుత్వం తక్కువ అప్పులు చేసిందని జగన్మోహనరెడ్డి చెబుతున్నారు. ఇద్దరూ కలసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు.

ఎపి అప్పుల నిమిత్తం ఏడాదికి చెల్లించాల్సిన అసలు, వడ్డీ రూ. 71,881 కోట్లు చెల్లించాలి. వడ్డీ రేట్లు అధికంగా ఉండటం, వృద్ధిరేటు తగ్గి ఆదాయం పడిపోయి వడ్డీలు కట్టలేకపోతున్నామని, అందుకే రుణాలు రీ షెడ్యూల్ చేసి వడ్డీ రేటు గ్గించాలని కోరినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారు. ఆయన చెప్పిన సంపద సృష్టి, వృద్ధి రేటు పెరుగుదల ఏమైయింది. గత 13 నెలల కాలంలో చంద్రబాబు ప్రభుత్వం రూ. 1.75 లక్షల కోట్ల అప్పు చేయడం ద్వారా ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా చంద్రబాబు ప్రభుత్వం రికార్డు సృష్టించింది. 1956 నుండి 2014 మార్చి వరకు అంటే 58 సంవత్సరాల్లో రాష్ట్ర అప్పు రూ. 91,776.82 కోట్లు ఉంటే, గత 11 సంవత్సరాల్లో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు చేసిన అప్పులు రూ. 6,32,000 కోట్లుగా ఉంది. తెచ్చిన అప్పులు సాగు నీటి ప్రాజెక్టుల కోసం గాని, ఉపాధిని పెంచేందుకు గాని ఖర్చు చేయలేదు. సంక్షేమ పథకాలు ఒకటీ, అర తప్ప అమలు జరగటం లేదు. చేసిన అప్పులు ఎందుకు ఖర్చు పెట్టారో చెప్పటం లేదు. టిడిపి, వైసిపి కూటమి ప్రభుత్వాలు చేసిన అప్పుల వల్ల రాష్ట్రంలోని ప్రతి వ్యక్తి తలపై లక్షకు పైగా అప్పుల భారం పడింది. తెలంగాణ రాష్ట్రం కూడా అప్పులు చేయటంలో ఎపితో పోటీ పడుతున్నది. కెసిఆర్ ప్రభుత్వంలో 2014-15లో రూ. 8,121 కోట్లు కాగా, 2015- 16లో ఆర్థిక సంవత్సరంలో రూ. 15,515 కోట్లు, 2016 -17లో రూ. 30,319 కోట్లు, 2017- 18లో రూ. 22,658 కోట్లు, 2018- 19లో రూ. 23,091 కోట్లు, 2019 -20లో రూ. 30,577 కోట్లు, 2020 -21లో రూ. 38,161 కోట్లు, 2021-22 లో రూ. 39,433 కోట్లు అప్పులు చేసింది. అప్పటికి మొత్తం అప్పు రూ. 2 లక్షల, 83 వేలు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలం చేసిన అప్పు రూ. 1,58,041 కోట్లు. మార్చి 19, 2025 నాటికి రూ. 5,62,557 కోట్లుగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి చెప్పారు. ఈ అప్పులకు ప్రతి రోజు రూ. 191 కోట్లు అప్పులకు వడ్డీలకు చెల్లించాలి. 2023 డిసెంబర్ నుండి 2024 జూన్ 19 వరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ. 25,118 కోట్లు అయితే అసలు వడ్డీలకు చెల్లించింది రూ. 38,049 కోట్లు. అసలు కన్నా రూ. 13 వేల కోట్లు వడ్డీల కింద చెల్లించారు. కెసిఆర్, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు చేసిన అప్పుల వల్ల రైతుల, గ్రామీణ, పట్టణ పేదల, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కాలేదు. ఉపాధి అవకాశాలు, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కూడా జరగలేదు. ఈ అప్పులు అన్నీ దేనికి ఖర్చు చేసింది ఏ ప్రభుత్వం చెప్పటం లేదు. ప్రభుత్వం చేసిన అప్పు ప్రతి వ్యక్తి పైనా సగటున లక్షకు పైగా ఉంది. రూ. 181 లక్షల కోట్లతో దేశాన్ని అప్పుల పాలు చేసిన మోడీ ప్రభుత్వం, దాన్ని మభ్యపెట్టి దేశం ఆర్థికంగా ముందుకు దూసుకుపోతున్నదని, ప్రపంచంలో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, జిడిపి పెరుగుతూ ప్రజల తలసరి ఆదాయం పెరిగిందని ప్రచారం చేస్తున్నది. అంబానీ, అదానీ, టాటా వంటి బడా పారిశ్రామికవేత్తల సంపదలు పెరగటం దేశ ఆర్థిక అభివృద్ధా, వారి సంపదలను లెక్కించి జిడిపి, ప్రజల తలసరి ఆదాయం పెరిగిందని చెప్పటం మభ్యపెట్టటం కాదా! పేద, మధ్య తరగతి ప్రజల ఆదాయాన్ని లెక్కించినప్పుడే తలసరి ఆదాయం పెరిగిందా లేదా అన్నది తెలుస్తుంది. ఇది మాత్రం మోడీ ప్రభుత్వం చెప్పదు. వాస్తవంగా తలసరి ఆదాయం పెరిగితే 80 కోట్ల మందికి రేషన్ బియ్యాన్ని ఎందుకు ఇస్తుందో చెప్పాలి. చంద్రబాబు నాయకత్వాన ఉన్న ఎపి కూటమి ప్రభుత్వ సంపదలు సృష్టించి సంక్షేమ పథకాలు అమలు జరుపుతామని చెప్పి, సంపదలు సృష్టి మాట పక్కన పెట్టి, అప్పుల మాత్రం పెద్ద ఎత్తున సృష్టిస్తున్నది.

# తెలంగాణ ఏర్పాటు నేపథ్యం..

1956లో భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్విభజన జరిగిన అనంతరం కొన్నాళ్ళకే మళ్ళీ వేర్పాటు ఉద్యమాలు తలెత్తాయి. 1969లో మర్రి చెన్నారెడ్డి నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉధృత రూపం దాల్చింది. అప్పుడు ప్రత్యేక తెలంగాణ నేపథ్యంలో ఏర్పడిన తెలంగాణ ప్రజా సమితి పార్టీ 1971లో 11 లోకసభ స్థానలలో విజయం సాధించింది. ఇందిరా గాంధీ వ్యూహాత్మక చర్యల ఫలితంగా స్వార్థ రాజకీయ ప్రయోజనాల క్రమంలో తెలంగాణ ప్రజా సమితి కాంగ్రెస్ లో విలీనం అయింది. అలా విద్యార్థుల భాగస్వామ్యంతో ఉధృతంగా లేచిన తెలంగాణ ఉద్యమం నీరుగారిపోయింది. తర్వాత 2001, ఏప్రిల్ 27న కె.చంద్రశేఖర్ రావు ప్రత్యేక తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశారు. 2009 నవంబర్ 29న తాజా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మొదలు పెట్టిన ఆమరణ దీక్ష మలి దశ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచి, ఢిల్లీ పాలకుల చేత రాష్ట్ర ఏర్పాటు ప్రకటనకు మూలమైన నేపథ్యం, నివేదిక కూడా ఇచ్చాయి.స్వరాష్ట్రం కోసం 2009 డిసెంబరు 3వ తేదీన ప్రాణ త్యాగం చేసిన తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి. ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో ఏర్పడిన తెలంగాణ రాజకీయ ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యంలో వివిధ రూపాల ఉద్యమాలను రూపొందించారు, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చి వీటిలో చెప్పుకోదగినవి. చివరికి కేసీఆర్ దీక్ష ప్రారంభించిన 12 రోజులకు.. సరిగ్గా డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రారంభమైందని అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంపై సీమాంధ్ర ప్రాంతంలో నిరసనలు మిన్నంటి సమైక్యాంధ్ర ఉద్యమము ఏర్పాటుకు పరిస్థితులు దారితీసాయి. 2011 నుంచి తెలంగాణ ఉద్యమ నాయకత్వం "ఐక్య కార్యాచరణ సమితి" ద్వారా వివిధ రూపాలలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు చురుకుగా పాల్గొన్నారు. 2010లో తెలంగాణ అంశంపై శ్రీకృష్ణ కమిటిని నియమించగా ఆ కమిటి 6 ప్రతిపాదనలు చేసింది. తెలంగాణ అంతటా ఉద్యోగులు,




కార్మికులు 2011లో 42 రోజుల సమ్మె చేశారు. 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణకై కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేసింది. యూపీఏ భేటీలో చైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు దిగ్విజయ్‌సింగ్, గులాంనబీ ఆజాద్, ఎన్సీపీ అధ్యక్షుడు శరద్‌పవార్, ఆర్ఎల్డీ నేత అజిత్‌సింగ్, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరుక్ అబ్దుల్లా, ముస్లిం లీగ్ నేత ఇ. అహ్మద్ తదితరులు కాంగ్రెస్ తీర్మానానికి మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన డిమాండ్ సుమారు 60 ఏళ్లుగా కొనసాగుతున్న అంశాన్ని సమావేశంలో ప్రస్తావిస్తూ, హైదరాబాద్ రాజధానిగా పది జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. సీడబ్ల్యూసీ నిర్ణయాని కనుగుణంగా తెలంగాణ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. తెలంగాణను పది జిల్లాలతో హైదరాబాద్‌తో కూడిన రాష్ట్రాన్నే ఏర్పాటు చేస్తామని, పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని, ఈలోగా సీమాంధ్రలో ఎక్కడ అనుకూలంగా ఉంటుందో చూసి అక్కడే నూతన రాజధానిని ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం అవసరమైన అన్ని చర్యలను కేంద్రం తీసుకుంటుందన్నారు. సమస్యలు పరిష్కరించు కునేందుకు గాను క్యాబినెట్ సబ్ కమిటీ కూలంకషంగా చర్చించి విధి విధానాలు ఏర్పాటు చేస్తుందని తీర్మానించారు. యూపీఏ, సిడబ్ల్యూసిల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన ప్రతిని కేంద్రానికి పంపిస్తామని, కేబినెట్ కమిటీ రూపొందించిన అంశాలను న్యాయశాఖకు పంపిస్తారని, ఆ తర్వాత బిల్లు రూపొందు తుందని, ఆ బిల్లును క్యాబినెట్ ఆమోదించి రాష్ట్రపతికి పంపిస్తామని పేర్కొన్నారు. 2013 జూలై 31 న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పార్టీ ప్రకటించడంతో, సమైక్యాంధ్ర ఉద్యమం మరల రగిలింది. నాటి కాంగ్రెస్ ఎంపీలు ఎంపీలు గుత్తా సుఖేందంరెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రాజయ్య, డాక్టర్ వివేక్ తదితరులు, పార్లమెంటు సమావేశాల్లో సోనియా గాంధీ సమక్షంలోనే తీవ్ర ఆందోళనలు చేశారు. 2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రి మండలి ఆమోదించింది. 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభ ఆమోదం లభించింది. ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించింది. 2014 జూన్ 2 న తెలంగాణ దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించింది. కేసిఆర్ నేతృత్వంలోని తెరాస తొలి మలి ప్రభుత్వాలు ఏర్పాటు చేయగా, ఇటీవలి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం హస్తగతం చేసుకుని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో మూడవ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోంది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# మానవతా బంధాలకు నీరాజనాలు

స్నేహం... ఓ చిన్న మాట. కానీ, ఆ మాట వెనుక అంతులేని అనుబంధం, అవ్యాజమైన ప్రేమ, నిస్వార్థపు భావన, ఆప్యాయత, ఆదరణ, ఓటమి సమయంలో అండగా నిలిచే బలం ఉన్నాయి. మనిషి జీవన యాత్రలో కలిసే అనేక సంబంధాల మధ్య, స్నేహబంధం ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంటుంది. ఈ బంధాన్ని గౌరవించేందుకు, అందులోని విలువలను చాటేందుకు, ప్రతి సంవత్సరం జూలై 30న అంతర్జాతీయ స్నేహ దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. ఈ దినోత్సవానికి పురాతన చరిత్ర ఉన్నదను కోవలసిన అవసరం లేదు. అయితే, ఈ భావన మాత్రం ఎంతో పాతది. మానవ సమాజం ప్రారంభమైన నాటి నుంచి అనుబంధాలు, మానవ సంబంధాలు, సహజ మిత్రత్వం మానవత్వ నిర్మాణానికి మూలాధారంగా నిలిచాయి. అయితే ఈ భావనకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు రావడంలో ప్రముఖ పాత్ర వహించిన వ్యక్తి డాక్టర్ రామోన్ ఆర్టెమియో బ్రాచో. ఆయన 1958లో పారాగ్వే దేశంలో "విశ్వ స్నేహ క్రూసేడ్" ఉద్యమాన్ని ప్రారంభించారు. స్నేహాన్ని ఓ సామాజిక శాంతి సాధనంగా చూడాలన్న ఆయన ఆశయం ప్రపంచ దేశాలకు ప్రభావితం చేసి, చివరకు ఐక్యరాజ్య సమితి 2011లో జూలై 30వ తేదీని "అంతర్జాతీయ స్నేహ దినోత్సవం"గా అధికారికంగా ప్రకటించింది. అంతర్జాతీయ స్నేహ దినోత్సవం యొక్క మూల భావన "స్నేహాన్ని ఓ మానవ సంబంధంగా కాక, మానవతా దృక్పథంగా చూడాలి" అన్నది. ఈ రోజు ప్రపంచ దేశాలన్నీ తమ తమ సంస్కృతుల ప్రకారం ఈ దినోత్సవాన్ని జరుపు కుంటున్నాయి. కొన్ని దేశాల్లో, ముఖ్యంగా భారత దేశంలో, ఆగస్టు నెల మొదటి ఆదివారం ఫ్రెండ్‌షిప్ డేగా నిర్వహించడం విశేషం. విద్యార్థులు, యువత ఈ రోజు స్నేహ బంధాలను పటిష్ఠం చేసుకునే ప్రయత్నం చేస్తారు. ఫ్రెండ్ షిప్ బ్యాండ్లు, గిఫ్ట్‌లు, సందేశాలు, సోషల్ మీడియా పోస్ట్‌లు -ఇవన్నీ ఈ రోజు భాగమైన అంశాలు. అయితే ఈ ఉత్సవానికి ఉన్న లోతైన అర్థం అలాంటి బయటి ఆకర్షణల కన్నా మరింత బలమైనది. మానవ సంబంధాలు – ముఖ్యంగా స్నేహ బంధాలు – మన ఆరోగ్యాన్ని, మన మనోధైర్యాన్ని, మన భావోద్వేగ స్థితిని ప్రభావితం చేస్తాయి. అనేక వైద్య పరిశోధనలు దీన్ని ధృవీకరించాయి. కొన్ని





అధ్యయనాల ప్రకారం, నమ్మదగిన స్నేహితుల ఉనికి మనలో ఒత్తిడిని తగ్గించడమే కాక, జీవన నిబద్ధతను పెంచుతుంది. డిప్రెషన్, ఆత్మహత్యల ఊహ వంటి మానసిక సమస్యలను తగ్గించడంలో గాఢమైన మైత్రీ బంధాలు గొప్ప పాత్ర పోషిస్తాయి. స్నేహం యొక్క తాత్వికతను అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తే, ఇది మనిషి మానసిక పురోగతికి మార్గం. ఇది ఒక మనిషిని మరొకరిని అర్థం చేసుకునే స్థాయికి చేర్చుతుంది. మన భిన్నతల్ని అంగీకరించేందుకు ప్రేరణ ఇస్తుంది. ఇందులో లాభనష్టాల లెక్కలు ఉండవు. బదులుగా దయ, కనికరం, సహనంతో కూడిన బంధం ఉంటుంది. ఇలాంటి స్నేహ బంధానికి మన భారతీయ సంస్కృతిలో అత్యున్నత స్థానం ఉంది. వేదాలలో "మిత్రస్య చక్షుః" అనే శ్లోకం ద్వారా, సమస్త జీవ జాలాన్ని మిత్రంగా చూడాలన్న తత్త్వాన్ని ప్రతిపాదించారు. మహా భారతంలో కృష్ణుడు అర్జునుడికి స్నేహితుడిగా మారడమే కాక, గురువుగా, మార్గదర్శిగా, రథ సారథిగా మారాడు. అదే సందర్భంలో కర్ణుడు – దుర్యోధనుడు మధ్య ఉన్న నిబద్ధతా ఆధారంగా, నమ్మకంతో కూడిన స్నేహానికి గుర్తుగా నిలిచింది. రామాయణంలో హనుమంతుడు రాముని పట్ల చూపిన భక్తి, మమకారం – ఇవన్నీ స్నేహానికి ఆదర్శ రూపాలు. ఇక బౌద్ధ ధర్మంలో "మైత్రి" అనే భావన శత్రుత్వ నిర్మూలనకు మార్గంగా చెప్పబడింది. అహింసా, సమభావం, క్షమ అనే దృక్పథాలు మైత్రికి చిత్తశుద్ధిని కలిగిస్తాయి. జైన సిద్ధాంతాల లోనూ, గురునానక్ బోధనల లోనూ మిత్రతకు ఉన్న ప్రాధాన్యత ఎంతో గొప్పది. ఈ ఆధునిక యుగంలో మనకు వందలాది ఫోన్ నెంబర్లు ఉంటాయి. వేలాది సోషల్ మీడియా ఫాలోవర్లు ఉంటారు. కానీ నిజంగా మన హృదయాన్ని అర్థం చేసుకునే వ్యక్తి మాత్రం అరుదైనవారే. సాంకేతికత మన మధ్య భౌతిక దూరాలను తగ్గించినప్పటికీ, మన మధ్య హృదయ దూరాలను పెంచింది. మనం మాట్లాడే మాటలు ఎక్కువైనప్పటికీ, మనం పంచుకునే భావనలు తగ్గి పోయాయి. ఇదే సమయంలో – మనం ఈ అంతర్జాతీయ స్నేహ దినోత్సవాన్ని – మన మధ్య ఉండే అవ్యక్తమైన బంధాలను పునః స్థాపించేందుకు, బలపరిచేందుకు ఉపయోగించు కోవాలి. ప్రపంచంలో ఎన్నో సంఘటనలు, మానవతా విషాదాలు మనకు చెబుతున్న విషయమేమిటంటే – స్నేహం లేని జీవితం రోబో లాంటి జీవితం. అల్లాహాబాద్ రైల్వే స్టేషన్‌లో కుప్పకూలి మృతి చెందిన ఓ వృద్ధుని పక్కన నెలల పాటు కలిసి జీవించిన మిత్రుడు కన్నీటి సందేశమై నిలిచిన ఉదంతం, పదేళ్ల జైలుశిక్ష అనుభవించిన వ్యక్తికి బయటపడి ఎదురైన తొలి పలకరింపు పాత మిత్రుడి నుంచే రావడం –ఇవన్నీ జీవితంలో స్నేహం యొక్క ప్రాధాన్యాన్ని నిలువెత్తు నిరూపించే సంఘటనలే. ఈ దినోత్సవాన్ని సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆత్మ శోధన చేసుకోవాలి – మన స్నేహితులకు చివరిసారి మనం నిజమైన కృతజ్ఞత ఎప్పుడిచ్చాము? వారికి అవసరమై ఉన్నప్పుడు మనం ఎక్కడ ఉన్నాం? మన జీవన ఒత్తిడుల్లో మరిచి పోయిన మిత్ర బంధాలను తిరిగి కనుగొనడానికి ఈ రోజు ఒక ఆవకాశంగా మారాలి. ఒక చిన్న సందేశం, ఒక పాత ఫొటోను షేర్ చేయడం, ఒక హఠాత్ కాల్ – ఇవన్నీ మన బంధాలను తిరిగి వెలిగించ గలదు. మనుషుల మధ్య ద్వేషాన్ని తగ్గించాలంటే, మానవతా విలువలను నిలబెట్టాలంటే – మిత్రతను మన సంస్కృతిలో భాగంగా మార్చాలి. ఒక మంచి స్నేహితుడిని పొందడం అదృష్టం మాత్రమే కాదు, ఆ సంబంధాన్ని నిలబెట్టడం మన బాధ్యత. అట్టడుగు వర్గాల నుంచి, ఉన్నత పదవుల్లో ఉన్నవారిదాకా – ఈ రోజు ప్రతి ఒక్కరిలో ఒక గుర్తింపు కలిగించాలి – స్నేహం ఒక అవసరం మాత్రమే కాదు, మనుషుల మధ్య శాశ్వత శాంతికి నాంది. ఈ రోజు మనందరికీ ఒక పిలుపు. మనం కలుసుకున్న ప్రతి ఒక్కరి జీవితం మన వల్ల ఆనందంగా మారితే, అదే స్నేహానికి నిండు అర్థం. మానవతను నిలబెట్టే మార్గం ఇదే. ప్రేమ, సహనం, అవగాహన – ఇవన్నీ కలిసే రూపమే స్నేహం. ఈ రోజు అందరికీ ఒక మధురమైన గుర్తుగా, ఒక స్ఫూర్తిగా నిలవాలి. స్నేహం ఉన్న చోటే జీవితం ఆశాజనకంగా మారుతుంది. ఆ బంధాన్ని మరువకండి – మానవతా విలువలను ఆప్యాయంగా నిలబెట్టండి.

# బహుముఖ ప్రజ్ఞాశాలి పులికంటి కృష్ణారెడ్డి

పులికంటి కృష్ణారెడ్డి (జూలై 30, 1931 – నవంబర్ 19, 2007) నటుడిగా, రచయితగా, కథకునిగా, కవిగా, రంగస్థల కళాకారునిగా, బుర్రకథ కళా కారునిగా తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయారు. సాహిత్య పత్రికను స్థాపించి, సంపాదకత్వం వహించి, పత్రిక నిర్వహణ కోసం ఒక ముద్రణాలయాన్ని స్థాపించి, పత్రిక ద్వారా ఎందరో కవులకు, రచయితలకు ప్రోత్సాహం అందించిన ఘనత ఆయనది. జానపద వాఙ్మయం మీద, నాటకరంగం మీద ఆయనకు మంచి పట్టు కలిగి ఉండేవారు. 1931, జూలై 30 న చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం జక్కిదోన గ్రామంలో పులికంటి గోవిందరెడ్డి, పాపమ్మ దంపతులకు రైతు కుంటుంబంలో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం జక్కిదోనలోనే సాగింది. ఉన్నత పాఠశాల విద్యకోసం తిరుపతిలోని తిరుపతి దేవస్థానం హిందూ ఉన్నత పాఠశాల (నేటి ఎస్వీ ఉన్నత పాఠశాల) లో చేరారు. ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివేటప్పుడు రైల్వే ఉద్యోగానికి ఎంపికయ్యారు. 13 సంవత్సరాల పాటు భారతీయ రైల్వేలో ఉద్యోగం చేసిన ఆయన నాటకాల మీద మక్కువతో దాన్ని వదులు కున్నారు. నాటకాలు వ్రాయడంలో, వేయడంలో ఆయన గురువు నాగేశం కాగా కవిత్వంలో ఓనమాలు నేర్పింది చేబ్రోలు సుబ్రహ్మణ్యశర్మ. ఆయన దాదాపు 200 కథలు, 60 వచన కవితలు, 5 దృశ్యనాటికలు, 6 శ్రవ్యనాటికలు, పది బుర్రకథలు, 4 సంగీత రూపకాలు, జానపద శైలిలో 43 అమ్మిపదాలు, 60 లలిత గేయాలు రాసారు. రాయలసీమ జీవన వ్యథల్ని దాదాపు 200 కథలుగా వెలువరించిన ఈయన గూడుకోసం గువ్వలు, పులికంటి కథలు, పులికంటి దళిత కథలు, పులికంటి కథావాహిని సంపుటాలను తెచ్చారు. ఇతని కథలు ఇంగ్లీషు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషలలోకి అనువదించ బడ్డాయి. తిరుపతి పరిసర ప్రాంత జనజీవనాన్ని ప్రతిబింబించే నాలుగ్గాళ్ళ మండపం ఈయనకు ఎక్కువ పేరు తెచ్చింది. ఆయన రాసిన అమ్మిపాటలు నండూరి ఎంకిపాటలకు దీటుగా నిలిచాయి. ఆయన ఎన్నో జాతీయ కవిసమ్మేళనాలలో పాల్గొని తన కవితాగానంతో శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేసేవారు. ఆయన మంచి రంగస్థల నటుడిగా పేరు సంపాదించారు. నాటకర చయితగా రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ మెప్పును పొందారు. తిరుపతి లలిత కళా సమితి నాటికల పోటీలలో పలు మార్లు పాల్గొని బహుమతులు పొందారు. మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి ఆయన్ను నటనాగ్రేసరుడు అని కొనియాడారు. ఆయన బుర్రకథ గాయకుడు కూడా. కమ్మని గానంతో, చమత్కార వ్యాఖ్యానంతో సాగే ఆయన బుర్రకథలను విని మధురాంతకం రాజారాం వంటి ప్రసిద్ధులు పరవశించి పొగడ్తలతో ముంచెత్తారు. ఆయన మంచి వక్త కూడా. జానపద వాఙ్మయం మీద, నాటకరంగం మీద ఆయనకు మంచి పట్టు ఉండేది. ఆయన తిరుపతి కేంద్రంగా కామధేను అనే సాహిత్య పత్రికను కొన్ని సంవత్సరాలు సంపాదకత్వం వహించి నడిపారు. ఈ పత్రిక నిర్వహణ కోసం ఒక ముద్రణాలయాన్ని స్థాపించారు. ఈ పత్రిక ద్వారా కవులకు, ఇతర రచయితలకు ప్రోత్సాహం కలిగించారు. ఆ పత్రిక ద్వారా ఆయన చేసిన సాహిత్యసేవ గణనీయమైనది. ఆకాశవాణి, దూరదర్శన్ లలో ఆడిషన్ కమిటీ సభ్యుడిగా, సలహాదారునిగా కొంతకాలం వ్యవహరించారు. నటుడిగా, రచయితగా కవిగా పలుబిరుదులు, సన్మానాలు అందుకున్నారు. అగ్గిపుల్ల' నవలకు చక్రపాణి అవార్డు లభించింది. ఆయన రచనలపై పరిశోధనలు చేసి నలుగురు పీహెచ్‌డీ, ముగ్గురు ఎంఫిల్ పట్టాపొందారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం 2005లో ఆయనను గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది. తన సాహితీ, కళారంగాల కృషికిగాను ఎన్నో ఆవార్డులు, రివార్డులు పొందిన ఆయన పులికంటి సాహితీ సత్కృతి సంస్థను స్థాపించి ఏటా సాహిత్య, కళా రంగాలలో విశేష కృషి చేసిన వారిని సత్కరించారు. ప్రముఖులపై వివిధ సందర్భాలలో పులికంటి రాసిన వ్యాసాలను పులికంటి హృదయ చిత్రాలు పేరుతో పుస్తకంగా తెచ్చారు.

చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు ఏ వేదిక ఎక్కినా "రాయలసీమ చిన్నోణ్ణి రాళ్ళమద్దె బతికేవాణ్ణి – రాగాలే ఎరుగక పోయేనా అనురాగానికి అందేవాణ్ణి" అంటూ గొంతెత్తి పాడి అందరి మన్ననలను అందుకున్న ప్రతిభామూర్తి పులికంటి కృష్ణారెడ్డి. తిరుపతిలో 2007 నవంబరులో జరిగిన తెలుగు భాషా బ్రహ్మోత్సవాల సందర్భంగా సన్మాన గ్రహీతల్లో కృష్ణారెడ్డి కూడా ఉన్నారు. అయితే ఆ లోపే, 2007, నవంబర్ 19 న పులికంటి కన్ను మూశారు.

# రాజాసింగ్ దారి ఎటు వైపు...

తెలంగాణ రాజకీయాల్లో కొత్త మలుపుగా గోషామహల్ నియోజక వర్గ బీజేపీ ఎమ్మెల్యే తిండోళి రాజాసింగ్ రాజీనామా చేశారు. జూన్ 30, 2025న తన పదవికి, పార్టీకీ రాజీనామా చేస్తున్నట్టు వెల్లడించిన ఆయన ఈ ప్రకటనతో రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపారు. ఎన్నో దశాబ్దాలుగా హిందుత్వ ఉద్యమానికి గొంతుకగా నిలిచిన ఆయన పార్టీకి గుడ్ బై చెప్పడం పలు రాజకీయ వ్యాఖ్యానాలకు దారి తీసింది. ఈ నిర్ణయానికి కారణాలు, దాని రాజకీయ పరిణామాలు, బీజేపీలో కనిపిస్తున్న అంతర్గత సంక్షోభ లక్షణాలు ఇప్పుడు చర్చనీయాంశ మయ్యాయి. రాజీనామా లేఖలో ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యంగా బీజేపీ తెలంగాణ శాఖకు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్. రామచందర్ రావు నియామకాన్ని ఆయన విమర్శించారు. ఈ నియామక ప్రక్రియలో తనతో సంప్రదించకు పోవడమే కాకుండా, పార్టీ అనుసరిస్తున్న మారుతున్న ధోరణులు కార్యకర్తల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. "ఇది పార్టీ వ్యతిరేక చర్య కాదు... బలహీనతలను ప్రశ్నించే స్వరూపం" అని లేఖలో స్పష్టంగా రాసారు. తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హిందుత్వ మార్గానికి అనుగుణంగా కొనసాగుతానని ప్రకటించినప్పటికీ, రాష్ట్రంలో పార్టీ నడుస్తున్న మార్గం తన భావజాలానికి విరుద్ధమని వెల్లడించారు. బీజేపీ జాతీయ నాయకత్వం ఈ రాజీనామాను తీవ్రంగా తీసుకుంది. మరుసటి రోజే పార్టీ శాసన శాఖాపరమైన నైతిక నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్టు అభిప్రాయ పడుతూ, రాజాసింగ్‌పై తాత్కాలిక నిషేధం విధించింది. ఇది పార్టీకి పలు మాధ్యమాల్లో దెబ్బతీసిన పరిణామంగా నిలిచింది. కేంద్రానికి అత్యంత సమర్పితంగా ఉండే మిత్ర పక్షాల్లో ఇలాంటి స్వతంత్ర వ్యాఖ్యలు, తిరుగు బాట్లను సహించ బోమని స్పష్టంగా పేర్కొంది. ఈ చర్య బీజేపీలో భిన్న స్వరాలకు స్థానం ఉందా అన్న చర్చకు దారితీసింది. తెలంగాణ బీజేపీలో ఈ పరిణామం పట్ల స్పందనలు మిశ్రమంగా ఉన్నాయి. ఒక వర్గం నేతలు రాజాసింగ్‌ను నైతికంగా సమర్థించగా, మరొక వర్గం మాత్రం ఇది పార్టీకి అవమానకరంగా మిగిలిందని అభిప్రాయ పడింది. గతం లోనూ ఆయన హిందుత్వ ఉద్యమానికి గళంగా ఉండడం, అసెంబ్లీ ముట్టడి లాంటి ఘాటైన ఉద్యమాల్లో పాలుపంచు కోవడం, వివాదాస్పద ప్రసంగాల ద్వారా వార్తల్లో నిలవడం వల్ల ఆయన వ్యక్తిత్వం బలంగా నెలకొన్నది. 2022లో మహమ్మద్ ప్రవక్తపై చేసిన వ్యాఖ్యలతో బీజేపీ నుంచి సస్పెండ్ అయినప్పటికీ, 2023లో మళ్లీ పార్టీలోకి తీసుకున్న సంగతి తెలిసిందే. "ఆశతో తిరిగొచ్చా, అవమానంతో వెళ్తున్నా" అన్న ఆయన వ్యాఖ్య ప్రస్తుతం నెట్ మాధ్యమాల్లో విస్తృతంగా చర్చకు వస్తోంది. రాజీనామా అనంతరం ఆయన తత్ఫలితాలపై ఊహాగానాలు ముమ్మరంగా సాగుతున్నాయి. స్వతంత్రంగా పోటీ చేసే అవకాశముందా? హిందుత్వ వేదికపై కొత్త రాజకీయ ప్రయోగానికి సిద్ధ. మవుతారా? లేక తిరిగి పార్టీలోకి రావాలనే యత్నంలో వ్యూహాత్మకంగా ఈ నిర్ణయం తీసుకున్నారా? అనే ప్రశ్నలు మిగిలి పోయాయి. అయితే గోషామహల్ నియోజక వర్గంలో ఆయనకు ఇప్పటికీ బలమైన మద్దతు ఉన్న నేపథ్యంలో, రాజకీయ రంగం నుంచి పూర్తిగా తప్పుకుంటారని విశ్వసించలేం. పార్టీలో ఆయనకు ఉన్న మద్దతుదారుల సంఖ్య, కార్యకర్తల్లో ఆయన పట్ల ఉన్న నిబద్ధత ఇప్పటికీ గణనీయంగా ఉంది. ఇక ఈ సంఘటన బీజేపీలో జరుగుతున్న అంతర్గత సంక్షోభానికి ప్రతిబింబంగా నిలిచింది. పార్టీ భవిష్యత్తు కోసం ప్రజాస్వామిక విలువలను ఆదరించాలా? లేక కేంద్ర ఆధిపత్యానికి కట్టుబడి, స్థానిక స్థాయిలో వ్యక్తిత్వాన్ని నిర్లక్ష్యం చేయాలా? అనే ప్రాథమిక ప్రశ్నల్ని ఇది తెరపైకి తెచ్చింది. హిందుత్వ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లే నాయకులను గుర్తించక పోతే, పార్టీ అంతర్గతంగా నిబద్ధత కలిగిన శక్తులను కోల్పోయే ప్రమాదం ఉందని ఇది స్పష్టం చేస్తోంది. రాజాసింగ్ రాజీనామా పార్టీకి ఆత్మ. పరిశీలన అవసరమని గుర్తుచేసే అవకాశం ఇచ్చింది. రాష్ట్ర స్థాయిలో నాయకత్వ మార్పులు పార్టీ శక్తిని క్షీణించ నివ్వకుండా ఎలా మలచుకోవాలో అన్వేషించాల్సిన సమయం ఇది.

# శ్రీ రామాలయంలో శ్రీ గోదా తిరునక్షత్ర వేడుకలు.



నర్సంపేట జూలై 29ప్రుదయం ప్రతినిధి): నర్సంపేట మండలం గుంటూరు పల్లె గ్రామ శ్రీ రామాలయంలో సోమవారం రోజున అర్చక పురోహితులు దాస్యం రంగనాథ స్వామి, ఉదయం తిరుమంజనం విశ్వక్సెన్ ఆరాధన ఆనంతరం శ్రీ నీలాదేవి గోద అమ్మవారి తిరునక్షత్ర సందర్భంగా భక్తుల మధ్య తిరుప్పావై అనుసంధానం అష్టోత్తరపూజలు తులసి దళ మాలతో పూజాదికలు చేశారు, ఈ సందర్భంగా శ్రీ గోదాదేవి జన్మవృతాంతం శ్రీ విల్లిపూతూరులో ఆండాళ్ గోదాదేవి , శ్రీ విష్ణుచిత్తులకు తులసివనమందున అవతరించిన శ్రీరంగనాథుని దేవేరియైన భూమాదేవి అవతారమైన గోదాదేవిగా అవతరించినది. తిరునక్షత్ర శుభ యుక్త వయస్సులో వచ్చిన తరువాత గోదా దేవి, శ్రీవారు అయిన శ్రీ రంగనాథుడినే తన పతిగా పొందాలని తలచింది. విష్ణుచిత్తులవారు ప్రతిరోజూ స్వామివారికి పూలమాలలు అలంకరణగా తీసుకోని వెళ్ళేవారు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తరువాత స్వామివారికి పంపించసాగినది. ఓ రోజు ఈ రహస్యం తండ్రి విష్ణుచిత్తులవారికి తెలిసి చాలా దుఃఖించి స్వామివారికి మాలాధారణ కావించరు దానితో స్వామి మొహం చిన్నబోతుంది. దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని చాలా చాలా బాధపడుతుంటే స్వామివారు విష్ణుచిత్తులతో అదేమీ లేదనీ అంతే కాకుండా ఇహ ప్రతిరోజూ తనకు గోదాదేవి ధరించిన మాలాధారణే కావాలని ఆదేశిస్తారు. దానితో విష్ణుచిత్తులవారు అలాగే చేస్తారు.

నీళాదేవి యొక్క జ్ఞానము భక్తి అనే స్తనగిరులలో యోగనిద్రలోనున్న యాదవసింహుని నిదురలేపి తన ఉచ్ఛిష్టములైన మాలలతో కట్టి తన శరణాగతితో తులసిమాల అళ్ళేది, అలా గోపికలకు సమస్త జనులకు భక్తిమార్గమే ఉత్తమమైనదని తిరుప్పావై అనే పవిత్ర గ్రంథం లో ముప్పది పాశురాలు పాటించాలని దైవముకు దగ్గర కావాలని అపుడే మనకు శుభములు చేకూరుతాయని అర్చకులు రంగనాథ స్వామి తెలిపారు. ఆనంతరం భక్తులకు అర్చన ప్రసాద వితరణ చేశారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: బండారు నరసింహారావు,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్



మధిర,జూలై 29,(ప్రుదయం ప్రతినిధి) మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బడారు నరసింహారావు మాట్లాడుతూ రైతును రాజు చేయాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పెద్దపీట వేసిందన్నారు. రానున్న రోజుల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో మధిర మార్కెట్ రెగ్యులర్ మార్కెట్ గా చేస్తామన్నారు. మంగళవారం జరిగిన కొనుగోళ్లలో జెండా పాట గా బి కొండల్ రావు తాళ్లూరు గ్రామం రైతు పండించిన 240 బస్తాల తేజ రకం మిర్చి 13,400 రూపాయలతో కొనుగోలుచేశారు. ప్రజా ప్రభుత్వంలో వరి సన్నధాన్యానికి రూ.5వందల బోనస్, రైతు రుణమాఫీ,సాగు పెట్టుబడి కోసం రైతు భరోసా ఎకరానికి రూ.12వేలు అందజేస్తుందన్నారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బండారు నరసింహారావు కోరారు .

# లిఫ్ట్ మరమ్మత్తులు వెంటనే చేయించాలి:మడుపల్లి గోపాలరావు,సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి





మధిర జూలై 29,(ప్రుదయం ప్రతినిధి) మధిర మండలం తొర్లపాడు గ్రామంలో కట్టలేరు పై ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఉపయోగంలో తీసుకువస్తే సుమారు 400 ఎకరాల భూమి రెండు పంటలకు అవకాశం ఏర్పడుతుందని స్థానిక రైతుల విజ్ఞప్తి మేరకు సిపిఎం పార్టీ బృందం లెఫ్ట్ ను సందర్శించి పరిశీలించడం జరిగింది. నాటి కమ్యూనిస్టు ఉద్యమ నేత నల్లమల గిరిప్రసాద్ సహకారంతో తొర్లపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో కట్టలేరుపై లిఫ్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. తర్వాత కాలంలో ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురైలిఫ్ట్ మోటర్లు విద్యుత్ లైన్లు, విద్యుత్ ట్రాన్స్ఫారాలు,లిఫ్ట్ పైపులు,లిఫ్ట్ కాలువలు అన్ని నిరుపయోగంగా మారాయి. లిఫ్ట్ కొరకు కట్టలేరుపై చెక్ డాం నిర్మించిన ప్రభుత్వం నీటిని తోడి రైతులు కందించేందుకు అవసరమైన పరికరాలు సమకూర్చడం రిపేర్లు చేయించడంలో మాత్రం ఆసక్తి చూపలేదు. కోట్ల రూపాయలతో నిర్మించిన చెక్ డాంనిరుపయోగంగా మారింది. చెక్ డాం పూడికతో నిండిపోయింది. అధికారులు వెంటనే స్పందించి ఈ చెక్ డాం సందర్శించి వెంటనే రిపేర్లు చేయించి రైతులకు రెండు పంటలు పండించుకునేందుకు నీళ్లు అందించాలని స్థానిక రైతులు సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని మడుపల్లి గోపాల్ రావు అన్నారు. చెక్ డ్యామ్ అందుబాటులోకి రావడం వల్ల తొండల గోపారం గ్రామపంచాయతీ తో పాటు చిలుకూరు గ్రామంలో కొంత భాగానికి మేలు జరుగుతుందని అన్నారు. ఈచెక్ డ్యామ్ పరిశీలన కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు, పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య,ఎర్రుపాలెం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్,గ్రామ నాయకులు మద్దాల ఏబు, గ్రామ రైతులు సూర్య ప్రకాష్ రెడ్డి దితరులు పాల్గొన్నారు.

# అర్హులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్



మధిర జూలై 29,(ప్రుదయం ప్రతినిధి) తొండల గోపవరం గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డు లేనివారికి నూతన రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డులో నూతనంగా పేర్లను జతపరిచిన జాబితాతో కూడిన రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఏఎంసి డైరెక్టర్ అద్దంకి రవికుమార్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ, నరెడ్ల వెంకటరెడ్డి, వాసిరెడ్డి రవికుమార్, వేల్పుల సత్యం, వేల్పుల సాంబయ్య, వేల్పుల ప్రవీణ్, మామిళ్ళ నరేష్, నరెడ్ల విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కృష్ణ, తుంగభద్ర నది తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు



గద్వాల జూలై 29 (ప్రుదయం ప్రతినిధి) జూరాల ప్రాజెక్టు నుండి 10 గేట్లను ఎత్తి 1,30,000 క్యూసెక్కులు, తుంగభద్ర నది నుండీ 1,20,000 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తునందున నదుల తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలిపారు. ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణ, తుంగభద్ర నదులకు భారీగా వరద ప్రవాహం వస్తునందున, జూరాల ప్రాజెక్టు నుండి 10 గేట్లను ఎత్తి 1,30,000 వేల క్యూసెక్కులు, తుంగభద్ర నది నుండి 1,20,000 క్యూసెక్కుల వరద ప్రవాహం శ్రీశైలం ప్రాజెక్టుకు చేరుతుందని, కావున నదుల తీర గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపలు పట్టేవారు, పశువులు, గొర్రెల కాపరులు, రైతులు నదులలోకి వెళ్లవద్దని జిల్లా ఎస్పీ తెలిపారు.

కృష్ణ, తుంగభద్ర నదుల నుండి వస్తున్న ఎక్కువ ప్రవాహం దృష్ట్యా సంబంధిత పోలీస్ అధికారులను నదుల తీర గ్రామాలలో తగిన ఏర్పాట్లతో అప్రమత్తంగా ఉండటంతో పాటు తీర గ్రామాలలో టామ్ టామ్ వేయించి ప్రజలకు తెలియజేయాలని ఆదేశించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఎగ్జిబిషన్ మైదానంలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

నాంపల్లి, జూలై 29ప్రుదయం ప్రతినిధి): హైదరాబాద్‌లో నాగుల పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. మంగళవారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని నాగలక్ష్మి ఆలయ పుట్ట వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. పుట్టలకు పాలు పోసి, కోడిగుడ్లు సమర్పించి నాగరాజుని కొలిచారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తి పాలు, పండ్లతో నైవేద్యాలు సమర్పించారు. భక్తి ఉత్సాహంతో నగరమంతా పండుగ వాతావరణం నెలకొంది.

# కాసిపేట మోడల్ స్కూల్ లో ఘనంగా ప్రపంచ అంతర్జాతీయ పులుల దినోత్సవం




కాసిపేట జులై 29 (ప్రుదయం విలేకరి) కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో మంగళవారం అటవీ శాఖ అధికారులు అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు విద్యార్థులకు పులి యొక్క ప్రాముఖ్యత గురించి అడవుల రక్షణ గురించి అటవీ క్షేత్ర అధికారి సిహెచ్ పూర్ణచందర్ వివరించారు అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతమా ,ద్వితీయ ,తృతీయ బహుమతులను అటవీ క్షేత్రాధికారి సిహెచ్ పూర్ణచందర్ పాఠశాల ప్రిన్సిపల్ ఖలీల్ అందజేశారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు బి ప్రవీణ్ నాయక్ కే.గౌరీ శంకర్, శ్రీనివాస్ బీట్ ఆఫీసర్ శ్రీధర్ ఉపాధ్యాయులు గణేష్ అశోక్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

మేడ్చల్, జూలై 29ప్రుదయం ప్రతినిధి): గౌడవెల్లిలో మంగళవారం ఎఈ కమలాకర్, మాజీ సర్పంచ్ సురేంద్ర, మండల అధ్యక్షుడు రమణారెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులతో కలిసి పరిశీలించారు. అర్హులందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు అందేలా కృషి చేస్తున్నామని సురేంద్ర తెలిపారు. సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధల మధ్య నాగుల పంచమి



జన్నారం, జూలై 29(ప్రుదయం విలేకరి) భక్తిశ్రద్ధల మధ్య నాగుల పంచమిని భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. జన్నారం మండలంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం రోజున భక్తులు నాగుల పంచమి పురస్కరించుకొని ఉదయం ఆ కాలనీలోని పాముల పుట్ట వద్ద మహిళలు పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. అనంతరం పుట్టలో పాలు పోశారు. తమను,తమ కుటుంబాలను చల్లగా చూడాలని కోరుకుంటూ వారు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# మేము సైతం అంటున్న స్కౌట్స్ ఆండ్ గైడ్స్

సికింద్రాబాద్,జూలై 29ప్రుదయం ప్రతినిధి): దేశ స్వాతంత్ర్య దినోత్సవం భాగంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే వేడుకలలో భాగంగా కవాతులో పాల్గొనేందుకు మేము సైతం అంటూ బారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సికింద్రాబాద్ జిల్లా విద్యార్థులు మంగళవారం సిద్ధం అవుతున్నారు. ప్రధాన పరేడ్లో పాల్గొనేందుకు విద్యార్థులను రాంగోపాల్ పేట్ పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ నర్సింగరావు తన సిబ్బందితో సెలెక్ట్ చేశారు. ఈ సెలక్షన్ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే. రమేష్ చందర్, ట్రైనింగ్ కమిషనర్లు విజయభాస్కర్, ఇందుమతి ఆర్గనైజింగ్ కమిషనర్ సంగీత పాండే, రూబీ పాల్గొన్నారు.

# శాలిగౌరారం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా... "నిమ్మల సురేష్ గౌడ్"



తుంగతుర్తి /శాలిగౌరారం, జూలై 29 ,(ప్రుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా, శాలిగౌరారం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా నిమ్మల సురేష్ గౌడ్ ని నియమిస్తున్నట్టు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ తెలియజేశారు. ఉపాధ్యక్షులుగా తాటిపాముల హేమాద్రి, ప్రధాన కార్యదర్శిగా కంది వీరసోములు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతం చేసేందుకు ప్రయత్నం చేస్తానని, నాపై నమ్మకంతో గ్రామ శాఖ అధ్యక్షుడిగా నియమించిన బిఆర్ఎస్ పార్టీ పెద్దలకు,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్న గౌడ్, కార్యదర్శి చాడ హతీష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గుజిలాల్ శేఖర్ బాబు, మండల యూత్ అధ్యక్షుడు కల్లూరి నాగరాజు గౌడ్ తో పాటు బట్ట వీరబాబు, బండారు మహేష్, రాపాక రాజు, బట్ట చిన్న సైదులు, రూపాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పంటకాలువను బాగు చేస్తరా ? లేదా ?

## తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ.....





చంద్రుగొండ, జూలై 29ప్రుదయం ప్రతినిధి): సీతాయిగూడెం వెంగళరావు ప్రాజెక్టు పంటకాలువను బాగు చేస్తరా లేక పంటలు ఎండేవరకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తరా ? అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరకు సత్యనారాయణ ప్రభుత్వాన్ని, అధికారుల తీరు ప్రశ్నించాడు. మంగళవారం దామరచర్ల గ్రామ శివారులోని వెంగళరావు ప్రాజెక్టు తెగిన ఎడమ పంటకాలువను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.......పంటకాలువ తెగిన ఇరిగేషన్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించాడు. అధికారులు అలసత్వంగా ఉన్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నాడు. పంటలు పండే సమయంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించిందన్నారు. రైతులు తమ స్వంత ఖర్చులతో తెగిన కాలువకు మరమ్మత్తులు చేసుకుంటుంటే అధికారులు ఎక్కడ నిద్రపోతున్నారన్నారు. ఈ జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎందుకు రివ్యూ చేయటం లేదన్నారు. అధికారుల నిర్వక్ష్యం వల్ల పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. త్వరలో రైతులతో కలిసి పంటల రక్షణ కోసం ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించాడు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్దిని వేణు, రాజా, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు...

# హైదరాబాద్ మూసీ నది పరీవాహక ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగింపు

చార్మినార్, జూలై 29ప్రుదయం ప్రతినిధి): హైదరాబాద్ మూసీ నది పరీవాహక ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగింపు ప్రారంభమైంది. చాదర్‌ఘాట్ బ్రిడ్జి నుంచి ఉస్మానియా ఆసుపత్రి వరకు హైడ్రా సిబ్బంది మంగళవారం చర్యలు చేపట్టారు. షెడ్డులు వేసి బస్సులు, లారీలకు అద్దెకు ఇచ్చిన ఆక్రమణదారులపై స్థానికులు ఫిర్యాదు చేయగా, అసాంఘిక కార్యకలాపాలపై కూడా ఆరోపణలు వచ్చాయి.

# మహిళల చైతన్యంతోనే రాజ్యాధికారం

కామారెడ్డి,జూలై 29ప్రుదయం ప్రతినిధి): మహిళల చైతన్యంతోనే రాజ్యాధికారంలో వాటా సాధ్యమని కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభఅధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ అన్నారు. ఎల్లారెడ్డి మండల కేంద్రంలో జరిగిన "ముదిరాజ్ మహాసభ మహిళా శక్తి సంఘం" సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలోని ముదిరాజ్ మహిళలు, రాజకీయ చైతన్యం పొందితేనే తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ జాతికి, రాజ్యాధికారం సాధ్యమని డాక్టర్ విఠల్ ముదిరాజ్ అన్నారు.

# కేంద్ర పథకాలపై సర్వే బృందం ఆరా....



చంద్రుగొండ, జులై 29: ( ప్రుదయం ప్రతినిధి ) కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై స్వశ్చ సర్వేక్షన్ గ్రామీణ్-2025పై కేంద్ర బృందం మంగళవారం గుర్రంగూడెం గ్రామంలో పర్యటించింది. ఈ సర్వేలో భాగంగా ప్రతి ఇంటింకి మరుగుదొడ్ల వినియోగం, ఇంకుడుగుంతలు ఉపయోగం, కిచెన్ గార్డెన్ పెంపకంతో పాటు, పదహారు అంశాలపై ఆరా తీశారు. ప్రతి ఇంటింకి వెళ్లి ఇంటి సభ్యులతో మాట్లాడారు. చెత్త కోసం ట్రాక్టర్ వస్తుందా? లేదా? అని, ప్రతి రోజూ'' పారిశుద్ధ పనులు నిర్వహిస్తున్నారా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. బహిరంగ మలవిసర్జనపై గ్రామస్తుల నుండి వివరాలు సేకరించారు. సర్వే బృందం వెంట ఎంపిడిఓ అశోక్, జిల్లా స్వశ్చభారత్ కోఆర్డినేటర్ ఎం రేవతి, ఎంపిఓ ఖాన్, జిపి సెక్రటరీ, ఆశావర్కర్లు, అంగన్ వాడి టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# కేంద్రీయ విద్యాలయాల ద్వారా జ్ఞానం, క్రమశిక్షణతో కూడిన విద్య

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా జూలై 29(ప్రుదయం ప్రతినిధి): కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ పాఠశాలల ద్వారా జ్ఞానం, క్రమశిక్షణతో కూడిన విద్య అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో నూతనంగా నిర్మించిన కేంద్రీయ విద్యాలయం నూతన భవనాన్ని షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, 13వ పటాలము కమాండెంట్, సమన్వయకర్త శ్రీధర్, తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య జరుగుతుందని తెలిపారు. ఏ పాఠశాలలో అయినా ఒక ప్రాంతం నుండి వచ్చిన విద్యార్థులు మాత్రమే చదువుకుంటారని, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ పాఠశాలలలో వివిధ ప్రాంతాలు, వివిధ భాషలు, వివిధ సంస్కృతల నుండి వచ్చిన విద్యార్థులు ఒకే వేదికగా విద్య అభ్యసించడం జరుగుతుందని తెలిపారు. మాతృభాషతోపాటు ఆంగ్లం, హిందీ భాషలు విద్యార్థులకు అందించబడతాయని, కేంద్రీయ విద్యాలయాలలో విద్య అభ్యసించిన వారు ఉన్నత విద్య అనంతరం జాబ్ మార్కెట్ లో రాణించేందుకు అవసరమైన జ్ఞానాన్ని సంపాదించుకుంటారని, ఎలాంటి సమస్యలు ఎదురైనా తాము నేర్చుకున్న క్రమశిక్షణతో పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతారని తెలిపారు. ఏకాగ్రతతో కష్టపడే వారు విజయం సాధిస్తారని, తమ జీవితంలో ఎదుర్కొనే హెచ్చుతగ్గులను అధిగమించి ఉన్నత స్థానాలకు ఎదుగుతారని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, కళలు ఇతర ఆసక్తి ఉన్న రంగాలలో రాణించాలని, సమాజాన్ని తెలుసుకోవాలని తెలిపారు. సోషల్ స్కిల్స్ తప్పనిసరిగా తెలుసుకోవాలని, తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులు, పిల్లలతో ప్రవర్తించే విధానంలో తమ సంస్కారం కనిపిస్తుందని తెలిపారు. సత్ప్రవర్తన, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, పోటీ తత్వానికి పాఠశాల పునాది వంటిదని తెలిపారు. జిల్లాలోని కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో విద్య అభ్యసించి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యాలయం ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పారిశుధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మండల కేంద్రంలోని నర్మద ఫర్టిలైజర్ దుకాణాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి లతో కలిసి సందర్శించి స్టాకు నిల్వలు, రిజిస్టర్లు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు సరిపడా ఎరువులు, విత్తనాలు, యూరియా సమృద్ధిగా ఉన్నాయని, రైతులకు విక్రయించే వాటి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయడంతో పాటు తప్పనిసరిగా రసీదు జారీ చేయాలని, దుకాణం ఎదుట ధరల పట్టిక, స్టాకు నిల్వల వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని, నకిలీ, నిషేధిత అంశాల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పద్దనపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులకు వ్యవసాయ సాగుకు అవసరమైన మెలకువలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, భవిత కేంద్రం, సబ్బెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, హాజరు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని ఇవ్వాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రపరచుకోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్యా బోధన అంశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి గణపతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం అయినందున పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను తొలగించడంతో పాటు ఆయిల్ బాల్స్, బయోటెక్ స్ప్రే పిచికారి చేయాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటి సంరక్షించాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తూ అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేయాలని తెలిపారు.మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపడుతుందని, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక చేయూతనందించి అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడిలో పిల్లలకు.. భద్రత కరువు..

### ఆ బడికి పిల్లలని పంపియాలంటేనే భయం.. భయం: తల్లిదండ్రులు



భద్రాద్రి కొత్తగూడెం జులై 29 (ప్రుదయం ప్రతినిధి)చుంచుపల్లి మండల పరిధిలోగల గౌతంపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామపంచాయతీ అధికారులు ఏర్పాటుచేసిన నర్సరీ వలన పాఠశాలలోని విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా మారింది. విద్యార్థులు ఆడుకుంటూ ఆ పిచ్చి మొక్కలు ,గడ్డిలోనే తిరుగుతున్నారు.దాంట్లో నుంచి నత్తలు , విష సర్పాలు, తేళ్లు చాలాసార్లు పాఠశాల ప్రాంగణంలో సంచరించిన దాఖలాలు కూడా ఉన్నాయి. వాటి వల్ల విద్యార్థులకి ప్రమాదం పొంచి ఉందనే విషయాన్ని పిల్లల తల్లిదండ్రులు అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకుండా పోయిందని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం కావడంతో గడ్డి, పిచ్చి మొక్కలు భారీగా పెరిగి దోమలతో సీజనల్ వ్యాధులు సంభవించే ప్రమాదం కూడా ఉందన్నారు. ఇదంతా గ్రామపంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన నర్సరీ వాళ్లనే అని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. మండల స్థాయి పంచాయతీ అధికారులు పాఠశాలలో గ్రామపంచాయతీ ఏర్పాటుచేసిన నర్సరీ వలన విద్యార్థులకు ఉన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారికి ఎలాంటి ప్రమాదాలు జరగకముందే సమస్యలను పరిష్కరించి పాఠశాల ప్రాంగణంలో నుంచి నర్సరీని తీసివేయాలి. లేదా పాఠశాల ప్రాంగణాన్ని ఎలాంటి పిచ్చి మొక్కలు, గడ్డి లేకుండా ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ.... అభినందించిన డీఈవో, ఎంఈఓ.







జన్నారం, జూలై 29(ప్రుదయం విలేకరి) విద్యార్థులు గురువుల పట్ల గౌరవభావంతో మెగలగాలని అలాంటప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఇందనపల్లి ఎఫ్ఆర్ఓ శ్రీధరాచారి అన్నారు.కలమడుగు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి మాట్లాడుతూ విద్యార్థులను ఉదయం నాలుగు గంటలకు లేపి చదివించాలని సాయంత్రం 9:30 వరకు చదివించాలని సూచించారు.ప్రత్యేక తరగతులకు విద్యార్థులను క్రమం తప్పకుండా హాజరయ్యేలా శ్రద్ధ చూపించాలన్నారు.ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు చెట్లను నాటారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేశారు.పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రోత్సహిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్టరాజమౌళి, పదవ తరగతి క్లాస్ టీచర్లను డీఈవో ఎస్ యాదయ్య, మండల విద్యాధికారి ఎన్. విజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

# కాసిపేట గని పై సింగరేణి ఛైర్మన్ బలరాం నాయక్ జన్మదిన వేడుకలు





కాసిపేట జులై 28 ( ప్రుదయం విలేకరి) సింగరేణి సంస్థ ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్,హరిత విప్లవప్రధాత ఎన్.బలరాం నాయక్ జన్మదిన వేడుకలను కాసిపేట గని పై ఉద్యోగులు ఘనంగా నిర్వహించి బలరాం నాయక్ కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేనేజర్ సతీష్,ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి సెక్రటరీ దాగం మల్లేష్,పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీనారాయణ, ఐఎన్టీయూసీ కేంద్ర ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మన్ దాస్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు చోల్లంగి శ్రీనివాస్, పర్వతి సురేష్,నాగేశ్వరరావు,రంజిత్,చౌడ లింగన్న అశోక్,శ్రీనివాస్,అబ్దుల్,గణేష్,మహేష్,రఘురామ్,రవి,రాజన్న,అధికారులు డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,అండర్ మేనేజర్ బుక్య సుమన్,సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీషాన్,ఉద్యోగులు పాల్గొన్నారు.

# అమలు గాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెసును స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలి

## మండల బి ఆర్ ఎస్ నాయకులు



దమ్మపేట,జూలై 29(ప్రుదయం ప్రతినిధి): త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు అమలు చేసిన సంక్షేమం,అభివృద్ధి ని తెలియజేసి,అమలుగాని హామీలతో ప్రజలను మోసంచేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల లో ఓడించి, బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని,చిన్న గొల్లగూడెంలో నాయకులు,కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది,ఈ కార్య క్ర మంలో జలగం శ్రీనివాస రావు,రావుల శ్రీనివాస రావు,మచ్చ ముత్యాలు,మచ్చ వెంకటేశు ,చమట ముత్యాలు,కందుకూరి మహాలక్ష్ముడు, గుర్రం వెంకటరామయ్య, రావుల మహాలక్ష్ముడు,రావుల విశ్వనాథం,మత్తిన రామక్రిష్ణ, కౌలూరి మధు,మేకల వెంకటేశ్వర రావు,కౌలూరు ఏసు,తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల

- ●రాష్ట్రంలోని ప్రాజెక్టులను ఆధునికరిస్తాము....పూడిక తీస్తాం
- ●రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ●నాగార్జునసాగర్ ప్రాజెక్టు చరిత్రలో మొదటిసారిగా 18 సంవత్సరాల తర్వాత జూలై నెలలోనే సాగునీటి విడుదల
- ●నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం
- ●రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





నల్గొండ జులై 29(ప్రుదయం ప్రతినిధి): రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని, అలాగే పూడిక తీస్తామని, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల లోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు. జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహుదూర్ ఎడమ కాలువ ద్వారా 10. 38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు, ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు. తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా, ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు. సాగునీటితో పాటు నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో, 700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. కాగా నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు.

మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు,అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవు పాలు పంపిణీ

ఎల్లారెడ్డి, జూలై 29(ప్రుదయం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని పెద్ద హనుమాన్, సంగమేశ్వర కాలనీ చౌరస్తా వద్ద నాగుల పంచమి సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు,

మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఆవుపాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏటా పంచమి రోజున ఆవుపాలు వితరణ జరుగుతుందని అన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

జూబ్లీహిల్స్, జూలై 29(ప్రుదయం ప్రతినిధి): గచ్చిబౌలి ఐటీ కారిడార్ లో ప్రైవేట్ బస్సు ఇంజన్లో మంటలు చెలరేగిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ట్రిబుల్ ఐటీ నుండి విప్రో సర్కిల్ వైపు వెళ్తున్న ప్రైవేట్ బస్సు గోపీచంద్ అకాడమీ వద్దకు చేరుకోగానే బస్సు ఇంజన్ ముందు భాగంలో మంటలు చెలరేగినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకొని గచ్చిబౌలి పోలీసులు మంటలను ఆర్పి వేసినట్లు తెలిపారు.

# అంటువ్యాధులు నివారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి



నాగర్ కర్నూల్ జూలై 29(వుదయం ప్రతినిధి)అంటువ్యాధులు నివారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు

మంగళవారం తేదీ నాడు జిల్లా లోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అంటువ్యాధుల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారికి మరియు పర్యవేక్షణ సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల వివరాలను, ఈ సీజన్లో ఏ సమస్యలతో వస్తున్నారని అడిగారు. తదనంతరం హాజరు పట్టికను, గర్భవతుల పరీక్షల, మందుల నిలువ, ల్యాబ్లో నిర్వహించే పరీక్షల రికార్డులను తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించారు. మందుల నిల్వ గదిని మరియు ల్యాబ్ ను తనిఖీ చేశారు. గ్రామాలలో క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి పాఠశాలల్లో, స్వయం సహాయక బృందాల సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారికి సూచించారు. జ్వరం కేసులు ఎక్కువగా నమోదైన గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే చేయాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. పంచాయతీ సెక్రెటరీ సహకారంతో దోమల పెరుగుదలను అరికట్టాలని, గ్రామాలలో నీరు నిలవకుండా చేయాలని, అవసరమైన చోట ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. దోమలు పెరగకుండా ప్రతి శుక్రవారం డ్రై డే(పొడి దినం) నిర్వహించాలని, గ్రామాలలో ఇతర శాఖల సహకారం తీసుకోవాలని క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాకరణ అధికారి డాక్టర్ రవికుమార్, వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, డిపిఓ రేనయ్య, ఎం పి హెచ్ ఇ ఓ రాజేష్, హెడ్ నర్స్ ఎల్సి దాయా, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను అభివృద్ధి చేస్తే చదువులో అద్భుతాలు సాధిస్తారు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి జులై 29(వుదయం ప్రతినిధి) విద్యార్థుల్లో సృజనాత్మకతను అభివృద్ధి చేస్తే చదువులో అద్భుతాలు సాధిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం కాళేశ్వరం ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని అక్షయ భౌతిక శాస్త్రంలో న్యూటన్ సిద్ధాంతాలపై నిర్వహించిన దశావతారంపై నిర్వహించిన వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థిని అక్షయ భౌతికశాస్త్రంలో చేసిన దశావతారం ప్రదర్శన ఆకట్టుకుందని అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ లో స్థానం దక్కించుకోవడం చాలా సంతోషమని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుండి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు నిర్విరామంగా కృషి చేయాలని అన్నారు. కష్టమైన భౌతికశాస్త్రంలో 10 మంది విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మధ్యలో ఇతర అంశాలతో మిళితంగా సమాధానాలు ఇవ్వడమేకాక, శాస్త్రవేత్తల పేర్లు, చిత్రాలను గుర్తుపెట్టుకొని అద్భుతంగా వివరించిన విధానాన్ని కలెక్టర్ ప్రశంసించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని, అవకాశాలు కల్పిస్తే వారు తమ లక్ష్యాలను సాధిస్తారని తెలిపారు. విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని కృషి, పట్టుదలతో చదవాలని అపుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించగలమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల ను భవిష్యత్తు లో ఏమి అవుతారని అడుగగా లాయర్, ఐఐటీ ఇంజినీర్, డాక్టర్, ఉపాధ్యాయులు, లెక్కల ప్రొఫెసర్ అవుతామని చెప్పగా అభినందించారు. ఉన్నత స్థాయికి చేరి తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి సేవ చేసే పౌరులుగా ఎదిగి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు. ఉపాధ్యాయులు వల్ల ఏ పదవినైనా సాదించగలమని అలాంటి ఉపాధ్యాయుల వల్లనే నేను కలెక్టర్ కాగలిగానని తెలిపారు. భౌతికశాస్త్రంలో న్యూటన్ గమన నియమాలపై అక్షయ ప్రదర్శించిన దశావతారం మాదిరిగానే సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు, వారిలోని పాష్టిక మేధస్సును పదిలపరచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం కను బొమ్మలతో మహాదేవపూర్ 8వ తరగతి విద్యార్థులు చేసిన కోడింగ్ వీక్షించారు. ఈ టెక్నిక్ ద్వారా మాటలు, పాటలు లేదా సంకేత భాషల అవసరం లేకుండా కేవలం కనుబొమ్మల కదలికలతో ఒకరు రాసిన వాక్యాన్ని మరో విద్యార్థి కనుబొమల ద్వారా గ్రహించి ఖచ్చితంగా చెప్పగలగడం పట్ల అభినందించారు అనంతరం భౌతిక శాస్త్రంలో న్యూటన్ నియమాలను అవధానం చేసిన విద్యార్థిని అక్షయకు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రశంషా పత్రాన్ని, మెడల్ ను అందచేశారు. ఈ కార్యక్రమానికి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, రాష్ట్ర కోఆర్డినేటర్ సిద్ధం అరుణ్ కుమార్ వ్యవహరించారు హెచ్ఎం రాజేందర్, పిఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, తహసీల్దార్ రామారావు, ఎంఈఓ ప్రకాష్ బాబు, ఉపాధ్యాయుడు మడక మధు తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల గ్రీన్ గ్రో పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



చిట్యాల జులై 29(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రో పాఠశాలలో తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పోతరాజులు , దుర్గామాత, ఎల్లమ్మ రూపంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా దుస్తులు ధరించి బోనాలు ఎత్తి అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో మాత్రమే జరుపుకునే బోనాల పండుగ ప్రకృతిని దేవతలుగా మలుచుకొని పూజిస్తామని. బోనం అంటే భోజనం అని ఇందులో రోగ నిరోధ శక్తిని పెంచే పాలు, పెరుగు, బెల్లం, పసుపు , ఉపయోగించి బోనం తయారుచేసి గ్రామదేవతలకు నైవేద్యంగా సమర్పిస్తామని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలా గోవర్ధన్, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వివాహిత మృతి

మంచిర్యాల, జూలై 29(వుదయం ప్రతినిధి): లక్షేటిపేట మండలంలోని అంకతిపల్లి గ్రామానికి చెందిన మౌనిక (29) వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఎనిమిదేళ్ల క్రితం వివాహం అయినా ఆమె గత రెండు నెలల నుంచి తల్లి గారి ఇంటి వద్ద ఉంటుంది. ఈ నెల 24న ఇంటి ఆవరణలో పురుగుల మందు తాగింది. మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్, అక్కడి నుంచి హైదరాబాద్ కు తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది.

# జీవితంపై విరక్తితో యువకుడు ఆత్మహత్య

చెన్నూరు, జూలై 29(వుదయం ప్రతినిధి): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద గుర్తు తెలియని పురుగుల మందు తాగి బూసినేని బాలకృష్ణ (26) ఆత్మహత్యకు పాల్పడినట్లు ఏఎస్ఐ వెంకన్న గౌడ్ మంగళవారం తెలిపారు. సిర్పూర్ మండలానికి చెందిన బాలకృష్ణ డిగ్రీ పూర్తి చేసి పని లేకుండా ఇంటి వద్ద ఉంటున్నాడు. ఈ క్రమంలో పని చూసుకునేందుకు హైదరాబాద్ వెళ్తానని చెప్పి ఈనెల 26న పురుగుల మందు సేవించాడు. వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలి

సిర్పూర్, జూలై 29(వుదయం ప్రతినిధి): బెజ్జూర్ మండలానికి 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ ను కోరారు. మంగళవారం కాగజ్‌నగర్ కు వచ్చిన కమీషనర్ నూ ఎమ్మెల్యే కలిశారు. 2015లో ఆస్పత్రి మంజూరైనప్పటికీ అది శిలాఫలాకానికే పరిమితమైందని అన్నారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించి కొత్త ఆస్పత్రి నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఘనంగా సీతులా మాత వేడుకలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



కల్వకుర్తి జూలై 29 (వు దయం ప్రతినిధి) నియోజకవర్గ పరిధిలోని ఆమనగల్ మండలం మేడిగడ్డ తాండలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సీత్లా మాత వేడుకలలో కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజి సింగ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని రుమాలతో ధరింపజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో గిరిజన నాయకులు మరియు నాయకులు సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ



నారాయణపేట టౌన్ జూలై 29(వుదయం ప్రతినిధి) నారాయణపేట మక్తల్ కోడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. నారాయణ పేట మండలం పేరప్పళ్ళ గ్రామంలో భూ నిర్వాసిత రైతులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం భూసేకరణ చేస్తున్న ప్రభుత్వ అధికార యంత్రాంగం రైతులతో బలవంతంగా ప్రలోభాలకు గురిచేస్తూ మాయ మాటలు చెప్పి భూసేకరణ చేయవద్దని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతులు మాట్లాడుతూ ప్రాజెక్టు కోసం మేము భూములు ఇవ్వడం సంతోషమే కానీ మాకు సరైన పరిహారం అందడం లేదని భూములను సేకరించడంలో రెవెన్యూ అధికారులు గ్రామాల్లో చేసిన సర్వే తప్పులతడకగా ఉందని భూవిస్తీర్ణ వివరాలు సరిగ్గా సేకరించడం లేదని ఎకరాకు 14 లక్షల రూపాయలు నష్టపరిహారం కేటాయించడం ఎంతవరకు సమంజసం అని బహిరంగ మార్కెట్లో ఎకరాకు 40 లక్షల విలువ ఉందని తర తరాలుగా సాగు చేసుకుంటున్నా భూమిని మేము కోల్పోతే మా జీవనాధారం కష్టమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నారాయణపేట జిల్లా నాయకులు దాసరి చెన్నయ్య, నాగరాజు, సంతోష్, వెంకటేష్, నరసింహ, వెంకటయ్య, హనుమంతు,ఆశప్ప, రాములు, పేరపల్ల గ్రామ భూనిర్వాసితుల సంఘం నాయకులు ఆంజనేయులు,రాము,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గాయపడ్డ క్రీడాకారున్ని పరామర్శించిన సోదా రామకృష్ణ.



పరకాల జులై 29 (వుదయం ప్రతినిధి) ప్రమాదవశస్తు గాయపడి హాస్పటల్ లో చికిత్స పొందుతున్న జాతీయ క్రీడాకారుడు శశాంక్ ని పరామర్శించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ. పరకాల మున్సిపాలిటీ జవాన్ సూదమల్ల కిషోర్ కుమారుడు జాతీయ క్రీడాకారుడు సూదమల్ల శశాంక్ ప్రమాదవశాత్తు టూవీలర్ నుండి కింద పడిపోగా తలకు బలమైన గాయాలైనందున హన్మకొండలోని అజర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న శశాంక్ ని పరామర్శించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ.

# బంగారు మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి జూలై 29 (వు దయం ప్రతినిధి) నియోజకవర్గ పరిధిలోని మార్చాలా గ్రామంలో నిర్వహిస్తున్న బంగారు మైసమ్మ అమ్మవారి ఉత్సవాల లో మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు పాడిపంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గోలి శ్రీనివాస్ రెడ్డిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో నాయకులు విజయ్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, తో పాటు పలువురు పాల్గొన్నారు

# ఆంక్షలు ఎత్తివేయాలంటూ తహసిల్దార్ కు వినతి



జన్నారం, జూలై 29(వుదయం విలేకరి) ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కవ్వాల్ టైగర్ జోన్ లోని ఆంక్షలు ఎత్తివేయాలని జన్నారం మండల అభివృద్ధి కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. టైగర్ జోన్ లోని ఆంక్షల వలన మండల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందంటూ మంగళవారం వారు జన్నారం పట్టణంలోని స్థానిక బస్టాండ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా మహిళా సంఘం అధ్యక్షురాలు పోతు విజయశంకర్ మాట్లాడుతూ అటవీ ఆంక్షలతో కుల వృత్తులకు నష్టం కలిగి ప్రజలకు ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీరాముల కొండయ్య, కోకన్వీనర్ కోడూరు చంద్రయ్య, సిపిఎం మండల కార్యదర్శి కనికరపు అశోక్, అభివృద్ధి కమిటీ, సిపిఎం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పరకాల ఏఎంసి చైర్మన్ ని శాలువాతో సత్కరించిన పాలకమండలి సభ్యులు.



పరకాల జులై 29 (వుదయం ప్రతినిధి): ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీల జిల్లా ఫోరం అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన o/ సందర్భంగా మంగళవారం రోజున పరకాల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పాలక మండలి సభ్యులు ఘనంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ (బుజ్జన్న) డైరెక్టర్స్ దాసరి బిక్షపతి, భోగం కమల, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి, శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజిరెడ్డి, బుడిమే రాజయ్య, ఎండి రంజాన్, గాదే విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వాహనాలను అనుమతించాలి



జన్నారం, జూలై 29(వుదయం విలేకరి) జన్నారం మండలం మీదుగా భారీ వాహనాలు అనుమతించాలని కోరుతూ సామాజిక కార్యకర్త భూమాచారి, బద్రి నాయక్ చేస్తున్న రిలే నిరాహారదీక్ష మంగళవారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షా శిబిరానికి జన్నారం మండలం హమాలీ సంఘ నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వాహనాలను జన్నారం మండలం మీదుగా అనుమతించకపోవడంతో పనులు దొరకక నష్టపోతున్నామని,తమ కుటుంబాలు ఆర్థికంగా కృంగిపోతున్నాయంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# శాతవాహన యూనివర్సిటీలో నాగేంద్రుడికి పూజలు

కరీంనగర్, జూలై 29(వుదయం ప్రతినిధి): నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలోని నాగేంద్రుని పుట్టకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాదిగా తరలివస్తున్న మహిళలు క్యూ లైన్లో వరుస క్రమంలో నాగేశ్వరున్ని దర్శించుకున్నారు. పాలు పోసి పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పచ్చని ప్రకృతిలో నెలకొని ఉన్న నాగమ్మను దర్శించుకోవడం ఆనందంగా ఉందని భక్తులు తెలిపారు.

# పెంచికల్ పేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల సందర్శించిన ఎమ్మెల్యే

ఆసిఫాబాద్, జూలై 29(వుదయం ప్రతినిధి): కొమురంభీం ఆసిఫాబాద్‌జిల్లాలో ఉత్తమ పీఎం శ్రీ పాఠశాలగా ఎంపికైన పెంచికల్ పేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను మంగళవారం సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు సందర్శించారు. అభినందించారు. రూ. 18 లక్షలు కేంద్రం మంజూరు చేయగా, అదనంగా రూ. 15 లక్షలు పొందనున్నట్టు తెలిపారు. విద్యార్థులకు పాఠం చెబుతూ చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.

# నవోదయలో 9, 11వ తరగతులకు దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి, జూలై 29(వుదయం ప్రతినిధి): చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి 9, 11వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ మంగతాయారు మంగళవారం తెలిపారు. ఆసక్తిగలవారు విద్యార్థులు సెప్టెంబర్ 23లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష 07-02-2026న ఉంటుందని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పులులను సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలి:ఎఫ్డిఓ కే.శివకుమార్



ఖానాపూర్, జూలై 29(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం, పులులను సంరక్షిస్తే పర్యావరణం దానంతట అదే వృద్ధి చెందుతుందని ఖానాపూర్ ఫారెస్ట్ డివిజన్ అధికారి కే.శివకుమార్ అన్నారు.అంతర్జాతీయ పులుల సంరక్షణ దినోత్సవం ను పురస్కరించుకొని మంగళవారం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అడవిలో వన్యప్రాణుల సమతుల్యం పులులతోనే సాధ్యమవుతుందన్నారు.ప్రకృతి వైపరీత్యాలు సమతుల్యత లోపించడంతోనే జరుగుతున్నాయన్నారు.అనంతరం వ్యాసరచన,ఉపన్యాస,చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు దీక్షిత,కౌశిక్,అభినయ్, హిమనీ, అన్విక్ష, చారి,నందిని,మహేశ్వరి, శివ లకు బహుమతి ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు రత్నయ్య, సదాశివుడు,నవీన్,ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు,కుర్ర శేఖర్,తొంటి శంకర్, వెన్నం అంజయ్య,షేక్ ఇమ్రాన్ లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు

**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**

రాయపర్తి జులై 29 (వుదయం ప్రతినిధి ): మండలం కాట్రపల్లి గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తపల్లి సోమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, తాజా మాజీ సర్పంచ్



బోనగిరి ఎల్లయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వార్, పార్టీ ముఖ్య నాయకులు గుమ్మడిరాజ్ శ్రీనివాస్, కత్తి సోమన్న, రాంపల్లి రాజాలు, చెన్నబోయిన యాకయ్య, బూడిద శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## దామరచర్ల గ్రామంలో ఆరోగ్య శిభిరం

చంద్రుగొండ జులై 29 : (వుదయం ప్రతినిధి)చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామం లో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ ప్రియాంక. ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేయడం జరిగినది. డ్రై డే కార్యక్రమాల లో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిలోని పాత్రలలో వాడని తొట్లలో పగిలిన గిన్నెలో కొబ్బరి చిప్పలు వంటి వాటిలో నీరు నిల్వ లేకుండా తొలగించుకోవాలని తెలియజేయడమైనది. గుర్తించిన జ్వరం కేసులకు అవసరమైన రక్త పరీక్షలు చేయించి ముఖ్యంగా ప్లేట్లెట్ కౌంట్ ఇక్కడే ఆరోగ్య కేంద్రంలోని అందుబాటులో ఉన్నదని ,ఎవరు రక్తపరీక్షల కొరకు ప్రైవేటు ల్యాబ్ లకు వెళ్ళవద్దని అవసరమైన అన్ని రకాల రక్త పరీక్షలకు మనకు అందుబాటులో ఉన్నాయని తెలియ చేసినారు అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారుఎర్రగుంట ఆరోగ్య కేంద్రం నందు గర్భిణీ స్త్రీలకు ఉచిత పరీక్షలు చేసి సాధారణ కాన్పులు చేస్తారని ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం అలాగే ప్రతి గురువారం అమ్మ కోసం ఆరోగ్య కార్యక్రమాలు



నిర్వహిస్తామని మహిళలు అందరు రొమ్ము కాన్సర్, గర్భాశయ ముక్క ద్వారా క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు మధుమేహం, రక్తపోటు మందులు వాడేవారు ప్రతి నెల క్రమం తప్పకుండా ఆరోగ్య పరిక్షలు చేయించుకోవాలని అలాగే మందులు క్రమం తప్పకుండా వాడుకోవాలని తెలియజేశారు ప్రతి బుధవారం శనివారం ప్రతి గ్రామంలో పిల్లలకు గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం జరుగుతున్నందున అర్హులు తప్పకుండా వ్యాక్సిన్ చేయించుకోగలరు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సేవలో భాగంగా అన్ని రకాల రక్త పరీక్షలు %బానజ% ఎర్రగుంట నందు చేస్తారని తెలియచేసారు

ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, హారిక ఆరోగ్య కార్యకర్త భవాని,రామదాసు, ఆశా కార్యకర్తలు వెంకటలక్ష్మి,పాల్గొన్నారు...

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన డిఆర్డిఏ పిడి



రాయపర్తి జూలై 29( వుదయం ప్రతినిధి):మండలంలోని బురాహన్ పెల్లి, కాట్రపల్లి కొండూరుగ్రామాలలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం లో వాటర్ షెడ్ పశువుల పాక, పామ్ పౌండ్ , ప్లాంటేషన్ చేపట్టిన పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కౌసల్యాదేవి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి కిషన్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ప్లాంటేషన్ మేనేజర్ రమేష్ ,ఈ సి ప్రవీణ్ టి ఏ లు కిషన్ రెడ్డి సందీప్ మరియు క్షేత్ర సహాయకులు పంచాయతీ కార్యదర్శులు ఇల్లందుల అంబేద్కర్, రాజు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ కేంద్రీయ విద్యాలయంలో మాక్ పార్లమెంటు

**విద్యార్థులే పార్లమెంటు సభ్యులుగా పాత్ర**
**పాలకపక్షం, ప్రతిపక్షాల వాదనలు**
**ఆకట్టుకున్న విద్యార్థుల ప్రతిభ**
**విద్యార్థులను, సోషల్ టీచర్ యాసిన్ ను అభినందించిన విద్యాలయ ఇంచార్జీ ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్**

మహబూబాబాద్ జిల్లా/( వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మంగళవారం కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులచే మాక్ పార్లమెంటు సభను నిర్వహించారు. విద్యార్థులే పార్లమెంటు సభ్యులు గా వ్యవహరించి పాలక, ప్రతిపక్షాల పాత్రను పోషించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల విద్యార్థులు సాత్విక,సంజూత,తేజస్,అభినవ్,తౌసిఫ్,రిచిస్,నమన్, జాహ్నవి లు దేశంలోని సమస్యలను లేవనెత్తారు.విద్యా సమస్యలను, స్పోర్ట్స్, వ్యవసాయం, దేశ రక్షణ, ఆరోగ్యం, మహిళా సాధికారత, ఆరోగ్యం,వంటి తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కి తెచ్చారు.

తదుపరి స్పీకర్ వ్యవహరించిన అక్షిత్ పాలక పక్షం వారికి , వారికి సంబంధించిన మంత్రులకు మాట్లాడవలసిందిగా స్పీకర్ కోరారు. పాలక పక్షం సభ్యులు సమర్థవంతంగా సమాధానం ఇస్తూ...అందరిని ఆశ్చర్యపరిచారు. ప్రధాన మంత్రి గా భవ్యశ్రీ, కేంద్ర ఆర్థిక మంత్రిగా సాత్విక్, మహిళా సాధికారిక మంత్రిగా



వర్షిత, వ్యవసాయ శాఖ మంత్రిగా విరించి మౌర్య హెూమ్ మంత్రిగా ప్రణీత, విద్యాశాఖ మంత్రిగా అన్వేష్ పాత్రను పోషించారు.

అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, చదువుతోపాటు, పలు సామాజిక కార్యక్రమాల్లో ముందుండాలని కోరారు. భారత పార్లమెంటు వ్యవస్థను చక్కగా వివరించిన విద్యార్థులను, సోషల్ స్టడీస్ టిచర్ యాసిన్ ను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం పలుకుదాం.....

**బిజెపి మండల అధ్యక్షుడు జుబ్బుర రమేష్ ...**

అన్నపురెడ్డిపల్లి,జూలై 29,( వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర నూతన బిజెపి అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత తొలిసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వస్తున్న సందర్భంగా అధ్యక్షుడికి స్వాగతం పలకటం కోసం, అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బుగూడెం నుండి బీజేపీ నాయకులు మొగిలి రామకృష్ణ,బన్నే శ్రీను నాయకత్వంలో బిజెపి కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో ర్యాలీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ రాష్ట్రంలో అధికారం కైవసం చేసుకునే దిశగా ముందుకు వెళుతుందని,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు అధ్యక్షతన తాము రెట్టించిన ఉత్సాహంతో కలిసికట్టుగా పనిచేస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ శ్రేణులు,నాయకులు, అభిమానులు పాల్గొన్నారు...

## వుదయం విలేకరితో పాటు పలువురిని పరామర్శించిన వంటేరు ప్రతాప్ రెడ్డి

కొండపాక జూలై 29(వుదయం ప్రతినిధి): ఇటీవల ప్రమాదంలో గాయపడిన గజ్వేల్ నియోజకవర్గ విలేఖరి సావిలి పురుషోత్తం పటేల్ తో పాటు వెలికట్ట మాజీ సర్పంచ్ అమ్ముల రమేష్ వాళ్ల భార్య అనారోగ్య కారణాలతో బాధపడుతున్న సందర్భంగా వారిఇళ్ళకి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, రైతుబంధు సమితి మాజీ కోఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య, గీత కార్మిక నాయకుడు అంబటి బాలచందర్ గౌడ్ ఆధ్వర్యంలో వెళ్లి మంగళవారం రోజు పరామర్శించారు ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి. అనంతరం బీఆరెస్ పార్టీకి చెందిన కొంద్ర రవీందర్, తిమ్మారెడ్డిపల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు కసిరెడ్డి మహిపాల్ రెడ్డి తో పాటు మర్పడిగా గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పార్టీ కార్యకర్త మహమ్మద్ ముస్తఫా తో పాటు రోడ్డు ప్రమాదంలో కొండు బాలకిషన్ కుటుంబాలను పరామర్శిస్తూ ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి



సందర్భంలోనైనా ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందని తెలియజేశారు వంటేరు ప్రతాప్ రెడ్డి.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏమన్న రాజిరెడ్డి, రవీందర్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కోడెల మల్లేశం యాదవ్, మాజీ సర్పంచులు అమ్ముల రమేష్ బాబు, మల్లికార్జున్, పెరుగు అంజయ్య, పెరుగు స్వామి, లింగం గౌడ్, విద్యార్థి విభాగం మండల కన్వీనర్ ఎర్రోళ్ల భాస్కర్, వరుణ్ గౌడ్, చిక్కుడు బాను, గాదగోని రాకేష్, శేఖర్, కోడెల రవి పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాలలో శిబిరాలు ఏర్పాటు చేయాలి.

**వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం.**
**ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ.**



భూపాలపల్లి జూలై 29(వుదయం ప్రతినిధి): గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ .జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఇటీవల కురిసిన వర్షాలకు కొత్త నీరు వాగుల్లోకి, బావి ల్లోకి వచ్చి చేరిందని, ఈ నీటిని తాగడం మూలంగా జ్వరాలు, వాంతులు, విరేచనాలతో ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని,ఇప్పటికే గ్రామాల్లోకొంతమంది వ్యాధులు బారిన పడ్డారని, గ్రామంలోని అందరికి సంక్రమించకముందే వ్యాధులు పైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కోరారు..ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ,నియోజకవర్గ ఇంచార్జి శిలపాక హరీష్ మాదిగ, మలహార్ మండల అధ్యక్షులు మంత్రి రాజబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు..

## హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే జారె

**అత్యవసర సర్జరీ కోసం 80,000/- రూ ఎల్ఓసి మంజూరు**

దమ్మపేట, జూలై 29(వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ ను సందర్శించి దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన పాలడుగుల శిరోమణి గారికి అత్యవసర శస్త్రచికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్‌లో ఉచిత వైద్యం పొందేలా చర్యలు చేపట్టడం జరిగింది దీనిలో



భాగంగా 80 వేల విలువైన ఎల్ఓసి చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు అనంతరం అదే ఆసుపత్రి లో ట్రీట్మెంట్ పొందుతున్న చంద్రుగొండ మండల కేంద్రానికి చెందిన కుక్కముడి కౌసల్య గారు తిప్పనపల్లి గ్రామానికి చెందిన రాజబోయిన అలివేలు గారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు మెరుగైన వైద్యం అందజేయాలని సంబంధిత డాక్టర్లకు సూచించారు

## గేమ్ చెంజర్స్ గా సన్న బియ్యం నూతన రేషన్ కార్డులు వర్ణన రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట హుజూర్నగర్ జూలై 29(వుదయం)పేదవారికి కడుపు నింపి ఆహార భద్రత కల్పించే సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు పంపిణి కార్యక్రమాన్ని మించిన సంక్షేమ పథకాలు భారత దేశ చరిత్రలో లేవని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణం కౌండిన్య పంక్షన్ హాల్ నందు మంగళవారం హుజూర్ నగర్ నియోజకవర్గ లబ్ధిదారులకి నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ , జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలోనే హుజూర్నగర్ నుండి సన్న బియ్యం పంపిణి చేసిన ఉగాది పర్వదినం నిలిచి పోతుందని, తిరుమలగిరి నుండి నూతన రేషన్ కార్డులు పంపిణి సూర్యాపేట జిల్లా నుండి ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన రెండు పథకాలు చరిత్ర లో గేమ్ చెంజర్స్ గా నిల్చిపోతాయని అన్నారు. గతంలో 10,600 కోట్లు ఖర్చు పెట్టి 89.95 లక్షల కార్డులకి 2.80 కోట్ల మందికి దొడ్డు బియ్యం పంపిణి చేస్తే ప్రజాధనం దుర్వినియోగం అయిందని, అందుకే పేద వారి కడుపు నింపేలా 13,000 కోట్లతో 97.90 లక్షల కార్డులకి 3.10 కోట్ల మందికి కేజీ 57 రూపాయలు ఖర్చు పెట్టి ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఉచితంగా పంపిణి చేస్తున్నామనిఅన్నారు. రైతులకి సన్న వడ్లు పండించేందుకు బోనస్ 500 ఇస్తున్నామని, సన్న వడ్లు సేకరించి మిల్లింగ్ చేసి దారిద్ర్య రేఖకి దిగువన ఉన్న వారు కడుపు నిండా తినేలా రాజకీయాలకి అతీతంగా నూతన కార్డులు,సన్న బియ్యం పంపిణి చేస్తున్నామని తెలిపారు.చింతలపాలెం మండలంలో గతంలో 12,000 కార్డులుంటే 1116 కొత్తగా ఇచ్చామని, గరిడేపల్లి మండలంలో 2446,హుజూర్నగర్ లో 2300, మట్టంపల్లి మండలంలో 1400,మేళ్లచెర్వులో 1200,నేరేడుచర్ల లో 1700 మొత్తం 11,000 కార్డులు నూతనంగా మంజూరు చేశామని దీని ద్వారా 52,000 మందికి సన్న బియ్యం తినే హక్కు కల్పించామని తెలిపారు.గత పదేళ్లు ఒక్క కార్డు, ఇల్లులు ఇవ్వలేదని ఇందిరమ్మ రాజ్యములో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, 200 యూనిట్ల కరెంట్, ఉచిత బస్సు, ఉద్యోగాలు,ఇలాంటి మంచి సంక్షేమ పథకాలు ఇస్తున్న ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదలు ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రటరీ డి ఎస్ చౌహన్,జిల్లా ఎస్పి కే నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాసులు, డి ఎస్ ఓ మోహన్ బాబు,తహసీల్దార్ లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇషికా సంస్థపై తప్పుడు ప్రచారాలు చేస్తే సహించం

జన్నారం, జూలై 29(వుదయం విలేకరి) ఇషికా సంస్థపై తప్పుడు ప్రచారాలు చేస్తే సహించబోమని ఆ సంస్థ డైరెక్టర్ పంచెర్పుల రఘు వర్మ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థకు ఏ పాఠశాలలో భాగస్వామ్యం లేదని కేవలం కంప్యూటర్, క్లాసికల్ డాన్స్ శిక్షణ మాత్రమే అందిస్తున్నామని అన్నారు.తమ సంస్థను దెబ్బతీయాలని ఉద్దేశంతో తప్పుడు ప్రచారాలు అవాస్తవమైన ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.తమ సంస్థ యొక్క ముఖ్య లక్ష్యం గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు,యువకులకు ఉపాధి కల్పించడంతోపాటు సాంస్కృతిక పరిజ్ఞానం ద్వారా భవిష్యత్తు నిర్మాణానికై కట్టుబడి ఉందని అన్నారు.

## ఆగస్టు నెలలో 5 రోజులు సెలవులు

గద్వాల జూలై 29 (వుదయం ప్రతినిధి) వచ్చే నెలలో 5 సెలవు దినాలు రానున్నాయి. 5 ఆదివారాలతో కలుపుకొని మొత్తంగా 10 రోజులు సెలవులు ఉండే అవకాశముంది. ఆగస్టు 8న వరలక్ష్మీ వ్రతం (శుక్రవారం), ఆగస్టు 9న రక్షా బంధన్/రెండో శనివారం, 15న స్వాతంత్ర్య దినోత్సవం, 16న కృష్ణాష్టమి, 27న వినాయక చవితి కావడంతో స్కూళ్లు, కార్యాలయాలకు సెలవులు ఉండనున్నాయి.

## ప్రైవేట్ కళాశాలలో చేరి నష్టపోవద్దు

మానకొండూరు, జూలై 29(వుదయం ప్రతినిధి): చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన శశిధర్ శర్మను మండలం ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు పచ్చిమట్ల అజయ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ మండల్ నాయకులు బోయిని వంశీకృష్ణ, ప్రశాంత్ లు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని అన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు ఐడి కార్డ్ కూడా అందిస్తామని తెలిపారు.

## సూక్ష్మ పోషక పదార్థాలు పైరులకు అందిస్తేనే అధిక దిగుబడి సాధ్యం

**కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జోనల్ మేనేజర్ సంతోష్ రెడ్డి**




అలంపూర్ జూలై 29 (వుదయం ప్రతినిధి) రైతులు వేసే పంటల్లో అధిక దిగుబడి రావాలంటే సేంద్రియ, రసాయన, ఎరువులతో పాటు మెగ్నీషియం, బోరాన్ తదితర సూక్ష్మ పోషక పదార్థాలు కూడా మొక్కలకు అందించాలని అప్పుడే అధిక దిగుబడి సాధ్యమవుతుందని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జోనల్ మేనేజర్ సంతోష్ రెడ్డి ఆయన అన్నారు. మంగళవారం నాడు ఆయన స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని ఫర్టిలైజర్, పెస్టిసైడ్ దుకాణాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని సహకార సంఘాల్లో అత్యధికంగా ఫర్టిలైజర్, పురుగుల మందుల విక్రయంలో “సరసమైన ధరలకు- నాణ్యమైన సరుకులు” అందించే దృక్పథంతో అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అగ్రభాగాన ఉందని ఆయన ప్రశంసించారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు సామాన్య ప్రజలకు తక్కువ ధరలకే అది కూడా నాణ్యమైన నిత్యవసర వస్తువులను సూపర్ మార్కెట్ ద్వారా విక్రయించే నూతన ప్రక్రియ ఉమ్మడి పాలమూరు జిల్లాల్లో ఇదే మొట్ట మొదటిదని తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయిజ సొసైటీ ఇటువంటి వినూత్న కార్యక్రమాలు చేయడం వల్ల అన్నివర్గాల ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిజ సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి, జిల్లా సిఐఎల్ ఇన్చార్జి రవికుమార్, హరిప్రియ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏకగ్రాతతో చదవాలి

నారాయణఖేడ్, జూలై 29(వుదయం ప్రతినిధి): నాగల్ గిద్ద మండలంలోని మోర్గి ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని ఎస్పై కాశీపురం రామకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకోవాలి, ఉత్తమ ఫలితాలు సాధించాలని చదువుపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా వసతి గృహంలో మొక్కలు నాట్టారు. ఈ కార్యక్రమంలో నాగల్ గిద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, హాస్టల్ వార్డెన్ రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథం సాయిబాబా సొంతం

- 35 ఏళ్లుగా ఆర్టీసీలో సేవలు
- ఉత్తమ సేవలకు గుర్తింపుగా అవార్డులు
- ఆర్టీసీ బలోపేతం కోసం సిబ్బంది కృషి చేయాలి
- పాలాది సాయిబాబు సీనియర్ కండక్టర్ నాగర్ కర్నూల్
- ఈనెల 31న పదవీ విరమణ సభ



నాగర్ కర్నూల్ జూలై 29(వుదయం ప్రతినిధి) ప్రజా జీవితం ఆయన సొంతం. చిన్నతనము నుండి ఆయన ఉద్యోగ బాధ్యతలను విరమించుకునే సమయము నాటికి ఆయనలో ఎక్కడ అసహనం కనిపించదు. ఎవరు ఏ చిన్న ప్రశ్న వేసిన సానుకూలంగా సమాధానం చెబుతారు. మొహంలో ఎన్నడూ చీదరింపులు కనిపించవు. బస్టాండ్ లో ఆయన ఉంటే ప్రయాణకులకు ఒక భరోసా... ఏ బస్సు ఎప్పుడు వస్తుందో ఎక్కడ నిలబడుతుందో అన్ని వివరాలను మైక్ లో చెప్పి అరుదైన సమాచారం ఇస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే జర్నలిస్టుగా సీనియర్ కండక్టర్ పాలాది సాయిబాబు తన ఉద్యోగ బాధ్యతను నిర్వహించారు. సాయిబాబు నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం గౌరారం సొంత గ్రామం. ప్రజా కవి ప్రముఖ వాగ్గేయకారుడు గోరటి వెంకన్న ది సైతం అదే గ్రామం కావడం విశేషం. ఆగస్టు 8.1965లో ఆయన అమ్మ సుగుణమ్మ నాన్న వాసుదేవయ్య లకు జన్మించారు. ఇతనికి తోబుట్టువులు ఒక అన్న ఒక అక్క ఉన్నారు. భార్య కళ్యాణి వీరికి ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. వీరంతా ఉద్యోగాలు చేస్తూ స్థిరపడి ఉన్నారు. 9 వ తరగతి వరకు కల్వకుర్తి మండలం రఘుపతిపేటలో చదివిన సాయిబాబు ప్రత్యేక పరిస్థితులలో పదవ తరగతికి తెలకపల్లిలో చదివారు. ఐటిఐ మహబూబ్నగర్లో పూర్తి చేశారు. ఆర్టీసీ కండక్టర్గా మొదటి అపాయింట్మెంట్ 1991లో పరిగి డిపో లో చేరారు. ఆ తర్వాత ఉద్యోగ విరమణ వరకు నాగర్ కర్నూల్ లోనే విధులు నిర్వహించారంటే ఆయన ఉద్యోగ నిబద్ధతకు నిదర్శనం అని చెప్పవచ్చు. ఉద్యోగంలో చేరిన నాటి నుండి చివరిదాకా ఏ ఒక్క కేసు ఆయనపై నమోదు కాలేదు. యాజమాన్యాల చేత బెస్ట్ ఉద్యోగ అవార్డుల సైతం తీసుకున్నారు. ఈయన సేవల పట్ల పై అధికారుల మెప్పును పొందారు. వివాద రహితుడిగా మృదు స్వభావిగా ఆయన మొహంలో ఎప్పుడు చిరునవ్వు కనిపిస్తుంది. విద్యార్థి దశలో వామపక్ష భావజాల విధానాలు గలిగిన భారత విద్యార్థి ఫెడరేషన్ లో పనిచేశారు. ఈ క్రమంలో విద్యార్థి సమస్యలపై ప్రభుత్వంతో తలపడ్డారు. గోరటి వెంకన్న మరో ఆర్టిసి ఉద్యోగి అయిన కే బిక్షపతి గౌడ్ బాల్రెడ్డి, నవతెలంగాణ సీనియర్ జర్నలిస్టు ఎ.పరిపూర్ణం ఈయన సమకాలీకులు. సామాజిక కార్యక్రమాలు సైతం నిర్వహించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడిగా 2007లో బాధ్య తులు చేపట్టి నాగర్ కర్నూల్ నాయినోని పల్లి గౌరారం జగన్నాథపురం వంటి గ్రామాలలో బస్సు సెంటర్లు నిర్మించారు. అదే సమయంలో బెస్ట్ స్టేట్ ప్రెసిడెంట్ గా నాకు గుర్తింపు వచ్చింది. తెలంగాణ సాయుధ పోరాటం భారతదేశ స్వతంత్ర సంగ్రామం తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నాయకులు అంటే నేను ఇష్టపడతాను. భారత ప్రధాని మోడీ నిర్వహిస్తున్న పనులు సైతం సాహసోపేతమైనవే. తెలుపు రంగు బట్టలు వేసుకొని తిరగాలంటే బాగా ఇష్టపడతారు. తెల్ల బట్ట లాంటి మనసు కూడా ఆయన సొంతం కావడం విశేషం. ప్రముఖ రిపోర్టరు గ రమేష్ పాలాది సాయిబాబాకు మేనల్లుడు. సాయిబాబా గురించి మా మామ దేవుడు మాకు తండ్రి లాంటివాడు ఆయన లేకుంటే మేము లేము అని బహటంగా అనేకసార్లు చెప్పడం మేము విన్నాము. ఈ ఒక్క మాట చాలు ఆయన నిష్కల్మషమైన జీవితానికి నిదర్శనం అని చెప్పడానికి. విద్యార్థి దశలో కబడ్డీ వాలీబాల్ బాగా ఆడే వాళ్ళు. పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రలో అనే పాట తరచుగా వినేవారు. పుస్తకం భగవద్గీత ప్రాంతం శ్రీశైలం శబరిమలై వెళ్తుంటారు. విప్లవ కవి ఆర్ నారాయణమూర్తి పాడిన పాటలు వింటుంటారు. ఆర్టీసీ రంగం వారిలో పనిచేస్తున్న సిబ్బందికి మీరు ఇచ్చే సూచనలు ఏమిటి అని వుదయం ప్రతినిధి అడగగా ఆర్టీసీ బలోపేతానికి ప్రతి సిబ్బంది కృషి చేయాలి. బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంటాడు. ఆర్టీసీ ఆస్తి అంతా ప్రజలదిగా భావించి ప్రజలు ఆస్తిని కాపాడుకునే విధంగా కంకణ బద్ధులై ఉండాలి. సిబ్బంది సైతం ఆర్టీసీని దినదిన ప్రవర్తమానం అయ్యేలా చూసుకోవాలని నా అభిలాష. ఈనెల 31న నేను పదవి విరమణ చేస్తున్నానని నా కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు సహచరులు ఆర్టీసీ సిబ్బంది మీడియా ప్రతి ఒక్కరు వచ్చి నా శేష జీవితం ఆరోగ్యంగా ఉండాలని దీవించాలని కోరారు.

# కొత్తూరు గ్రామ పార్టీ అధ్యక్షుడిగా సంపత్ కుమార్.



ఖానాపురం జూలై 29(వుదయం ప్రతినిధి): కొత్తూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఆరే సంపత్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి తెలిపారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు, గౌరవ అధ్యక్షుడు జాటోత్ నరసింహనాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరె సంపత్ కుమార్, ఉపాధ్యక్షుడు అజ్మీర రాజు, ప్రధాన కార్యదర్శి నాంచారి కుమారస్వామి, సహాయ కార్యదర్శిలు మహంకాళి నరేష్, మద్దూరి మొగిలి, బోళ్ల బిక్షపతి, కోశాధికారి గడ్డం మల్లేష్, కార్యవర్గ సభ్యులు జాటోత్ బాలు, బాల్గు లక్ష్మణ్, పట్టాపురపు శ్రీనివాస్, మేకల ఐలయ్య, అంగోతు రాజు, ఎండి అంకుషావలి, మజ్జిగ రమేష్, శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవినేని వేణుగోపాలరావు, కోరే రాములు, వల్లే రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ రెండవసారి గ్రామ పార్టీ అధ్యక్షుడు కుమార్.



ఖానాపురం జూలై 29(వుదయం ప్రతినిధి): మండలంలోని రంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండవసారి పిండి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి తెలిపారు.

అనంతరం కమిటీని ఎన్నుకున్నారు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిండి కుమార్, ఉపాధ్యక్షులు కత్తి బాబు, ఎర్రబెల్లి బలరాం, ప్రధాన కార్యదర్శి గూగుల్ నరేష్, కార్యదర్శి రాజారామ్ వేణు, సహాయ కార్యదర్శులు ఇటుకూరి బాలకృష్ణ, లింగాల యాకయ్య, కోశాధికారి పులి చిన్నవీరయ్య, గౌరవ అధ్యక్షులు గాడుదుల జగ్గయ్య, కందుల ఉపేందర్, కార్యవర్గ సభ్యులు ఎండి యాకుబాలి, వేల్పుల చిన్నరాజాలు, భూక్య బద్రి, మదూరి శ్రీనులను ఏకగ్రీవంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

# పాలకుల విధానాలతో దివాలా తీస్తున్న రైతాంగం.

## రైతాంగ ఉద్యమాలకు ఆదర్శం కామ్రేడ్ ఓంకార్
## రైతుల వ్యవసాయ రక్షణకు ఉద్యమాలే శరణ్యం.
### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట జూలై 29(వుదయం ప్రతినిధి): నర్సంపేట ప్రభుత్వాల విధానాలతో వాస్తవ సాగుదారులైన రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండిన పంటకు కనీస మద్దతు ధర రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వ్యవసాయాన్ని వీడి కూలీలుగా కార్మికులుగా మారుతున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రైతుల వ్యవసాయ రక్షణకు బలమైన ఉద్యమాలే ఏకైక శరణ్యమని ఆ దిశలో రాజకీయాల కతీతంగా రైతాంగాన్ని ఐక్యపరచాలని పిలుపునిచ్చారు. ఈరోజు అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రైతాంగ ఉద్యమాలు ఓంకార్ పాత్ర అనే అంశంపై నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తన జీవితాన్ని తాడిత పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగం చేశారని, దున్నేవాడికే భూమి కావాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1 లక్ష 67 వేల ఎకరాల భూములను పేదలకు దక్కేలా కృషి చేశారని, ఆదివాసి గిరిజనులకు 1/70, పిసా చట్టాలను, రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ ను తూచా తప్పకుండా అమలు చేయాలని పోడు రైతులందరికీ హక్కులు కల్పించాలని, తునికాకు గిట్టుబాటు రేట్లు ఇవ్వాలని అనేక నిర్బంధాలను తట్టుకొని భూస్వాములకు పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అనేక విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని నర్సంపేట నుంచి అసెంబ్లీకి శాసనసభ్యుడిగా ఐదు దఫాలుగా తిరుగులేని మెజారిటీతో ఎన్నికై చట్టసభలను కష్టజీవుల సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకగా అసెంబ్లీ టైగర్ గా నిలిచాడని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు ఆదర్శాల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను విధానాలను నిరసిస్తూ పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టాన్ని పోడు భూములకు అటవీ హక్కులను సాధించుకునేందుకు మార్కెట్ దోపిడిని నివారించేందుకు రాజకీయాలకతీతంగా రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకుడు అక్కపెల్లి రమేష్, ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, గ్రామ కార్యదర్శి అనుమాల రమేష్, న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఆకుల వెంకటస్వామి, కాంగ్రెస్ గ్రామ కార్యదర్శి కొత్తకొండ శ్యామ్, నాయకులు కొండం వీరేంద్ర స్వామి, బిఆర్ఎస్ మండల నాయకులు కడారి కుమారస్వామి, గ్రామ అధ్యక్షులు పెసరు సాంబ రాజ్యం బిఆర్పి నాయకులు బుర్రి సాగర్ తనుగుల శ్రీకాంత్ ఆదివాసి సంఘ నాయకులు ఆకుల కుమార్ మాజీ సర్పంచులు మొలుగూరి చంద్రమౌళి కర్నే సాంబయ్య పార్టీ నాయకులు కేశెట్టి పెద్ద సాంబయ్య ఆకుల రాజేందర్ కొప్పుల సమ్మక్క వక్కల రాజమౌళి సూరయ్య గుర్రం రవి శనిగరపు జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరకాల ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పరకాల జులై 29 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలో ఫర్టిలైజర్ షాపులను పరకాల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్. పరకాల పట్టణంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహొత్సవం కార్యక్రమంలో పాల్గొని అనంతరం పరకాల పట్టణంలోని ఫర్టిలైజర్ షాపులను, మాదారం పిఎసిఎస్ సొసైటీని ఆకస్మికంగా తనిఖీ చేసిన పలు షాపులలో స్టాక్ రిజిస్టర్ల ను క్షుణ్ణంగా పరిశీలిస్తు తనిఖీ నిర్వహించిన కలెక్టర్ స్నేహ శబరిష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు యూరియా కొరత లేకుండా అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులను ఇబ్బంది పెట్టకుండా ఎరువులను ఎమ్మార్పీ రేట్లకే అమ్మకాలు చేయాలని షాప్ ఆవరణలో స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి సరుకుల నిలువలు వాటి ధరల పట్టికను రైతులకు కనబడే విధంగా ఏర్పాటు చేయాలని రైతులు ఆధార్ కార్డు ఆధారంగా ఎరువులను పొందాలని తెలిపారు. పరకాల లో ఎరువుల కొరత లేదనే విధంగా రైతులకు అందుబాటులో ఉండే విదంగా వ్యవసాయ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పరకాల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ దామెర ఏవో రాకేష్ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

### ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



హైదరాబాద్,జూలై 29(వుదయం పతినిధి): అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు మంగళవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్మున్సిపాలిటీ పరిధిలో ని 15 వా వార్డ్ కి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల పథక లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు పేద ప్రజల సమస్యలను పట్టించుకోలేదని ఈ ప్రజా పాలనలో పేద ప్రజల సమస్యలే పరిష్కారం దిశగా ముందుకు వెళుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజలకు ఇల్లా పట్టాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇల్లు నిర్మించిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లలోనే మీ ఆహ్వానం మేరకు మన ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యంతో మీ ఇంట్లోనే భోజనం చేసి వస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు, బాబా, యోబు, శ్రీనివాసులు, నాయకులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు తక్షణమే విడుదల చేయాలి



గద్వాల జూలై 29 (వుదయం ప్రతినిధి) పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పి డి ఎస్ యు జార్జిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన జార్జిరెడ్డి జనరల్ బాడి సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తి అవుతున్నా కానీ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను మాత్రం విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేద వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపకరించే స్కాలర్షిప్ బకాయిలను, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవెట్ విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్లాలంటే ముందస్తు ఫీజులు చెల్లించాల్సిన దుస్థితి ప్రజా పాలనలో నెలకొనడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోవైపు కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేశ విద్యారంగం కార్పోరేట్ మయం అవుతుందని ధ్వజమెత్తారు. విద్యా సంస్థల్లో అశాస్త్రీయ భావాలను పెంచే ఆలోచన వేగవంతం చేశారని మండి పడ్డారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, విద్యార్థి హక్కుల రక్షణకి జార్జిరెడ్డి రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు. గద్వాల్ జనరల్ బాడి సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శి సురేందర్ లతో పాటుగా ఉపాధ్యక్షులుగా ఎ.రాజు, తిరుమలేశ్, రాకేష్, సహాయ కార్యదర్శులుగా మనోజ్, మహేంద్ర, మల్లిఖార్జున్, కోశాధికారిగా లక్ష్మీనారాయణలతో పాటు సభ్యులుగా మొత్తం 25 మందితో కమిటీ ఎన్నుకున్నారు. నూతన కమిటీతో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమంత్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సురేష్, పవన్, వరుణ్, అఖిల్, తరుణ్, అరవింద్, రఘు, వైష్ణవి, కౌసల్య, ఇందు, నందిని, మౌనిక, సాయికుమార్, రాహుల్, శివ, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు సౌండ్ సిస్టమ్ విరాళం



ధర్మపురి జులై29(వుదయం విలేకరి) ధర్మపురి వాస్తవ్యులు,బొంబాయి లో ఉంటున్న మధు మహదేవ్ తన తల్లిదండ్రులు కీ.శే.మధు. కాశమ్మ, సాంబయ్య ఘనాపాటి జ్ఞాపకార్థం 20 వేల రూపాయల విలువ గల అత్యాధునిక సౌండ్ సిస్టమ్ ను ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విరాళంగా అందజేశారు. వీరు చదువుకున్న పాఠశాలపై మమకారంతో ఈ విరాళం అందిస్తున్నట్లు మహదేవ్ తెలిపారు. గతంలో కూడా వీరు పాఠశాల రక్షణ నిమిత్తం 20 వేల రూపాయలతో ఇనుప తలుపుల ను తయారు చేయించారు. మధు మహదేవ్ కు, వారి కుటుంబ సభ్యులకు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పెండ్యాల మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కాసర్ల నరసింహ మూర్తి, గొల్లపెల్లి గణేశ్, కవిత, రమేష్, వంశీ కృష్ణ, పద్మ, జ్యోతి, అతియ బేగం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయంకు లక్ష విరాళం




అలంపూర్ జూలై 29 (వుదయం ప్రతినిధి) హైదరాబాద్ వాస్తవ్యులు గుమ్మి వేణుగోపాల్ రెడ్డి, మధులత దంపతులు శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానమునకు రూ. 1,00,000/- ఒక లక్ష రూపాయలు విరాళమును చెక్ ద్వారా ఆలయల కార్యనిర్వహణాధికారి ఆర్. పురేందర్ కుమార్ కు అందజేశారు.

# ప్రైవేట్ స్కూల్స్ బస్సులపైన ప్రత్యేక తనిఖీలు చేపట్టిన ఆర్టిఏ అధికారులు



(గద్వాల జులై 29 వుదయం ప్రతినిధి) గద్వాల మరియు మల్దకల్ ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేస్తూ,బస్సులను ఆపి తనిఖీలు చేస్తున్నారు... నిబంధనలు ఉల్లంఘించిన బస్సులను సీజ్ చేస్తున్న ఆర్టీఏ అధికారులు. స్కూల్ బస్సులు కండిషన్ లేకున్నా, ఫిట్నెస్ లేకుండా మరియు పర్మిషన్ లేకున్నా డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా రోడ్లపైకి అట్టి వాహనాలు వస్తే అలాగే స్కూల్ బస్ డ్రైవర్లు ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ఉపేక్షించేదే లేదన్న గద్వాల జిల్లా ఆర్టిఏ అధికారులు.స్కూల్ బస్ తనిఖీలలో భాగంగా విద్యార్థుల యోగక్షేమాలని అడిగి తెలుసుకుంటున్న ఆర్టిఏ అధికారులు రాములు

# బిజినెస్



## బంగారం స్వచ్ఛతను ఎలా గుర్తిస్తారు?

ప్రజలు బంగారం కొనుగోలు చేసేటప్పుడు దాని నాణ్యతను గుర్తుంచుకోవాలి. వినియోగదారులు హాల్‌మార్క్ గుర్తును చూసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలి. హాల్‌మార్క్ అనేది బంగారంపై ప్రభుత్వ హామీ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్‌ని నిర్ణయిస్తుంది. బంగారం స్వచ్ఛతను గుర్తించేందుకు ISO (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దీనిని స్వచ్ఛమైన బంగారం అని కూడా పిలుస్తారు. 24 క్యారెట్ల కంటే ఎక్కువ బంగారం రూపం లేదని మీరు తెలుసుకోవాలి. భారతదేశంలో బంగారం ధర ప్రతిరోజూ మారుతూ ఉంటుంది. కానీ ఇది బంగారం స్వచ్ఛమైన రూపం కాబట్టి, ఇది సహజంగా 22 క్యారెట్ లేదా 18 క్యారెట్ కంటే ఖరీదైనది. అయితే, ఇది పెట్టుబడి ప్రయోజనాల కోసం సరిపోతుంది. 22 క్యారెట్ బంగారం: ఇందులో రాగి, జింక్ వంటి ఇతర లోహాల 2 భాగాలతో కలిపి 22 భాగాల బంగారం ఉంటుంది. 24 క్యారెట్ల బంగారంతో ఆభరణాలు తయారు చేయలేము కాబట్టి 22 క్యారెట్ల బంగారం ఆభరణాల తయారీకి అనుకూలంగా ఉంటుంది. ఈ క్యారెట్ బంగారాన్ని '916 బంగారం' అని కూడా పిలుస్తారు. ఎందుకంటే ఇందులో 91.67% స్వచ్ఛమైన బంగారం ఉంటుంది. 18 క్యారెట్ బంగారం: ఇందులో 18 భాగాల బంగారం, 6 ఇతర లోహాలు ఉంటాయి. 18 క్యారెట్ బంగారం 75% బంగారానికి సమానం, మిగిలిన 25% జింక్, రాగి, నికెల్ మొదలైన ఇతర లోహాలను కలిగి ఉంటుంది. 18 క్యారెట్ల బంగారంలోని అదనపు లోహాలు 24 క్యారెట్, 22 క్యారెట్ల కంటే గట్టివి, మన్నికైనవి. 14 క్యారెట్ బంగారం: ఇది 58.3% బంగారం, 41.7% ఇతర లోహాలతో రూపొందించి ఉంటుంది.

18 క్యారెట్ల బంగారంతో పోలిస్తే 14 క్యారెట్ ఎక్కువ మన్నికైనది, చౌకైనది. 14 క్యారెట్ల బంగారు ఆభరణాలు రోజువారీ వినియోగానికి మంచివి. 18, 22 క్యారెట్ల బంగారం కంటే ధరించడానికి మరింత అనుకూలంగా ఉంటాయి. మీరు కొనుగోలు చేసే బంగారు ఆభరణాలలో ఎంత బంగారం ఉందో క్యారెట్ ద్వారా తెలుసుకోవడం చాలా సులభం. ఉదాహరణకు, మీరు 14 క్యారెట్ల బంగారంతో కూడిన ఉంగరాన్ని కొనుగోలు చేసినట్లయితే బంగారం స్వచ్ఛతను 0 నుండి 24 స్కేల్‌లో కొలుస్తారు కాబట్టి, 14ని 24తో భాగిస్తే మీకు 0.583 వస్తుంది. అంటే మీ 14 క్యారెట్ల బంగారు ఉంగరంలో 58.3% బంగారం ఉంటుంది. 22 క్యారెట్ల బంగారం, 24 క్యారెట్ల బంగారం మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకునే ముందు, మీరు క్యారెట్ అంటే ఏమిటో తెలుసుకోవాలి. ఇది బంగారం స్వచ్ఛతను కొలవడానికి ఉపయోగించే పదం. క్యారెట్ విలువ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.

ఇది 0 నుండి 24 స్కేల్‌లో కొలుస్తారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, 24 క్యారెట్ల బంగారం మీరు కొనుగోలు చేయగల స్వచ్ఛమైన బంగారం. రాగి, నికెల్, వెండి, పల్లాడియం వంటి ఇతర లోహాలు బంగారాన్ని బలోపేతం చేయడానికి మరియు ఆభరణాలను ఉత్పత్తి చేయడానికి జోడిస్తారు. అందువలన, క్యారెట్ అనేది ఇతర లోహాలు లేదా మిశ్రమాలకు బంగారం నిష్పత్తిని కూడా కొలమానం అని చెప్పవచ్చు.



## ఆర్బీఐకి తలనొప్పిగా మారిన ఈ భారీ డిపాజిట్లు!




మీ కుటుంబ సభ్యుడు లేదా మరణించిన బంధువు మిమ్మల్ని బ్యాంకు ఖాతాలో నామినీగా ప్రకటించినట్లయితే, మీరు చెల్లుబాటు అయ్యే పత్రాలతో బ్యాంకులో జమ చేయని క్లెయిమ్ చేయని మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు భారత రిజర్వ్ బ్యాంక్ నియంత్రణలో ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు దేశంలోని రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం పనిచేస్తాయి. ఇటీవల సోమవారం పార్లమెంటుకు బ్యాంకులలో (ప్రైవేట్ బ్యాంకులతో సహా) ఉన్న మొత్తం అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు జూన్ 30, 2025 నాటికి రూ. 67,003 కోట్లకు చేరుకున్నాయని ఆర్బీఐ డేటా చెబుతోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం, ఇందులో రూ.58,330.26 కోట్లు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉండగా, రూ.8,673.72 కోట్లు ప్రైవేట్ బ్యాంకుల్లో డిపాజిట్ అయ్యాయి. దీనిని వీటిని ఎవరూ క్లెయిమ్ చేయలేదు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అగ్రస్థానంలో ఉంది. రూ.19,329.92 కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయి. దీని తరువాత పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.6,910.67 కోట్లు, కెనరా బ్యాంక్ రూ.6,278.14 కోట్లు ఉన్నాయి. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు. ప్రైవేట్ బ్యాంకుల్లో, ఐసిఐసిఐ బ్యాంక్ అత్యధికంగా రూ.2,063.45 కోట్ల అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌లను కలిగి ఉంది. దీని తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ రూ.1,609.56 కోట్లకు క్లెయిమ్‌దారులు లేరు. అలాగే యాక్సిస్ బ్యాంక్ రూ.1,360.16 కోట్లకు క్లెయిమ్‌దారులు లేరు. మీ కుటుంబ సభ్యుడు లేదా మరణించిన బంధువు మిమ్మల్ని బ్యాంకు ఖాతాలో నామినీగా ప్రకటించినట్లయితే, మీరు చెల్లుబాటు అయ్యే పత్రాలతో బ్యాంకులో జమ చేయని క్లెయిమ్ చేయని మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. కొన్ని పత్రాలను పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ క్లెయిమ్ చేయని మొత్తాన్ని మీ ఖాతాకు బదిలీ చేస్తుంది. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మాట్లాడుతూ, ప్రస్తుతానికి ప్రభుత్వం ఏ వర్చువల్ డిజిటల్ ఆస్తిను సాధారణ ఆర్థిక మార్కెట్లో చేర్చడానికి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్‌ను ప్రవేశపెట్టే ప్రణాళికలు లేవని అన్నారు. వినియోగదారులు, హోల్డర్లు, వ్యాపారులను రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక, ఆర్థిక, కార్యాచరణ, చట్టపరమైన, భద్రతా ప్రమాదాల వంటి నష్టాల గురించి హెచ్చరించిందని ఆయన అన్నారు.

## రూ 12000 లక్షల కోట్ల చెల్లింపులు




డిజిటల్ చెల్లింపుల్లో భారత్ దూసుకెళ్తోంది. గత ఆరేళ్లలో (2019-20 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు) రూ.12,000 లక్షల కోట్లకు పైగా విలువైన 65,000 కోట్లకు పైగా డిజిటల్ చెల్లింపుల లావాదేవీలు జరిగాయని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభకు వెల్లడించారు. దేశంలో డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని మరింత పెంచేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ), నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ), ఫిన్‌టెక్‌లు, బ్యాంక్‌లు, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సంబంధిత వర్గాలందరితో కలిసి పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. చిన్న నగరాలు, ఈశాన్య రాష్ట్రాలు, జమ్ము కశ్మీర్‌లో డిజిటల్ చెల్లింపుల స్వీకరణకు అవసరమైన మౌలిక వసతులను ప్రోత్సహించేందుకు ఆర్‌బీఐ 2021లో పేమెంట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (పీఐడీఎఫ్) ను ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. 2025 మే 31 నాటికి పీఐడీఎఫ్ ద్వారా 4.77 కోట్ల డిజిటల్ టచ్ పాయింట్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రపంచంలో అతిపెద్ద చెల్లింపుల వ్యవస్థగా యూపీఐ కొవిడ్ సంక్షోభ సమయం నుంచి దేశంలో డిజిటల్ చెల్లింపులు ఊపందుకున్నాయి. పెద్ద నగరాల నుంచి పల్లెల వరకు అన్ని ప్రాంతాల్లోనూ డిజిటల్ చెల్లింపుల సాంకేతికత, మౌలిక వసతులు వేగంగా విస్తరించింది. దేశంలో చౌక డేటా సేవలతో స్మార్ట్‌ఫోన్ల వినియోగం అనూహ్యంగా పెరగడం ఈ విప్లవాత్మక మార్పునకు ప్రధాన చోదకంగా పనిచేసింది. ఎన్‌పీసీఐ అభివృద్ధి చేసిన యూనిఫైడ్ పేమెంట్ సిస్టమ్ (యూపీఐ) ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద రిటైల్ రియల్ టైమ్ చెల్లింపుల వ్యవస్థగా ఎదిగింది. ప్రపంచంలో అతిపెద్ద ఇంటర్ బ్యాంక్ పేమెంట్ సెటిల్‌మెంట్ ప్లాట్‌ఫామ్ వీసా రోజువారీ లావాదేవీల సంఖ్యకు చేరువలో ఉంది. గత నెల 2న యూపీఐ ద్వారా రికార్డు స్థాయిలో 65 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఎన్‌పీసీఐ డేటా ప్రకారం.. ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో మహారాష్ట్రలో అత్యధిక యూపీఐ లావాదేవీలు జరగగా.. కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

## మీ పేరు మీద మరొకరు లోన్ తీసుకున్నట్టు అనుమానం ఉందా




మీ పేరు మీద మరొకరు లోన్ తీసుకున్నట్టు అనుమానంగా ఉందా? ఇలాంటి సందర్భాల్లో యూజర్లు వెంటనే తమ క్రెడిట్ రిపోర్టును చెక్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రిపోర్ట్‌లో అనుమానాస్పద లావాదేవీలు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని చెబుతున్నారు. డిజిటల్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ మోసాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి. ఆన్‌లైన్ స్కామ్‌లు, ఐడెంటిటీ చోరీ ఇతర సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయి. పేరు, అడ్రస్, ఆధార్, పాన్ నెంబర్ వంటి వ్యక్తిగత వివరాలను సైబర్ నేరగాళ్లు చోరీ చేసి గుట్టుచప్పుడు కాకుండా లోన్‌లకు దరఖాస్తు చేస్తుంటారు. మరికొందరు ఏవేవో వస్తువులను కొనుగోలు చేస్తుంటారు. మీ పాన్ కార్డు కూడా ఇలా దుర్వినియోగమై ఉండొచ్చన్న అనుమానం కలిగినప్పుడు ఏం చేయాలో ఈ కథనంలో చూద్దాం. నిపుణులు చెప్పే దాని ప్రకారం, మీ పాన్ కార్డును దుర్వినియోగ పరిచి ఎవరైనా రుణం పొందినట్టు అనుమానంగా ఉంటే ముందు క్రెడిట్ రిపోర్టును చెక్ చేసుకోవాలి. ఇందుకోసం సిబిల్, ఎక్స్‌పీరియన్, ఈక్విఫాక్స్, సీఆర్ఐఫ్ హై మార్క్ వెబ్‌సైట్‌ల సాయం తీసుకోవచ్చు. వీటిల్లో రుణాల రికార్డులన్నీ ఉంటాయి. యూజర్ల అభ్యర్థన మేరకు ఉచితంగానే ఇవి క్రెడిట్ రిపోర్టును ఇస్తాయి. ఈ నివేదికను క్షుణ్ణంగా పరిశీలించాలి. తప్పుడు అకౌంట్ వివరాలు, అనుమతి లేని లోన్ ఎంక్వైరీలు ఉన్నాయేమో చెక్ చేయాలి. అనుమానాస్పద సంస్థల లావాదేవీలు ఏమైనా కనిపిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలి. ఇక వ్యక్తిగత వివరాలు దుర్వినియోగమైనట్టు రూఢీ అయితే వెంటనే రిపోర్టులోని రుణదాతకు సమాచారం అందించాలి. ఆ రుణం మీరు తీసుకోలేదని స్పష్టంగా తెలియజేయాలి. ఈ లోన్ ప్రస్తావన ఉన్న క్రెడిట్ బ్యూరో వెబ్‌సైట్‌లో కూడా అధికారికంగా ఫిర్యాదు దాఖలు చేయాలి. స్థానిక పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ యూనిట్ విభాగంలో కూడా కంప్లెయింట్ చేయొచ్చు. పాన్ కార్డును కేవలం 18 ఏళ్లు పైబడిన వారికే కాకుండా మైనర్‌లకూ ఇస్తారు. కంపెనీలు, పార్టనర్‌షిప్ ఫర్మ్స్, ఎల్ఎల్‌పీ, ట్రస్టులు, సొసైటీ, అసోసియేషన్ ఆఫ్ పర్సన్స్, బాడీ ఆఫ్ ఇండివిడ్యువల్స్, భారత్‌లో ఆదాయం పొందే విదేశస్తులకూ పాన్ కార్డును జారీ చేస్తారు.

## భారతదేశంలో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయడం లేదా?




గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో ఈ-కామర్స్ కార్యకలాపాలు బలంగా పెరుగుతున్నాయి. ఆన్‌లైన్ షాపింగ్ వేగంగా పెరుగుతోంది. ఈ రంగంలో కూడా ఆవిష్కరణలు ఉన్నాయి. భారతదేశ ఈ-కామర్స్ రంగం రాబోయే రోజుల్లో వేగంగా అభివృద్ధి చెందనుందని మెకిన్సే అండ్ కంపెనీ నివేదిక తెలిపింది. భారతదేశంలో ఇంటర్నెట్ వినియోగదారులలో 20 నుండి 25 శాతం మంది మాత్రమే ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నారు.

ఇది నివేదిక ప్రకారం. అంటే 850 మిలియన్ల ఇంటర్నెట్ వినియోగదారులలో 200 మిలియన్ల కంటే తక్కువ మంది ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నారు. అమెరికా, చైనా మొదలైన అభివృద్ధి చెందిన మార్కెట్లతో పోలిస్తే భారతదేశంలో ఈ-కామర్స్ ఇప్పటికీ తక్కువ స్థాయిలోనే ఉంది. ఆ దేశాలలో 85% కంటే ఎక్కువ మంది ఇంటర్నెట్ వినియోగదారులు ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తారు. భారతదేశంలో ఇది 20-25% మాత్రమే. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో ఈ-కామర్స్ కార్యకలాపాలు బలంగా పెరుగుతున్నాయి. ఆన్‌లైన్ షాపింగ్ వేగంగా పెరుగుతోంది. ఈ రంగంలో కూడా ఆవిష్కరణలు ఉన్నాయి. మెకిన్సే నివేదిక వస్తువులను చాలా త్వరగా డెలివరీ చేసే క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల వృద్ధిని ప్రస్తావించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ మొత్తం రిటైల్ అమ్మకాలలో ఈ-కామర్స్ వాటా 7 నుండి 9 శాతం మాత్రమే. ఇది రాబోయే నాలుగు నుండి ఐదు సంవత్సరాలలో రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. 2030 నాటికి రిటైల్ అమ్మకాలలో ఈ-కామర్స్ వాటా 15 నుండి 17 శాతం ఉంటుందని అంచనా.

## ఘోర రోడ్డు ప్రమాదం..18 మంది మృతి

జార్ఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కన్వరియాలతో వెళ్తున్న బస్సు.. గ్యాస్ సిలిండర్ల వాహనాన్ని ఢీకొన్నది. మంగళవారం ఉదయం 4.30 నిమిషాలకు దేవఘర్‌లో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు 18 మంది మృతిచెందారని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే పేర్కొన్నారు. దుమ్కా జోన్ ఐజీ శైలేంద్ర కుమార్ సిన్హా మాట్లాడుతూ.. 32 సీట్లు ఉన్న బస్సులో కన్వరియాలు వెళ్తున్నట్లు తెలిపారు. మోహన్‌పురా పోలీసు స్టేషన్ పరిధిలోని జామునియా అటవీ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రాఫిక్ డిప్యూటీ ఎస్పీ లక్ష్మణ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదంలో కనీసం 9 మంది మృతిచెందారని, గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. తన లోక్‌సభ నియోజకవర్గం దేవఘర్‌లో శ్రావణమాసం సందర్భంగా కన్వర్ యాత్ చేస్తున్న 18 మంది భక్తులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినట్లు ఎంపీ దూబే తెలిపారు. గాయపడ్డవారిని తొలుత మోహన్‌పుర కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు ,
ఆ తర్వాత దేవఘర్ సదర్ ఆస్పత్రికి తరలించారు. మృతిచెందిన వారి ఐడెంటిటీ ఇంకా వెల్లడించలేదు. ప్రమాదంలో కనీసం 20 మంది యాత్రికులకు తీవ్ర గాయాలైనట్లు చెబుతున్నారు.

# జాతీయం - అంతర్జాతీయం

## సుంకాలపై దిగొచ్చిన ట్రంప్



ఎట్టకేలకు యూరోపియన్ యూనియన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. పలు ఈయూ ఉత్పత్తులపై పదిహేను శాతం దిగుమతి సుంకం విధించింది. ఈయూపై 30 శాతం సుంకాలు విధిస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గతంలో బెదిరించారు. అయితే ఇప్పుడు దిగివచ్చి టారిఫ్‌ను పదిహేను శాతానికి పరిమితం చేశారు. ఫలితంగా అమెరికా, ఈయూ మధ్య వాణిజ్య యుద్ధ ప్రమాదం తప్పింది. ప్రపంచ వాణిజ్యంలో ఈ రెండు పక్షాల వాటా దాదాపు మూడో వంతు ఉన్న నేపథ్యంలో ఈ ఒప్పందం ప్రాధాన్యత సంతరించుకుంది. పశ్చిమ స్కాట్లాండ్‌లో ట్రంప్‌నకు చెందిన అత్యంత విలాసవంతమైన గోల్ఫ్ కోర్సులో ఆయనకు, యూరోపియన్ యూనియన్ అధ్యక్షుడు ఉర్సులా వన్ దర్ లెయాన్‌కు మధ్య ఆదివారం ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని ఇరువురు నేతలు ప్రకటించారు. వాణిజ్య ఒప్పందంపై ఇరు పక్షాల మధ్య అనేక నెలలుగా చర్చలు జరుగుతున్నాయి. చివరికి ఎట్టకేలకు గోల్ఫ్ కోర్సులో గంట సేపు జరిగిన సంప్రదింపుల కారణంగా అంగీకారం కుదిరింది. తాను కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలలో ఇదే అతి పెద్దదని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికాలో 600 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని ఈయూ యోచించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడులతో అమెరికా ఇంధన, సైనిక పరికరాల కొనుగోళ్లు నాటకీయంగా పెరుగుతాయి. గత వారం జపాన్‌తో కుదుర్చుకున్న 550 బిలియన్ డాలర్ల ఒప్పందంతో పోలిస్తే ఇదే పెద్దదని ట్రంప్ చెప్పారు. అమెరికా ఎగుమతుల విషయంలో అన్యాయంగా వ్యవహరించారని, ఇప్పుడు ఈ ఒప్పందంతో అట్లాంటిక్ సముద్రం సమీపంలో లేదా సరిహద్దున ఉన్న దేశాల మధ్య సంబంధాలు విస్తృతమవుతాయని తెలిపారు.

## గాజాపై దాడుల్లో 55మంది మృతి

గాజాలో అన్నార్తుల ఆకలి కేకలపై ఇజ్రాయిల్ కర్కశంగా వ్యవహరిస్తూ జరుపుతున్న దాడుల్లో తాజాగా సోమవారం 55మంది పాలస్తీనియన్లు మరణించారని స్థానిక ఆరోగ్య శాఖాధికారులు తెలిపారు. వీరిలో ఆహార కేంద్రాల వద్ద జరిగిన కాల్పుల్లో మరణించినవారు 17మంది కాగా అనేకమంది గాయపడ్డారు. గాజాలో మానవతా సంక్షోభం దుర్భరంగా మారిన నేపథ్యంలో, ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో ఇజ్రాయిల్ ఆహార సాయంపై అమలవుతున్న ఆంక్షలను ఆదివారం కొద్దిగా సడలించింది. ఆహార సరఫరా మెరుగవడానికి గానూ గాజా నగరం, డేర్ అల్ బాలాహ్, మౌవసి ప్రాంతాల్లో రోజుకు 10గంటల పాటు మిలటరీ ఆపరేషన్లకు విరామం ఇవ్వనున్నట్లు ఇజ్రాయిల్ ఆదివారం ప్రకటించింది. తదుపరి సమాచారం ఇచ్చేవరకు ఇది అమలవుతుందని తెలిపింది. సాయం అందేందుకు సురక్షితమైన మార్గాలను కూడా కొన్నింటిని నిర్దేశించింది. మానవతా సాయం అందేందుకు తీసుకుంటున్న కొత్త చర్యలతో పాటూ తమ మిలటరీ ఆపరేషన్లు కొనసాగుతాయని ప్రకటించింది. అయితే తాజా దాడుల గురించి మిలటరీ వెంటనే ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఉదయం 10గంటల నుండి రాత్రి 8గంటలవరకు కాల్పులకు విరామం వుంటుందని ప్రకటించింది.



## థాయ్‌లాండ్, కంబోడియా మధ్య రాజీ

తక్షణమే బేషరతుగా సరిహద్దు ఘర్షణలను నిలిపివేయాలని థాయ్‌లాండ్, కంబోడియాలు కీలక నిర్ణయానికి వచ్చాయి. మలేసియా మధ్యవర్తిత్వంతో ఇరు పక్షాల నేతల మధ్య పుత్రజయ్‌లో సమావేశం జరిగింది. కాల్పుల, ఘర్షణల విరమణకు ఇరుదేశాల అంగీకారంతో ఇన్ని రోజులుగా సాగుతున్న భీకర పరస్పర కాల్పులకు తెరపడనుంది. అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఇక్కడి ఘర్షణపై తీవ్రంగా స్పందించారు. అవసరం అయితే తాను జోక్యం చేసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ దశలోనే మలేసియా చొరవ తీసుకుని ఇరుపక్షాల మధ్య రాజీ చర్చలకు దిగింది. వెంటనే కాల్పుల విరమణకు రెండు దేశాలూ అంగీకరించడం ప్రధాన విషయం అని మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సోమవారం తెలిపారు. ఆయన ఆగ్నేయాసియా దేశాల ప్రాంతీయ కూటమి తరఫున సంప్రదింపులకు సారథ్యం వహించారు. నిర్మోహమాట చర్చల తరువాత ఘర్షణను వీడాలని నిర్ణయం జరిగింది. దీనితో సరిహద్దు గ్రామాలలో శాంతి స్థాపనకు, సాధారణ పరిస్థితుల పునరుద్ధరణకు వీలేర్పడిందని ఇబ్రహీం తెలిపారు.

## రాజీలేని పోరాట యోధుడు



పోర్ట్ బ్లెయిర్ : సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్‌కు పార్టీ అండమాన్, నికోబార్ శాఖ ఆర్గనైజింగ్ కమిటీ ఘనంగా నివాళర్పించింది. పోర్ట్‌బ్లెయిర్‌లో అనార్కలిలోని షహీద్ భవన్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఈ నెల 26న సంతాప సభను నిర్వహించింది. 102 ఏండ్ల అచ్యుతానందన్ ఈ నెల 21న తిరువనంతపురంలో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. సంతాప సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి డి అయ్యప్పన్ అధ్యక్షత వహించారు. సంతాప తీర్మానాన్ని చదివి వినిపించారు. అలాగే, మాట్లాడుతూ అచ్యుతానందన్ రాజీలేని పోరాట యోధుడు అని, సమాజంలోని అన్ని రకాల అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని చెప్పారు. అణగారిన వర్గాల కోసం పోరాడిన విజేతగా గుర్తుండిపోతారని చెప్పారు. రాష్ట్ర మాజీ కార్యదర్శి కెజి దాస్ మాట్లాడుతూ 8 దశాబ్దాలుగా అచ్యుతానందన్ నిర్వహించిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి లక్ష్మణ్‌రావు, బి.చంద్రచూడన్, డాక్టర్ గౌరంగ మార్ఖి ప్రసంగించారు. ఈ సమావేశానికి పోర్ట్‌బ్లెయిర్ పట్టణంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా హాజరయ్యారు.



## పాకిస్థాన్‌లో రోడ్డు ప్రమాదంలో 10 మంది మృతి

పాకిస్థాన్‌లో ఆదివారం జరిగిన బస్సు రోడ్డు ప్రమాదంలో కనీసం పది మంది మృతి చెందగా, 30 మందికిపైగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. 40 మంది ప్రయాణీకులతో ఇస్లామాబాద్ నుంచి లాహెూర్‌కు వెళుతున్న బస్సు పంజాబ్ ప్రాంతానికి చెందిన చక్‌వాల్ జిల్లాలోని బాల్‌కస్సర్ వద్ద లోయలో పడిపోయింది. టైరు పేలిపోవడంతో బస్సు డ్రయివర్ అదుపు తప్పాడని, దాంతో బస్సు బోల్తా కొట్టిందని అత్యవసర సేవల విభాగం ప్రతినిధి తెలిపారు. చక్‌వాల్ జిల్లా హెల్త్ అథారిటీ(డిహెచ్ఎ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సయీద్ అఖ్తర్ తన ప్రకటనలో 'తొమ్మిది మంది చనిపోయారు, 30 మంది గాయపడ్డారు' అని పేర్కొన్నారు. చనిపోయినవారిలో ఎనిమిది మంది అక్కడికక్కడే చనిపోగా, ఒక్కరు మాత్రం చక్‌వాల్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. పాకిస్థాన్‌లో నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, రోడ్డు కండిషన్ పేలవంగా ఉండడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయన్నది గమనార్హం.

## కాల్పుల కలకలం.. ఐదుగురు దుర్మరణం



న్యూయార్క్‌లో కాల్పులు కలకలం సృష్టించింది. అక్కడి కాలమానం ప్రకారం సాయంత్రం 6.30కి ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మిడ్‌టౌన్ మాన్‌హట్టన్ లోని 345 పార్క్ అవెన్యూలో ఎన్ఎఫ్ఎల్, బ్లాక్‌స్టోన్ వంటి ప్రముఖ కార్పొరేట్ ఆఫీసులు ఉన్న స్కైస్క్రాపర్‌లో ఓ గన్‌మెన్ విచక్షణా రహితంగా కాల్పులు జరిపాడు. ఈ దుర్ఘటనలో ఒక పోలీసు అధికారి పాటు అనుమానితుడితో సహా ఐదుగురు మరణించినట్లుగా పోలీసు ఉన్నతాధికారులు పేర్కొన్నారు. కాల్పులు జరిపిన వ్యక్తి తనకు తానుగా గన్ పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో పెట్టుకుని కాల్చుకున్నట్లుగా తెలుస్తోంది. ఎన్‌వైపీడీ కమిషనర్ జెస్సికా టిష్ మాట్లాడుతూ.. ఒక లాంగ్ రైఫిల్ క్యారీ చేసిన గన్‌మన్ కాల్పుల జరిపినట్లుగా గుర్తించామని అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన మరో వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. కాల్పులుపై న్యూయార్క్ నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ 'X' వేదికగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోస్ట్ చేశారు. ప్రస్తుతం మిడ్‌టౌన్‌లో యాక్టివ్ షూటర్ ఇన్వెస్టిగేషన్ జరుగుతోందని అన్నారు. ఎవరైనా పార్క్ అవెన్యూ, ఈస్ట్ 51 స్ట్రీట్ సమీపంలో ఉంటే, తగిన భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని, బయటకు వెళ్లవద్దని ఎరిక్ ఆడమ్స్ ట్వీట్ చేశారు.

## భారీ ఓటరు నమోదే ఎస్ఐఆర్ లక్ష్యంగా వుండాలి



న్యూఢిల్లీ : బీహార్‌లో అమలు జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో గుర్తింపు కార్డులుగా ఆధార్, ఓటర్ కార్డులను అమోదించాలని సుప్రీం కోర్టు సోమవారం మరోసారి ఎన్నికల కమిషన్‌కు స్పష్టం చేసింది. ఎన్నికలు జరగనున్న బీహార్‌లో చేపట్టిన ఈ ప్రక్రియ, పెద్ద సంఖ్యలో ఓటర్లను చేర్చుకునేలా వుండాలి కానీ పెద్ద ఎత్తున ఓటర్లను తొలగించేలా వుండకూడదని కూడా కోర్టు తేల్చి చెప్పింది. ముసాయిదా ఓటర్లజాబితా ను ప్రచురించడానికి ఇంకా మూడు రోజులు మాత్రమే గడువుండడంతో కోర్టు సూచనల ను ఇసి ప్రతిఘటిస్తోంది. ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను సులభంగా ఫోర్జరీ చేయవ చ్చని వాదిస్తోంది. దీనిపై సుప్రీం తీవ్రంగా స్పందిస్తూ, ఈ భూమ్మీద ఏ డాక్యుమెంట్‌నైనా ఫోర్జరీ చేయవచ్చని వ్యాఖ్యానించింది. వంద ఓటర్ల కార్డుల్లో బహుశా ఏ ఒక్కటో నిజమైన కార్డు కాకపోవచ్చని పేర్కొంది. అటువంటి విషయాలను ఏ కేసుకు ఆ కేసుగానే చూడాలి తప్ప అన్నింటికీ వర్తించలేమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్యా బగ్చిలతో కూడిన బెంచ్ వ్యాఖ్యానించింది. ఆధార్, ఓటర్ కార్డులు సరైనవేననే భావన వుందని జస్టిస్ కాంత్ అన్నారు. ఆధార్ వినియోగంలో వున్నపుడు దాన్ని ధ్రువీకరించేందుకు ఒక వ్యవస్థ వుందని అన్నారు. ఓటరు కార్డు అయితే ఎన్నికల కమిషనే ఇచ్చింది. కాబట్టి ఆధార్, ఓటర్ కార్డులను గుర్తింపు కార్డులుగా ఆమోదించవచ్చని అన్నారు. గుర్తింపు కార్డులుగా సూచించిన 11 డాక్యుమెంట్ల జాబితాలో ఏవీ కూడా నిర్ణయాత్మకమైన స్వభావం కలిగినవి కావని, అది నివాస పత్రం కావచ్చు లేదా కుల ధ్రువీకరణ పత్రం కావచ్చని జస్టిస్ బగ్చి పేర్కొన్నారు. 'మీ అభిప్రాయం ప్రకారం, ఆ 11 డాక్యుమెంట్లలో ఏవీ కూడా కచ్చితమైనవి, నిర్ణయాత్మకమైనవి కానపుడు, అవి కేవలం జన గణన ఫారమ్‌లతో పాటూ జత పరిచిన పత్రాలు అనుకున్నపుడు ఎవరైనా ఆధార్‌ను గుర్తింపు కార్డుగా ఇస్తే, వారిని ఓటర్ల జాబితాలో ఎందుకు

## ఢిల్లీకి రెడ్ అలర్ట్

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు ముంచెత్తాయి. మంగళవారం ఉదయం నుంచి కుండపోతగా వర్షం కురుస్తోంది. ఢిల్లీ అంతటా కారు మేఘాలు కమ్ముకున్నాయి. ఉదయం నుంచే చీకట్లు అలుముకున్నాయి. రహదారులు జలమయం అయ్యాయి. ఉదయాన్నే ఉద్యోగులకు వెళ్లే వారంతా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇక వాహనదారులు కూడా తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఇక భారీ వర్షం కారణంగా విమాన రాకపోకలకు అంతరాయం కలిగింది. ప్రమాణాల్లో మార్పులు.. చేర్పులు ఉంటాయని విమానయాన సంస్థలు ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేశాయి. ఈదురుగాలుల కారణంగా విమాన కార్యకలాపాల్లో ఇబ్బందులుంటాయని ఎయిరిండియా తెలిపింది. ఇదిలా ఉంటే ఢిల్లీకి కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఢిల్లీ అంతటా, ఎన్‌సీఆర్ తూర్పు ప్రాంతాలకు అలర్ట్ జారీ చేసింది. రాబోయే గంట లేదా రెండు గంటల్లో తీవ్రమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వార్నింగ్ ఇచ్చింది.

## బిహార్‌లో 65 లక్షల ఓట్లు గల్లంతు

న్యూఢిల్లీ : అనుకున్నంతా అయింది. ప్రతిపక్షాల ఆరోపణలు వాస్తవమేనని తేలింది. బీహార్‌లో ఓ పథకం ప్రకారం పెద్ద ఎత్తున ఓటర్లను తొలగించేందుకే ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ను చేపట్టారంటూ వస్తున్న విమర్శలకు ఊతమిస్తూ ఆ రాష్ట్రంలోని 65 లక్షల మంది ఓటర్ల ఓటు హక్కును తొలగిస్తున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. గడువు ముగిసే సమయానికి 91.6 శాతం మంది ఓటర్లు తమ ఎన్యూమరేషన్ పత్రాలు సమర్పించారని తెలిపింది. రాష్ట్రంలో 7.8 కోట్ల మంది ఓటర్లు ఉండగా వారిలో 7.2 కోట్ల మంది అవసరమైన పత్రాలు అందజేశారని చెప్పింది. దీంతో జూలై జాబితాలలో పేరున్న 65 లక్షల మంది ఓటర్లను ఆగస్ట్ 1న ప్రచురించే ముసాయిదా జాబితాల నుంచి తొలగిస్తామని స్పష్టం చేసింది.

2.8 శాతం ఓటర్లు (22 లక్షలు) చనిపోయారని, 4.5 శాతం ఓటర్లు (26 లక్షలు) శాశ్వతంగా వెళ్లిపోయారని, 0.8 శాతం ఓటర్ల (ఏడు లక్షలు) పేర్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉన్నదని తెలియజేసింది. ఓటర్లు అందజేసిన పత్రాలను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు లేదా అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు పరిశీలించాల్సి ఉంది. ఈ పని ఆగస్ట్ 1వ తేదీతో పూర్తయిన తర్వాత 65 లక్షల మంది ఓటర్ల వాస్తవ పరిస్థితి ఏమిటన్నది తెలుస్తుందని ఈసీ ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే ఆగస్ట్ 1 నుంచి సెప్టెంబర్ 1వ తేదీ వరకూ క్లెయిములు, అభ్యంతరాలు స్వీకరిస్తామని, ఆ సమయంలో నిజమైన ఓటర్లు తిరిగి ఎన్నికల జాబితాలో పేర్లు నమోదు చేసుకోవచ్చునని తెలిపింది. బీహార్ నుంచి వలస వెళ్లిన కార్మికులను ఓటర్ల జాబితాల నుంచి తొలగించబోమని, ఇప్పటికే 246 వార్తా పత్రికలలో హిందీలో ప్రకటనలు ఇచ్చామని, వలసదారులను గుర్తించాలంటూ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరామని వివరించింది.

16 లక్షల మంది వలస కార్మికులు ఆన్‌లైన్‌లో ఎన్యూమరేషన్ పత్రాలు పూర్తి చేశారని, 13 లక్షల మంది పత్రాలను డౌన్‌లోడ్ చేసుకున్నారని చెప్పింది. ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు అర్హులైన వారికి నెల రోజుల సమయం ఇస్తున్నామని, అలాంటప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరం ఏముందని ఎన్నికల కమిషన్ ప్రశ్నించింది. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను (బీఎల్ఏలు) నియమించుకున్నాయని, వాస్తవానికి వారి సంఖ్య 16 శాతం పెరిగిందని తెలిపింది. సీపీఐ (ఎం), కాంగ్రెస్ పార్టీలు బీఎల్ఏల నియామకాన్ని వంద శాతానికి పైగా పెంచుకున్నాయని చెప్పింది.

## అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ భూకంపం..

అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ భూకంపం సంభవించింది. సోమవారం అర్ధరాత్రి ఎవరూ ఊహించని విధంగా ఒక్కసారిగా భూ ప్రకంపణలు చోటు చేసుకున్నాయి. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3 నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ స్పష్టం చేసింది. జులై 29 రాత్రి 12: 11 గంటల ప్రాంతంలో కాంప్‌బెల్ బే నుంచి 62 కి.మీ. పశ్చిమ–నైరుతి దిశలో, భూమి ఉపరితలం నుండి 10 కి.మీ. లోతులో సంభవించినట్లు NCS తెలిపింది.

హిందూ మహాసముద్రంలో, అండమాన్ నికోబార్ దీవులకు సమీపంలో భూకంప కేంద్రం ఉండగా.. అప్రమత్తం అయిన అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే ఈ సునామీ హెచ్చరికలతో భారత్ కు ఎటువంటి ఇబ్బంది కలగదని సునామీ ఎర్లీ వార్నింగ్ సెంటర్ స్పష్టం చేసింది. అర్ధరాత్రి వచ్చిన ఈ భూకంపం వల్ల స్థానిక ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.

అయితే దీని వల్ల ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం అందుబాటులోకి రాలేదు.

## పహల్గాంకు పాక్ ఉగ్రవాదులు ఎలా వచ్చారు?

పహల్గాంకు పాక్ ఉగ్రవాదులు ఎలా వచ్చారు?, మన దేశ అంతర్గత వ్యవహారంపై అమెరికా జోక్యమెందుకు చేసుకుంటోంది? అంటూ పార్లమెంట్ సాక్షిగా ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశాయి. పహల్గాంలో భద్రతా లోపాల గురించి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశాయి. ఉగ్రవాదులు పర్యాటక ప్రాంతానికి ఎలా చేరుకున్నారు? వారిని ఎవరు రక్షించారు

వంటి ప్రశ్నలకు సమాధానాలు దేశానికి అవసరమని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. సోమవారం లోక్‌సభలో పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా దేశ భద్రతా దళాల చర్యలకు మద్దతు తెలిపిన ప్రతిపక్షాలు, ప్రభుత్వం వ్యవహరించిన తీరు, దేశ విదేశాంగ విధానానికి జరుగుతున్న నష్టం, అమెరికా జోక్యం తదితర అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించాయి. కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గోగోరు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ గురించి రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్ చాలా విషయాలు చెప్పారనీ, కాని పహల్గాంకు ఉగ్రవాదులు ఎలా వచ్చారో చెప్పలేదని అన్నారు. వేల మంది టూరిస్టులుండే ఈ ప్రాంతానికి ఆ ఐదుగురు ఉగ్రవాదులు ఎలా వచ్చారని, వారి ఉద్దేశం ఏంటని ప్రశ్నించారు. అంతేకాక వారిని ఇప్పటి వరకు ఎందుకు పట్టుకోలేదని అడిగారు. ఈ విషయానికి సంబంధించి ప్రభుత్వం వద్ద సమాధానం లేదన్నారు. పహల్గాం ఘటనను ఇన్‌ఫర్మేషన్ వార్ అని పేర్కొన్నారు. మతం ఆధారంగా ప్రజల్ని టార్గెట్ చేయవద్దని గోగోరు తెలిపారు.

పహల్గాం ఉగ్రదాడికి కేంద్రమంత్రి అమిత్ షా బాధ్యత వహించాల న్నారు. దీనికి లెఫ్టినెంట్ గవర్నర్‌ను బలి చేయొద్దని చెప్పారు. అదే విధంగా రఫేల్ యుద్ధ విమానాలను కోల్పోయిన అంశంపై త్రివిధ దళాధిపతి అనిల్ చౌహాన్ ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూ అంశాన్ని ఆయన గుర్తు చేశారు. పాకిస్తాన్, భారత్ మధ్య కాల్పుల విరమణ తన వల్లే జరిగిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటివరకు 26 సార్లు వెల్లడించారని, దీనిపై నిజం ఏంటో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. పహల్గాం ఉగ్రదాడి, సిందూర్ ఆపరేషన్ తరువాత జరిగిన అంతర్జాతీయ దౌత్యం గురించి వెల్లడించాలని పట్టుబట్టారు.

పాకిస్తాన్‌కు ఐఎంఎఫ్ రుణం అందకుండా ఇండియా ఎందుకు అడ్డుకోలే దనీ, పాకిస్తాన్‌తో కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరించారో ప్రధాని మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు.

# చక్కని ఆరోగ్యం



## ఈ మూడు కూరగాయలు పవర్‌ఫుల్..

ఈ రోజుల్లో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా.. అన్ని వయసుల వారిలో గుండె జబ్బులు ఆందోళనకరంగా మారాయి. ముఖ్యంగా గుండె ధమనులలో అడ్డంకులు ఏర్పడటం వల్ల కలిగే హార్ట్ బ్లాకేజ్.. ఒక ప్రమాదకరమైన పరిస్థితి. సకాలంలో చికిత్స అందించకపోతే.. ఇది ఒక్కోసారి ప్రాణాంతకంగా మారుతుంది. హార్ట్ బ్లాకేజీ.. దీనికి ప్రధాన కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు..

పెద్దగా పట్టించుకోరు.. కానీ, ఈ మూడు కూరగాయలు పవర్‌ఫుల్.. గుండెపోటు ప్రమాదాన్ని ఇట్టే తగ్గిస్తాయి. ఈ రోజుల్లో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా.. అన్ని వయసుల వారిలో గుండె జబ్బులు ఆందోళనకరంగా మారాయి. ముఖ్యంగా గుండె ధమనులలో అడ్డంకులు ఏర్పడటం వల్ల కలిగే హార్ట్ బ్లాకేజ్.. ఒక ప్రమాదకరమైన పరిస్థితి. సకాలంలో చికిత్స అందించకపోతే.. ఇది ఒక్కోసారి ప్రాణాంతకంగా మారుతుంది. హార్ట్ బ్లాకేజీ.. దీనికి ప్రధాన కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు.. పెరుగుతున్న ఒత్తిడి.. కానీ సరైన సమయంలో కొన్ని అవసరమైన మార్పులు చేస్తే, ఈ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గించవచ్చంటున్నారు నిపుణులు.. గుండె జబ్బులను నివారించాలనుకుంటే.. ఈ రోజు నుండి ఈ మూడు కూరగాయలను మీ ప్లేట్‌లో చేర్చుకోండి. చిన్న చిన్న ఆరోగ్యకరమైన అలవాట్లు పెద్ద తేడాను కలిగిస్తాయి. వైద్యుల అభిప్రాయం ప్రకారం.. వెల్లుల్లి, బ్రోకలీ, పాలకూర వంటి కొన్ని సహజ కూరగాయలు గుండె ధమనులను శుభ్రంగా ఉంచడంలో, రక్తపోటును నియంత్రించడంలో, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో చాలా సహాయపడతాయి. వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్, బ్రోకలీలోని యాంటీఆక్సిడెంట్లు, పాలకూరలోని నైట్రేట్లు కలిసి గుండెను బలోపేతం చేస్తాయి.. ఇంకా బ్లాకేజ్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గుండె చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉండటానికి ఈ కూరగాయలను సాధారణ ఆహారంలో చేర్చుకోవాలని వైద్యులు కూడా సిఫార్సు చేస్తున్నారు. ఈ కూరగాయలు తినడం వల్ల గుండెపోటు రాకుండా ఎలా సహాయపడుతుంది..? వైద్యులు కూడా వీటిని ఆహారంలో చేర్చుకోవాలని ఎందుకు సిఫార్సు చేస్తారో ఘజియాబాద్ జిల్లా ఆసుపత్రిలోని డైటీషియన్ డాక్టర్ అనామిక సింగ్ వివరించారు.. అనామిక సింగ్ మాట్లాడుతూ.. ఈ మూడు కూరగాయలు సూపర్‌ఫుడ్ అని.. వాటిని తప్పనిసరిగా ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. వెల్లుల్లి గుండె ఆరోగ్యానికి ఉత్తమమైన సహజ ఔషధంగా పరిగణించబడుతుంది. ఇందులో అల్లిసిన్ అనే క్రియాశీల సమ్మేళనం ఉంటుంది.. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, రక్తపోటును నియంత్రించడంలో, ధమనులలో పేరుకుపోయిన కొవ్వును తొలగించడంలో సహాయపడుతుంది. పచ్చి వెల్లుల్లిని క్రమం తప్పకుండా తినడం వల్ల గుండెపోటు, గుండెజబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని పరిశోధనలో తేలింది. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను నమిలి తినండి. పాలకూరలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, నైట్రేట్ పుష్కలంగా ఉంటాయి.. ఇవి రక్తాన్ని శుభ్రపరచడంలో, కండరాలకు ఆక్సిజన్‌ను అందించడంలో, ధమనులను తెరవడంలో సహాయపడతాయి.

## చియాగింజలు తినేటప్పుడు

### ఈ తప్పులు చేస్తున్నారా..?



చియా గింజలు పోషకాల గని అని అందరికీ తెలుసు. వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, చియా గింజలను సరైన పద్ధతిలో తీసుకోకపోతే కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. చియా గింజలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వాటిలో ఫైబర్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్, యాంటీఆక్సిడెంట్లు వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. కానీ, వాటిని తప్పుగా తింటే, అవి ప్రయోజనానికి బదులుగా హాని కలిగిస్తాయి. చియా గింజలను తినేటప్పుడు చాలా మంది కొన్ని సాధారణ తప్పులు చేస్తారు. ఇవి జీర్ణక్రియను చెడగొట్టవచ్చు లేదా గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను కలిగిస్తాయి. చాలా మంది చియా గింజలను నానబెట్టకుండా తింటారు. ఇది పెద్ద తప్పు. చియా గింజలు నీటిని పీల్చుకుంటాయి. ఎండబెట్టి తింటే, అవి గొంతు లేదా కడుపులో ఉబ్బుతాయి. దీనివల్ల ఉక్కిరిబిక్కిరి లేదా కడుపు నొప్పి వస్తుంది. కాబట్టి చియా గింజలను నీరు, పాలు లేదా ఏదైనా రసంలో 30 నిమిషాలు నానబెట్టిన తర్వాత తినండి. ఇది వాటిని జెల్ లాగా, జీర్ణం కావడానికి కూడా సులభం చేస్తుంది. ఆరోగ్యకరం కావచ్చు, కానీ ఒకేసారి ఎక్కువగా తినడం హానికరం. వాటిలో చాలా ఫైబర్ ఉంటుంది. ఇది శరీరానికి అలవాటుపడకపోతే, మలబద్ధకం, గ్యాస్, అపానవాయువు వంటి సమస్యలను కలిగిస్తుంది. ప్రారంభంలో 1 టీస్పూన్‌తో ప్రారంభించి క్రమంగా రోజుకు 1 నుంచి 2 టేబుల్‌స్పూన్‌లకు పెంచండి. దానితో టు పుష్కలంగా నీరు తాగాలి. చాలా మంది చియా విత్తనాలను సలాడ్ లేదా బ్రెడ్ మీద చల్లుకుని తింటారు. కానీ శరీరం వాటిని సరిగ్గా జీర్ణం చేసుకోలేకపోవడం, పోషకాలు అందకపోవడం వల్ల వాటిని నానబెట్టకుండా లేదా నమలకుండా తినడం సరైనది కాదు. సరైన మార్గం ఏమిటంటే, వాటిని ఎల్లప్పుడూ తడిగా ఉన్న ఏదైనా పదార్థంలో (పెరుగు, గంజి, మిల్క్ షేక్ వంటివి) కలిపి తినడం లేదా బాగా నమిలిన తర్వాత తినడం మంచిది.

## అల్లం, పసుపు నీరు బెనిఫిట్స్..

అల్లంతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. క్రమం తప్పకుండా ఇలా చేస్తూ ఉంటే.. త్వరలోనే అధిక బరువు సమస్య తగ్గడం నుంచి చెడు కొలొస్ట్రాల్?ని దూరం చేసేంత వరకు అనేక లాభాలు ఉన్నాయని చెబుతున్నారు. అల్లం నీటిలో కాస్త పసుపు కలిపి తాగితే రెట్టింపుల లాభాలు అంటున్నారు. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. శరీరంలోని కఫం మొత్తం కరిగిపోతుంది. ఉదయాన్నే అల్లం నీరు తాగటం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి రక్షణ లభిస్తుంది. ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి. ఈ నీళ్లను రోజూ పరగడుపునే తాగుతుంటే కీళ్లు, మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది..అల్లం నీటితో మైగ్రేన్‌ని తగ్గించొచ్చు అని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.అల్లం నీరు చెడు కొలొస్ట్రాల్?ని తొలగిస్తుంది. కొలొస్ట్రాల్ లెవల్స్‌ని తగ్గిస్తుంది. దీంతో గుండెకు ఎంతో మేలు జరుగుతుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. శరీరంలో రక్త సరఫరా



పెరుగుతుంది. బీపీ తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునేవారు తప్పనిసరిగా అల్లం నీరు తీసుకోవాల్సిందే అంటున్నారు నిపుణులు.అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి.

దీంతో ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. ఫలితంగా క్యాన్సర్ వంటి వ్యాధులు దరిచేరకుండా అడ్డుకోవచ్చు అంటున్నారు నిపుణులు. పసుపులోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువే. ఇవి క్యాన్సర్ కణాలు పెరగకుండా చూస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో అల్లం, పసుపు నీళ్లను తాగితే చాలు, చర్మానికి తేమ లభించి మృదువుగా మారుతుంది. చర్మం పగలకుండా కాంతివంతంగా మారుతుంది. చర్మంపై ఉండే మొటిమలు, మచ్చలు కూడా తగ్గిపోతాయి. చర్మం ప్రకాశిస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. గ్యాస్ట్రిక్ యాసిడ్ ఉత్పత్తిని తగ్గించడంలో అల్లం నీరు అద్భుత ఔషధంగా సహాయపడుతుంది. అల్లం నీరు వాంతులు, వికారాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం నీరు తయారి కోసం చిన్న అల్లం తీసుకుని ముక్కలుగా కట్ చేసుకోవాలి. కప్పు నీళ్లు గోరువెచ్చగా మరిగించండి. ఆ తర్వాత ఆ నీటిలో అల్లం వేయండి. 10 నిమిషాలు అలా ఉంచండి. నీళ్లల్లో నుంచి అల్లం తీసి, ఆ నీటిని తాగండి.

## పిల్లలు ఆరోగ్యంగా ఉండాలా..?


మీ బిడ్డ తరచుగా జలుబు లేదా జ్వరంతో బాధపడుతున్నారా? మందులు లేకుండా మీ బిడ్డ రోగనిరోధక శక్తి బలంగా ఉండాలని మీరు కోరుకుంటున్నారా? అయితే మీకు కావలసిందల్లా మీ వంటగదిలో మీరు చేసే కొన్ని ఆహారాలు. ఈ రోజుల్లో మారుతున్న వాతావరణం, కాలుష్యం, చెడు ఆహారపు అలవాట్ల వల్ల పిల్లల రోగనిరోధక శక్తి దెబ్బతింటోంది. పిల్లలు తరచుగా అనారోగ్యానికి గురవుతున్నారు. జలుబు, జ్వరం లేదా కడుపు సమస్యలు సర్వసాధారణంగా మారాయి. అటువంటి పరిస్థితిలో వారి రోగనిరోధక శక్తిని బలోపేతానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే బాల్యంలో తల్లి పాలు తాగకపోవడం, తప్పుడు ఆహారపు అలవాట్లు కూడా రోగనిరోధక శక్తి బలహీనపడటానికి కారణం కావచ్చు. పిల్లల రోగనిరోధక శక్తి బలంగా ఉండడానికి, మందులకు బదులు, మొదట ఇంటి చిట్కాలు, సహజ పద్ధతులను పాటించాలి. ఇవి సురక్షితమైనవి, శరీరానికి ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. మీ బిడ్డ ఆరోగ్యంగా, వ్యాధుల నుండి దూరంగా ఉ



ండాలని మీరు కోరుకుంటే, నేటి నుండేఈ ఇంటి చిట్కాలను ఫాలో అవ్వండి. పసుపు పాలు: పసుపులో క్రిమినాశక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. రాత్రి పడుకునే ముందు పిల్లలకు గోరువెచ్చని పాలలో అర టీస్పూన్ పసుపు కలిపి ఇవ్వడం రోగనిరోధక శక్తి పెరగడానికి సహాయపడుతుంది. ఇది వ్యాధులతో పోరాడే శక్తిని పెంచుతుంది.ఉసిరి - తేనె వినియోగం: ఉసిరి విటమిన్ సి అధికంగా ఉంటుంది.

ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఉసిరి రసాన్ని కొద్దిగా తేనెతో కలిపి ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో పిల్లలకు ఇవ్వవచ్చు. ఇది రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతుంది. తులసి - అల్లం టీ: తులసి - అల్లం రెండూ వైరస్‌లు, బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడతాయి. ఈ రెండు పదార్థాలతో తయారు చేసిన గోరువెచ్చని హెర్బల్ టీని పిల్లలకు తక్కువ పరిమాణంలో ఇవ్వవచ్చు. చక్కెరకు బదులుగా కొద్దిగా తేనె కలపాలని గుర్తుంచుకోండి. ఖర్జూరాలు -ఎండిన పండ్లు: ఖర్జూరాలు, ఎండిన ఖర్జూరాలు వంటి ఎండిన పండ్లు శరీరానికి బలాన్ని ఇస్తాయి. శీతాకాలంలో వాటిని తీసుకోవడం పిల్లల రోగనిరోధక శక్తికి మంచిది. వారికి ఇవ్వడానికి ఉత్తమ మార్గం వాటిని పాలలో ఉడకబెట్టడం. ఇది శక్తిని అందిస్తుంది. జలుబు, దగ్గును నివారిస్తుంది. చ్యవనప్రాష్ ఆయుర్వేద మూలికలతో తయారు చేస్తారు. ఇది పిల్లల రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఉదయం అల్పాహారానికి ముందు ఒక టీస్పూన్ చ్యవనప్రాష్ ఇవ్వడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది.

## గుడ్లు తింటే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందా..?



గుడ్లు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉండే ప్రోటీన్, ఇతర పోషకాలు శరీరానికి శక్తిని అందించడంలో, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. గుడ్లలో కొలెస్ట్రాల్ ఉంటుంది. గుడ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. ప్రతి రోజు గుడ్లు తినాలని వైద్యులు సూచిస్తారు. ఇది మన శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. గుడ్డులో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. విటమిన్ ఎ, ఫోలేట్, పాంటోథెనిక్ యాసిడ్, విటమిన్ బి12, రిబోఫ్లేవిన్ (విటమిన్ బి2), విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ బి6, కాల్షియం, జింక్, క్యాలరీ ప్రోటీన్, ఫాస్ఫరస్, సెలీనియం వంటి పోషకాలు గుడ్లలో కనిపిస్తాయి. ఇది కండరాలను మరమ్మత్తు చేయడంలో సహాయపడుతుంది. దీనితో పాటు మొత్తం ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో కొలెస్ట్రాల్ కూడా ఉంటుంది. ఒక గుడ్డులో 186mg ఉంటుంది. ప్రతిరోజూ ఒక గుడ్డు తినడం వల్ల HDL కొలెస్ట్రాల్ పెరుగుతుందని, HDL కొలెస్ట్రాల్ తగ్గుతుందని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. హెచ్‌డీఎల్‌ను మంచి కొలెస్ట్రాల్ అంటారు. మంచి మొత్తంలో హెచ్‌డీఎల్ ఉన్నవారు.. వారికి గుండె సంబంధిత సమస్యలు, ఒత్తిడి, అనేక ఆరోగ్య సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. ఇటీవల ఒక అధ్యయనం ప్రకారం గుడ్లు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ అంటే HDL తగ్గుతుందని తేలింది. ప్రజలు అల్పాహారం లేదా స్నాక్స్ సమయంలో గుడ్లు తినడానికి ఇష్టపడతారు. అందుకే ఇది ఆరోగ్యానికి నిజంగా ప్రయోజనకరంగా ఉందా అనే ప్రశ్న తలెత్తుతుంది. ఉడికించిన గుడ్ల నుండి పాన్‌ఫ్రైడ్ వరకు.. గుడ్ల విషయానికి వస్తే వివిధ సర్వేల్లో వివిధ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సౌత్ ఆస్ట్రేలియా వర్సిటీ పరిశోధకలు కీలక విషయాలు వెల్లడించారు. గుడ్డు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని తేలింది. కొలెస్ట్రాల్, సాచ్యురేటెడ్ ఫ్యాట్ ప్రభావాలను విడిగా పరిశీలించాక ఈ విషయాన్ని కనుగొన్నట్లు తెలిపారు. గుడ్లను.. అధిక కొలెస్ట్రాల్, తక్కువ సాచ్యురేటెడ్ ఫ్యాట్ ఉన్న ఆహారాలతో కలిపి తిన్నప్పుడు.. చెడు కొలెస్ట్రాల్ పెరగదని పరిశోధకులు చెబుతున్నారు. బదులుగా మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెరుగుతుందన్నారు. 61 మందిని ఎంపిక చేసి.. వారికి 5 వారాల పాటు మూడు వేర్వేరు ఆహారాలను ఇచ్చారు. మొదటి ఆహారంలో అధిక కొలెస్ట్రాల్, తక్కువ సాచ్యురేటెడ్ ఫ్యాట్ ఉన్న ఆహారాలు ఉన్నాయి. రెండవ ఆహారంలో తక్కువ కొలెస్ట్రాల్, ఎక్కువ సాచ్యురేటెడ్ ఫ్యాట్ ఉన్న ఆహారాలు ఇచ్చారు. మూడవ దానిలో అధిక కొలెస్ట్రాల్, అధిక సాచ్యురేటెడ్ ఫ్యాట్ ఉన్న ఆహారాలు ఉన్నాయి. వీటితో పాటు ఒక గుడ్డు కూడా ఉంది.సాచ్యురేటెడ్ ఫ్యాట్ ఉండే ఆహారాలు HDL కొలెస్ట్రాల్ స్థాయిని పెంచడానికి పనిచేస్తాయని ఈ పరిశోధనలో తేలింది.

## ఈ మూడు తింటే గుండె 100 ఏళ్లు సేఫ్..?



గుండె జబ్బులను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి ఈ మూడు కూరగాయలను మీ ఆహారంలో చేర్చుకోండి. చిన్న చిన్న ఆరోగ్యకరమైన అలవాట్లు పెద్ద మార్పును తీసుకొస్తాయి. ఈ మూడు కూరగాయలు ఏమిటి..? వాటి ప్రయోజనాలు ఎలా ఉంటాయి? ఈ మధ్య కాలంలో గుండె జబ్బులు కలవరపెడుతున్నాయి. వయసుతో సంబంధం లేకుండా ఇది అందరినీ కబళిస్తుంది. 20ఏళ్ల యువకుడు కూడా గుండెపోటుతో మరణించడం ఆందోళన కలిగిస్తుంది. ముఖ్యంగా గుండె ధమనులలో అడ్డంకులు ఏర్పడటం గుండెపోటు వస్తుంది. దీనికి ప్రధాన కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు, పెరుగుతున్న ఒత్తిడి. కానీ సరైన సమయంలో కొన్ని అవసరమైన మార్పులు చేస్తే, ఈ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గించవచ్చు. వెల్లుల్లి, బ్రోకలీ, పాలకూర వంటి కొన్ని సహజ కూరగాయలు గుండె ధమనులను శుభ్రంగా ఉంచడంలో, రక్తపోటును నియంత్రించడంలో, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో చాలా సహాయపడతాయి.

వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్, బ్రోకలీ యొక్క యాంటీఆక్సిడెంట్లు, పాలకూర నైట్రేట్లు కలిసి గుండె ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తాయి. గుండె ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండటానికి వైద్యులు ఈ కూరగాయలను సాధారణ ఆహారంలో చేర్చుకోవాలని సిఫార్సు చేస్తారు. గుండె ఆరోగ్యానికి వెల్లుల్లి ఉత్తమ సహజ ఔషధంగా పనిచేస్తుంది. ఇందులో అల్లిసిన్ అనే క్రియాశీల సమ్మేళనం ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, రక్తపోటును నియంత్రించడంలో, ధమనులలో పేరుకుపోయిన కొవ్వును క్లీన్ చేయడంలో సహాయపడుతుంది. పచ్చి వెల్లుల్లిని క్రమం తప్పకుండా తినడం వల్ల గుండెపోటు, అడ్డంకి ప్రమాదం తగ్గుతుందని పరిశోధనలో తేలింది. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను నమిలి తినడం మంచిది. బ్రోకలీ అనేది ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు కె, సీలతో సమృద్ధిగా ఉన్న సూపర్‌ఫుడ్. ఇది ధమనుల గోడలను బలపరుస్తుంది. వాటిలో మంటను తగ్గిస్తుంది. బ్రోకలీ రక్తపోటును నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. బ్రోకలీని ఉడుకబెట్టుకుని తినడం లేదా సలాడ్‌లో యాడ్ చేసుకుని తినొచ్చు. పాలకూరలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, నైట్రేట్ పుష్కలంగా ఉంటాయి. ఇది రక్తాన్ని శుభ్రపరచడంలో, కండరాలకు ఆక్సిజన్‌ను అందించడంలో, ధమనులను తెరవడంలో సహాయపడుతుంది. నైట్రేట్ శరీరంలోకి ప్రవేశించి నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతుంది. ఇది రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది.

గుండె అడ్డంకి ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# సినిమా



## దుల్కర్ 'ఆకాశంలో ఒక తార'.. గ్లింప్స్ చూశారా?

మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ తెలుగులో వరస సినిమాలు చేస్తున్నాడు. హీరో రానాతో పాటు 'కాంత' అనే మూవీని నిర్మిస్తున్న దుల్కర్.. అందులో హీరోగానూ చేస్తున్నాడు. 1950-60ల్లో ఓ హీరో-డైరెక్టర్ మధ్య జరిగే ఇగో క్లాష్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో దాన్ని తెరకెక్కిస్తున్నారు. మరోవైపు తెలుగులోనే 'ఆకాశంలో ఒక తార' చిత్రంలోనూ నటిస్తున్నాడు. సోమవారం దుల్కర్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్ రిలీజ్ చేశారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ నిర్మిస్తున్న 'ఆకాశంలో ఒక తార' సినిమాలో దుల్కర్ హీరో కాగా పవన్ సాధినేని దర్శకుడు. జీవీ ప్రకాశ్ సంగీతమందిస్తున్నాడు. గ్లింప్స్‌లో అలానే దుల్కర్‌ని ఓ సాధారణ కుర్రాడిగా చూపించారు. బ్యూటీఫుల్ విజువల్స్ కూడా ఉన్నాయి. అయితే ఓ పల్లెటూరికి చెందిన కుర్రాడు.. అంతరిక్షంలోకి వెళ్లాలనే తన కల ఎలా నెరవేర్చుకున్నాడు అనేదే స్టోరీ అని కొన్నాళ్ల క్రితం రూమర్స్ వచ్చాయి. టీజర్, ట్రైలర్ వస్తే ఇది నిజమా కాదా అని తెలుస్తుంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు.



## ఉల్లిపొర లాంటి చీరలో కృతి శెట్టి.. అందంతో చంపకంటున్న ఫ్యాన్స్!

అందాల ముద్దుగుమ్మ కృతి శెట్టి గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ చీరలో తన గ్లామర్‌తో చంపేస్తుంది. క్యూట్ క్యూట్ ఎక్స్ ప్రెషన్స్‌తో ఉన్న అందమైన ఫొటోస్ ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో షేర్ చేసింది. దీంతో ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఉప్పెన సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ముద్దుగుమ్మ కృతి శెట్టి. మొదటి సినిమాలోనే తన అందంతో టాలీవుడ్ ఆడియన్స్ మనసు దోచుకుంది ఈ అమ్మడు. బేబమ్మగా తెలుగు కుర్రకారు డ్రీమ్ గర్ల్‌గా మారిపోయింది. ఎంట్రీ ఇవ్వడంతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవడంతో ఈ అమ్మడుకు ఆఫర్స్ క్యూ కట్టాయనే చెప్పాలి. బంగార్రాజు, కస్టడీ, శ్యామ్ సింగ రాయ్, మనమే, ఈ అమ్మాయి గురించి మీకు చెప్పాలి. ది వారియర్, మాచర్ల నియోజక వర్గం వంటి చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే ఈ ముద్దుగుమ్మ చేసిన సినిమాల్లో బంగార్రాజు, ఉప్పెన సినిమాలు బ్లాక్ బస్టర్‌గా నిలవగా మిగితా సినిమాలు మాత్రం అంత బజ్ క్రియేట్ చేయలేకపోయాయి. ముఖ్యంగా చెప్పాలంటే చేసిన ప్రతి సినిమా డిజాస్టర్‌గా మిగిలిపోయాయి. దీంతో ఈ అమ్మడుకు టాలీవుడ్‌లో ఆఫర్స్ రాకపోవడంతో తమిళ్, కన్నడ ఇండస్ట్రీస్ పై కన్నేసింది ఈ బ్యూటీ. ప్రస్తుతం అక్కడ వరస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది.అయితే ఓవైపు సినిమాలు చేస్తూనే, మరో వైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది కృతి. ఎప్పటికప్పుడు వరస ఫొటో షూట్స్ చేస్తూ.. తన అందంతో మతి పోగొడుతుంది. తాజాగా ఈ బ్యూటీ, రెడ్ చీరలో అందంగా రెడీ అయ్యి పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోల్లో ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంత క్యూట్‌గా ఉంది.ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో ఉల్లి పొరలాంటి చీరలో అందాలతో ఆగం చేయకు కృతి అని కొందరు కామెంట్స్ చేస్తే, మరికొందరు మాత్రం, రెడ్ చీరలో చాలా క్యూట్ గా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఆ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.



## శర్వానంద్ నారి నారి నడుమ మురారి రిలీజయ్యేది ఎప్పుడో?

కథను నమ్మి సినిమాలు చేసే అతికొద్ది మంది టాలీవుడ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు శర్వానంద్. గతేడాది చివరగా మనమే సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు శర్వానంద్. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి నారి నారి నడుమ మురారి. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. ఈ మూవీ విడుదల తేదీని ఇప్పటికీ ఫైనల్ చేయకపోవడానికి కారణమేంటని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్ ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మేకర్స్ ఓటీటీ డీల్ ఫైనలైజ్ చేసే పనిలో ఉన్న కారణంగా విడుదల తేదీ ప్రకటించడంలో ఆలస్యం జరుగుతుందట. ఓటీటీ డీల్ సినిమా బిజినెస్‌లో చాలా కీలక పాత్ర పోషిస్తుందని తెలిసిందే. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఫన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతుంది. ఈ చిత్రంలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్, ఏజెంట్ ఫేం సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ఇరువురు భామల కౌగిలిలో స్వామి , ఇరుకున పడి నీవు నలిగితివా అంటూ షేర్ చేసిన పోస్టర్ ఒకటి నెట్టింట హైప్ క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర తెరకెక్కిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో %బాష్ఘుతీఝు% 36లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది.





## విజయ్ దేవరకొండతో ఫ్యాన్స్ మీట్.. బిర్యానీతో పాటు సెల్ఫీలు

రౌడీబాయ్ విజయ్ దేవరకొండ తన అభిమానులతో కొంత సమయం పాటు సరదాగ గడిపారు. తను నటించిన కొత్త సినిమా కింగ్డమ్ విడుదల సందర్భంగా వారందరినీ కలుసుకున్నారు. అందుకు వేదికగా హైదరాబాద్‌లోని సారథి స్టూడియో నిలిచింది. తమ అభిమాన హీరోను కలిసి దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. విజయ్ దేవరకొండ ఏర్పాటు చేసిన ఫ్యాన్స్ మీట్‌లో ఎక్కువమంది కాలేజీ విద్యార్థులే పాల్గొన్నారు. వాస్తవంగా ఆయన్ను యూత్ ఎక్కువగా ఇష్టపడుతారని తెలిసిందే. ఈ క్రమంలో విజయ్ కూడా వారిని ఎంతమాత్రం నిరూత్సాహపరచలేదు. అక్కడికి వచ్చిన తన ఫ్యాన్స్ అందరితో ఫోటోలు దిగారు. వారందరూ కూర్చునేందుకు అన్ని ఏర్పాట్లు చేయడమే కాకుండా.. చికెన్‌తో పాటు బగారా అన్నం రెడీ చేపించారు. తమ పట్ల విజయ్ చూపిన ప్రేమకు అభిమానులు ఫిదా అయ్యారు. నేడు (జులై 28) కింగ్డమ్ ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లోని యూసఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్‌లో జరగనుంది. సాయింత్రం 5గంటలకు ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున విజయ్ ఫ్యాన్స్ పాల్గొననున్నారు. 'కింగ్‌డమ్' చిత్రం జులై 31న పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కానుంది. 'జెర్సీ' మూవీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. పీరియాడికల్ నేపథ్యంలో రూపొందుతోన్న ఈ చిత్రంలో ఇప్పటివరకూ కనిపించని వైవిధ్యమైన పాత్రలో, స్పై పోలీస్ ఆఫీసర్‌గా సందడి చేయనున్నారట విజయ్. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్స్, టీజర్, పాటలకి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రం రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. విజయ్ నటించిన ఏ సినిమా ఇప్పటి వరకూ రెండు భాగాలుగా రాలేదు.

# ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేయడానికి ముహూర్తం కావాలా ఏంటి?



**న్యూఢిల్లీ:** రాహుల్ గాంధీకి ప్రధాని మోదీ కౌంటర్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపుతో భారత్-పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ ఇతర ఎంపీలు చేస్తున్న వ్యాఖ్యలపై ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌ను ఆపమని ఏ ప్రపంచాది నేతలు చెప్పలేదని స్పష్టం చేశారు. మంగళవారం లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై కొనసాగుతున్న చర్చలో ప్రధాని మోదీ మాట్లాడారు.

ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో జరుగుతున్న చర్చపై మోదీ మాట్లాడుతూ.. ఈ వర్షాకాల సమావేశాలు భారత్ విజయోత్సవానికి నిదర్శనం. ఆపరేషన్ సిందూర్ విజయానికి ప్రతీకగా విజయ్ ఉత్సవ్. మన సైనికులు ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను దేశం మొత్తం విజయోత్సవాలు చేసుకుంటోంది. ఉగ్రస్థావరాలను మనసైన్యం నేలమట్టం చేసింది. 140కోట్ల మంది భారతీయులు నాపై నమ్మకం ఉంచారు. సైన్యం వెనుక దేశ ఉంది. మతం కోణంలో పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. శత్రువుకు ఊహకు అందని విధంగా శిక్ష విధించాం. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం.

**పాక్ బిత్తర పోయింది**

'పహల్గాం ఉగ్రదాడికి ప్రతీ కారం తీర్చుకుంటామని చెప్పాం.. చేసి చూపించాం. పాక్‌లోకి చొచ్చుకెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్‌లోని ఉగ్రవాదుల హెడ్ క్వార్టర్స్‌ను కూల్చేశాం. కలుగులో దాక్కున్న ముష్కరులకు పొగపెట్టిమరీ మట్టిలో కలిపాం. పథకం ప్రకారం ఆపరేషన్ సిందూర్. భారత్ ప్రతీకార చర్యలను చూసి పాక్ బిత్తర పోయింది. ఆపరేషన్ సిందూర్ ముందు పాక్ తేలిపోయింది.ఆపరేషన్ సిందూర్ ముందుకు బ్లాక్ మెయిల్స్ పనిచేయవని చూపించాం' అని స్పష్టం చేశారు.

**కాంగ్రెస్‌కు హెడ్‌లైనే గతి**

56 ఇంచ్‌ల చెస్ట్ ప్రధాని ఎక్కడా అంటూ కాంగ్రెస్ నాపై విమర్శలు చేసింది. పహల్గాం ఉగ్రదాడి విషయంలో కాంగ్రెస్ రాజకీయాలు చేసింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత కాంగ్రెస్ నన్ను విమర్శించడమే పనిగా పెట్టుకుంది. ప్రపంచం మొత్తం కాంగ్రెస్‌ను కాదు.. దేశాన్ని సపోర్ట్ చేసింది. కాంగ్రెస్ హెడ్‌లైన్స్‌లో ఉండొచ్చు కానీ.. ప్రజల హృదయాల్లో నిలవలేదు.

**మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది**

ఉగ్రవాదానికి ఊతం ఇస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌కు బదులిచ్చాం.మనం చేసిన దాడులనుంచి పాక్ ఎయిర్ బేస్‌లు ఇంకా కోలుకోలేదు. ఆపరేషన్ సిందూర్‌లో మన ఎయిర్‌ఫోర్స్ 100శాతం విజయం సాధించాయి. సిందూ నుంచి సిందూర్ వరకు పరాక్రమాన్ని ప్రదర్శించాం. ఆపరేషన్ సిందూర్ తర్వాత మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది.

**పాక్ ప్రాధేయపడింది**

ఉగ్రవాదులతో పాకిస్తాన్ బంధం బహిరంగ రహస్యమే. ఉగ్రవాదాన్ని అణిచి వేయడమే భారత్ లక్ష్యం. మన మిస్సైల్స్ పాక్ మూల మూలల్లోకి చొచ్చుకుని వెళ్లాయి. మనం ఆపరేషన్ సిందూర్‌తో స్పందిస్తామని పాక్ కలలో కూడా ఊహించలేదు. ఆపరేషన్ సిందూర్‌తో సైనికులు పాక్ ఉగ్రవాదుల్ని చీల్చి చెండాడారు. ఇక చాలు అంటూ డీజీఎంవో సమావేశంలో పాక్ ప్రాధేయపడింది. మన దాడులతో పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. దయచేసి ఇంక దాడులు ఆపండి అంటూ ప్రాధేయపడింది.

**ఆపరేషన్ సిందూర్: ట్రంప్ ప్రమేయం లేదు**

ఆపరేషన్ సిందూర్‌ను ఆపమని ఏ ప్రపంచాది నేతలు మాకు ఫోన్ చేయలేదు. మే9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాకు ఫోన్ చేశారు.నేను బిజీగా ఉన్నాను. వాన్స్ చాలాసార్లు నాకు ఫోన్ చేశారు. పాక్ భారత్‌పై భారీ ఎత్తున మిస్సైళ్లతో దాడి చేయబోతోందని వాన్స్ నాకు చెప్పాడు. పాక్ దాడి చేస్తే తిప్పి కొడతామని చెప్పాను. పాక్ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. ఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉంది. పాక్ అజెండాను ఇంపోర్ట్ చేసుకునే పనిలో కాంగ్రెస్ ఉంది. ఆపరేషన్ సిందూర్ దాడి తాలూకా ఫొటోలు కావాలని కాంగ్రెస్ అడుగుతోంది. పాక్ మళ్లీ దుస్సహానికి పాల్పడితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

**మన దేశ సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు నమ్మకం లేదు**

అధమ్ పూర్ బేస్‌పై దాడి అంటూ పాక్ అసత్య ప్రచారాలు చేసింది. ఆ మరుసటి రోజే నేను అక్కడి వెళ్లి మన సైనికుల్ని అభినందించారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ దేశాన్నిపాలించింది. కానీ మనదేశ సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు నమ్మకం లేదు. పాక్ తప్పుడు వార్తల్ని కాంగ్రెస్ నేతలు ఇక్కడ ప్రచారం చేశారు. ఒక్క పాక్ మిసైల్ కూడా భారత్‌ను టచ్ చేయలేదు.

**ముహూర్తం కావాలా ఏంటి?**

ఆపరేషన్ మహాదేవ్‌పై ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఆపరేషన్‌లో భాగంగా భారత్ సైనికులు పహల్గాం ఉగ్రవాదుల్ని హతమార్చింది. నిన్న టెర్రరిస్టులను ఎందుకు చంపారని విపక్షాలు అడిగాయి. ఎన్నిగంటలు ఆపరేషన్ మహాదేవ్ చేపట్టారని అఖిలేష్ యాదవ్ అడిగారు. ఉగ్రవాదుల్ని మట్టుబెట్టడానికి ఏమైనా ముహూర్తం కావాలా?

**కాంగ్రెస్‌ను పీవోకేను కోల్పోయాం**

కాంగ్రెస్ విధానం వల్ల పీవోకే విషయంలో భారత్ మూల్యం చెల్లించుకుంటోంది. కాంగ్రెస్ హయాంలో భారత్ పీవోకేని కోల్పోయింది. కాంగ్రెస్ వల్లే పీవోకే మనకు కాకుండా పోయింది.నెహ్రూ చేసిన తప్పులకు భారత్ ఇప్పటికీ మూల్యం చెల్లిస్తోంది.కాంగ్రెస్ వల్ల 33వేల చదరపు అడుగుల భూభాగాన్ని భారత్ కోల్పోయింది. కచ్చతీవును శ్రీలంకకు ఇందిర గిఫ్ట్‌గా ఇచ్చింది. పీవోకేను ఎప్పుడు వెనక్కి తెస్తారని అడుగుతున్నారు. పాక్‌కు నీళ్లు అప్పగించి భారత్‌లో సంకటస్థితి సృష్టించారు. సింధూ ఒప్పందం లేకుండా భారీ ప్రాజెక్టులు వచ్చేవి. నీళ్లు కాదు.. కాలువలు తవ్వేందుకు నెహ్రూ పాక్‌కు నిధులిచ్చారు. నెహ్రూ పాక్ అనుకూల విధానాలతో నిధి మనది.. నీళ్లు మనది పెత్తనం వాళ్లదా. నీళ్ల వివాదాల పరిష్కార బాధ్యతల్ని నెహ్రూ వరల్డ్ బ్యాంక్‌కు అప్పగించారు.

**టెర్రరిస్టుల ఏరివేతలో**
**ఆ రెండు ఆపరేషన్‌లది కీలక పాత్ర**

ఆపరేషన్ సిందూర్ కు సంబంధించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభ లో చేసిన ప్రసంగంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఉగ్రవాదులను ఏరివేయడంలో ఆపరేషన్ మహాదేవ్ ఆపరేషన్ సిందూర్ కీలకపాత్ర పోషించాయని ప్రధాని అన్నారు. ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ మహాదేవ్ గురించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో సుదీర్ఘ వివరణ ఇచ్చారని ప్రధాని మోదీ చెప్పారు. దేశ భద్రతపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన తన ప్రసంగంలో సవివరంగా చెప్పారని ట్వీట్ చేశారు. అంతకుముందు లోక్‌సభలో అమిత్ షా ప్రసంగిస్తూ ప్రతిపక్షాల తీరుపై ధ్వజమెత్తారు. దేశం అభివృద్ధి చెందకపోవడానికి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ఉనికికి నెహ్రూనే కారణమని ఆరోపించారు. 1948లో భారత సైనిక దళాలు పీవోకేను చేజిక్కించుకునే స్థానంలో ఉన్నప్పటికీ అప్పటి ప్రధాని ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రకటించడంవల్ల ఆ అవకాశం చేజారిపోయిందని అమిత్ షా విమర్శించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా నెహ్రూ చర్యలను వ్యతిరేకించారని గుర్తుచేశారు. తూర్పు పాకిస్థాన్ విమోచన యుద్ధం సమయంలోనూ పీఓకేను దక్కించుకునే అవకాశం వచ్చినప్పటికీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని చేజార్చుకుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్ శాశ్వత సభ్యత్వాన్ని పొందలేకపోవడానికి కూడా నెహ్రూనే కారణమని అమిత్ షా ఆరోపించారు. నెహ్రూ నిర్ణయాలవల్లే మనకు ఇంకా భద్రతామండలిలో శాశ్వత స్థానం దక్కలేదని చెప్పారు. యూఎన్ఎస్సీలో శాశ్వత సభ్యత్వం కోసం మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని తెలిపారు. దేశంపై ఉగ్రవాదులు కుట్రలకు పాల్పడుతుంటే చూస్తూ కూర్చోవడానికి ప్రస్తుతం ఉన్నది మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కాదని, మోదీ ప్రభుత్వమని అమిత్ షా వ్యాఖ్యానించారు.

## బీహార్ ఓటర్ల జాబితా సవరణలో తప్పులు జరిగితే జోక్యం చేసుకుంటాం



కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో బీహార్ ఓటర్ల జాబితా ను సవరిస్తోంది. అయితే ఈ సవరణ పేరుతో భారీగా ఓట్లను తొలగిస్తున్నారని, ఓటు నిలుపుకోవడం కోసం, కొత్తగా ఓటు హక్కు కోసం పౌరులు చూపించాల్సిన డాక్యుమెంట్ల జాబితాలో ఆధార్‌కార్డు, ఓటర్ ఐడీ కార్డులను చేర్చలేదని పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్‌లు వేశారు. ఈ పిటిషన్‌లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది.ఓటర్ల జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారం ఉన్నదని, ఈసీ చట్ట ప్రకారం పని చేస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ సవరణ లక్ష్యం భారీగా కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడమే ఉండాలిగానీ, భారీగా ఓటర్లను జాబితా నుంచి తొలగించడం ఉండకూడదని వ్యాఖ్యానించింది. భారీగా ఓట్లు తొలగింపునకు గురైతే మాత్రం తాము జోక్యం చేసుకుంటామని స్పష్టంచేసింది. బీహార్ ఓటర్ల జాబితా సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై ఆగస్టు 12, 13 తేదీల్లో విచారిస్తామని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఆగస్టు 1న ఎన్నికల కమిషన్ సవరించిన ఓటర్ల జాబితాను ప్రచురించనుందని, పాత జాబితాలో ఉన్న అనేక మంది ఓటర్లను ఈ జాబితా నుంచి తొలగించారని, దాంతో వారంతా తమ ఓటు హక్కును కోల్పోనున్నారని పిటిషనర్‌లు సుప్రీంకోర్టుకు తెలియజేశారు. దానిపై కోర్టు స్పందిస్తూ.. సవరించిన ఓటరు జాబితాలో ఏవైనా తప్పులను గుర్తిస్తే ఆధారాలతో సహా తమ దృష్టికి తీసుకురావాలని పిటిషనర్‌లకు సూచించింది. మీరు భయపడుతున్నట్లుగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపు జరిగితే వెంటనే తాము జోక్యం చేసుకుంటామని హామీ ఇచ్చింది. జాబితాలో అవకతవకలు ఉంటే ఆగస్టు 8లోగా పిటిషనర్‌లు తమకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ధర్మాసనం సూచించింది. అదేవిధంగా వెరిఫికేషన్ డాక్యుమెంట్ల లిస్టులో ఆధార్‌కార్డుకు, ఓటర్ ఐడీకి చోటు కల్పించాలని ఈసీని ఆదేశించింది.

## తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే



**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సింధూర్ అంశానికి సంబంధించి పార్లమెంట్‌లో వాడివేడి మాటల యుద్ధం జరుగుతోంది. ఆపరేషన్ సింధూర్ చర్చలో భాగంగా మంగళవారం కాంగ్రెస్ అటు రాజ్యసభ, ఇటు లోక్‌సభ వేదికగా ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీలు తమ మాటలతో కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడగా, ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీ సైతం ఆపరేషన్ సిందూర్‌పై ప్రభుత్వం తీరును తప్పుబట్టారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. మన సైనికుల్ని యుద్ధానికి పంపి వారి చేతుల్ని కేంద్ర ప్రభుత్వం కట్టేసిందని మండిపడ్డారు. అందుకే మన యుద్ధ విమానాలు కూలాయన్నారు. రాహుల్ ప్రసంగిస్తూ.. ' భారత్-పాక్‌ల యుద్ధాన్ని ఆపానని ట్రంప్ ఇప్పటికి 29 సార్లు చెప్పారు. ట్రంప్ అబద్ధాలు చెబుతున్నప్పుడు మోదీ తిరిగి ఎందుకు ప్రశ్ని?ంచడం లేదు?, ఇందిరాగాంధీ ప్రదర్శించిన ధైర్య సాహసాల్లో 50 శాతం కూడా మోదీ చూపించలేదు. భారత సైన్యం ఎటువంటి తప్పు చేయలేదు. తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే. పహల్గామ్ సూత్రధారి పాక్ ఆర్మీ చీఫ్ మునీర్. మరి ట్రంప్‌తో కలిసి మునీర్ లంచ్ చేస్తారు. ఆయన్ని ట్రంప్ ఆహ్వానిస్తారు. ట్రంప్-మునీర్‌ల లంచ్ విషయాన్ని మోదీ ఎందకు ఖండించలేదు?, జై శంకర్ విదేశాంగ విధానం ఫెయిల్ అయ్యింది' అని రాహుల్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## పాక్ అణ్వాయుధ బెదిరింపులకు తలొగ్గం: రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ: ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ చేపడుతున్న అణ్వాయుధ బెదిరింపులకు భారత్ తలవంచదు అని పేర్కొన్నారు. ఎటువంటి యుద్ధ వ్యూహాలనైనా తిప్పికొడుతుందన్నారు. ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమన్న ఉద్దేశాన్ని చాటేందుకు ఆపరేషన్ సింధూర్ సంకేతంగా నిలుస్తుందని, కానీ గత ప్రభుత్వాలు దశాబ్దాల క్రితమే ఇలాంటి చర్యలను చేయాల్సి ఉండే అని అన్నారు. ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని రూపుమాపాలనుకుంటే, ఆ దేశానికి సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయని, కానీ పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా భావిస్తున్నారని, ఇండియాను మాత్రం ప్రజాస్వామ్యానికి తల్లిగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉగ్రవాదం నుంచి ఎటువంటి విప్లవం పుట్టదు అని, దాని వల్ల కేవలం విధ్వంసం, ద్వేషమే మిగులుతుందన్నారు. ఉగ్రవాదులేమీ ఫ్రీడం ఫైటర్లు కాదన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిదన్న విషయాన్ని విపక్షాలు ఎందుకు అడగడం లేదన్నారు. కానీ భారతీయ యుద్ధ విమానాల గురించి మాత్రమే ప్రశ్న వేస్తోందని విమర్శించారు. ఏదో ఒక రోజు పీవోకే ప్రజలు ఇండియాతో కలుస్తారని, భారతీయులమని చెప్పుకునేందుకు వాళ్లు గర్వపడుతారని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు కేవలం కామా మాత్రమే పెట్టామని, ఫుల్ స్టాప్ పెట్టలేదన్నారు. కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరించారని వస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ.. ఆపరేషన్ సింధూర్ లక్ష్యం కేవలం పాకిస్థాన్‌ను శిక్షించడమే అని, కానీ ఆ దేశంపై యుద్ధం చేయడం తమ ఉద్దేశం కాదన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న 9 ఉగ్ర స్థావరాలపై ఇండియా దాడి చేసిందని, ఆ దాడిలో ఒక్క పాకిస్థానీ పౌరుడు కూడా మరణించలేదని మంత్రి రాజ్‌నాథ్ పేర్కొన్నారు. మరో వైపు లోక్‌సభలో హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన ప్రసంగంపై ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్లో ట్వీట్ చేశారు. ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహాదవ్‌పై ఆ ప్రసంగంలో పూర్తి వివరాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

# ఆహ్వానం లేకుండా పాక్‌కు వెళ్లింది ఎవరు? సీజ్ ఫైర్ నిర్ణయం ఎవరిది?





పహల్గాం ఘటన.. పూర్తిగా భద్రతా వైఫల్యమేనని, పైగా అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో మండిపడింది. ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో భాగంగా.. ఇటు లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, అటు రాజ్యసభలో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కేంద్రంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో రెండో రోజు చర్చలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పాల్గొని ప్రసంగించారు. పర్యాటక ప్రాంతంలో భద్రత లేకపోవడాన్ని ప్రస్తావిస్తూ కేంద్రంపై ఆమె విమర్శలు గుప్పించారు. "ఈ అంశంపై రక్షణ శాఖ మంత్రి గంటసేపు మాట్లాడారు. అధికార కూటమి ఎంపీలు కూడా మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్, ఉగ్రవాదంపై పోరు, జాతీయ భద్రత, చరిత్ర.. ఇలా అంశాలన్నింటిపై మాట్లాడారు. కానీ, ఒక్క విషయాన్ని వదిలేశారు. అసలు ఆ దాడి ఎందుకు?.. ఎలా జరిగింది? అనేది.. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో కుటుంబ సభ్యుల కళ్లెదుటే 26 మంది చంపారు. అసలు ఆ ఉగ్రదాడి ఎందుకు.. ఎలా జరిగిందో మాత్రం కేంద్రం చెప్పడం లేదు. కశ్మీర్‌లో ఉగ్రవాదం ముగిసిన అంకమని, అక్కడ పర్యటించాలని ప్రభుత్వాలు కోరుతున్నాయి. కానీ.. జరిగింది మరొకటి. శుభం ద్వివేదీకి వివాహమై ఆరు నెలలే అయ్యింది. ఏప్రిల్ 22వ తేదీన అందరు పర్యాటకుల్లాగే ఆ జంట విహారంలో మునిగిపోయింది. సరిగ్గా అదే సమయంలో అడవుల్లో నుంచి వచ్చిన ఉగ్రవాదులు వాళ్లపై తెగబడ్డారు. భార్య కళ్ల ముందే శుభంను చంపేశారు. గంట వ్యవధిలో మరో 25 మందిని చంపేశారు. శుభం భార్య ఐశన్య ఓ మాట చెప్పింది.. నా కళ్ల ముందే నా ప్రపంచం చీకటి అయ్యింది. ఘటన సమయంలో అక్కడ ఒక్క భద్రతా సిబ్బంది లేరు. ఈ దేశం, ఈ ప్రభుత్వం మమ్మల్ని.. మా భద్రతను గాలికి వదిలేసింది అని. ఆమె అడిగిందే నేనూ అడుగుతున్నా..

ప్రతీరోజు 1,000 నుంచి 1,500 మంది పర్యటించే ఆ ప్రాంతంలో ఒక్క సైనికుడు కూడా కాపలాగా ఎందుకు లేడు?.

వాళ్లు ప్రభుత్వాన్ని నమ్మి అక్కడికి వెళ్తే.. ఈ ప్రభుత్వం దేవుడ్ని మీద భారం వేసి వాళ్లను అలా వదిలేసిందా?.

ఉగ్రదాడికి రక్షణమంత్రి, ఇంటెలిజెన్స్ చీఫ్ బాధ్యత వహించారా? రాజీనామా చేశారా?.

అసలు పౌరుల ప్రాణాలకు బాధ్యత ఎవరిది?. ప్రధానిదా?, హోం మంత్రిదా?, రక్షణ మంత్రిదా? ఎవరిది??

సెక్యూరిటీ మాట అటుంచి కనీసం ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాట్లు కూడా చేయలేకపోయారు?.

ఇది నిఘా సంస్థ వైఫల్యం కాదా?.. అంటూ ప్రియాంక గాంధీ మండిపడ్డారు.

ఆర్మీనో, కేంద్రమో ఈ నిర్ణయం తీసుకోలేదు. అసలు సీజ్ ఫైర్ ప్రకటన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎలా చేస్తారు?. పాక్ భారత్ కాల్పుల విరమణ ఒప్పందం అసలు ఎలా జరిగింది?. దీనికి ప్రధాని మోదీ సమాధానం చెప్పాల్సిందే అని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

ఇటు రాజ్యసభలోనూ కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే కేంద్రంపై విరుచుకుపడ్డారు. "పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రపంచం మొత్తం చూసింది. తమ తండ్రి తమ కళ్ల ముందే చనిపోవడం చిన్న పిల్లలు చూశారు. అసలు పర్యాటక ప్రాంతంలోకి టెస్టులు ఎలా వచ్చారు?. పహల్గాం ఉగ్రదాడి ముమ్మాటికీ భద్రతా వైఫల్యమే. దాడి జరగకుండా కేంద్రం ఎందుకు ఆపలేకపోయింది?. ఇంటెలిజెన్స్ వైఫల్యానికి బాధ్యులెవరు?.

.. పహల్గాం ఘటనలో సంబంధం లేని అంశాలను లేవనెత్తుతున్నారు. పాకిస్తాన్‌కు విపక్షాలు మద్దతు ఇస్తున్నాయని అసత్య ప్రచారాలు చేస్తున్నారు. అసత్య ప్రచారాలతో ప్రజలను ఎక్కువ కాలం మభ్యపెట్టలేరు. కాంగ్రెస్ దేశాన్ని నిర్మించిన పార్టీ. ఆ పార్టీకి చాలా చరిత్ర ఉంది. మేం ఎప్పుడూ పాక్‌కు సపోర్ట్ చేయలేదు. ఆహ్వానించకుండా పాక్‌కు వెళ్లడం సిగ్గుచేటు. మాపై నిందలు వేస్తూ.. పాక్ నేతలను కౌగిలించుకుంటారు. మీరు తప్పు చేసి మాపై అసత్య ప్రచారాలు చేస్తారా?. ఇదేనా మీ దేశ భక్తి.

కాంగ్రెస్‌ను నిందిస్తూ ఎంత కాలం బతుకాలనుకుంటు న్నారు?. దేశ భద్రత కంటే రాజకీయాలే ఎక్కువ అయ్యాయా? పహల్గాం ఘటన తర్వాత జరిగిన ఆల్ పార్టీ మీటింగ్‌లో ప్రధాని ఎందుకు లేరు?. బీహార్ ఎన్నికల ప్రచారంలో ఎలా పాల్గొన్నారు?. ప్రధానికి దేశ భద్రత కంటే ఎన్నికల ర్యాలీలే ఎక్కువయ్యాయా?. దేశ భద్రత కంటే రాజకీయాలే ఎక్కువయ్యాయా?" అని ఖర్గే ధ్వజమెత్తారు.

ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్-భారత్ కాల్పుల విరమణను భారత విదేశాంగ శాఖ మంత్రో, ప్రధానినో, లేకుంటే రక్షణ మంత్రినో ప్రకటించలేదు. ఎక్కడో వాషింగ్టన్ నుంచి ట్రంప్ ప్రకటించారు. కాల్పుల విమరణ తన విజయమేనని ట్రంప్ ఇప్పటిదాకా 29సార్లు ప్రకటించుకున్నారు. ఈ నా ప్రసంగం ముగిసేలోపు ఆయన మరోసారి ప్రకటించుకుంటే 30వ సారి అవుతుంది. అయినా ఆ నిజాన్ని కేంద్రం ఎందుకు ఒప్పుకోవడం లేదు అని ఖర్గే ఎద్దేవా చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.